ప్రతినిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గుతేలుస్తూ సమకాలిన అంశాలను విశ్లేషణతో ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు(అడ్వర్టైస్‌మెంట్ ) కొరకు సంప్రదించండి.

Publisher & Editior:9391690609,office:7893003409

aksharamtsnews@gmail.com https://www.facebook.com/aksharamnewspaper/ https://epaper.aksharamtelugudaily.com/

www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

ఆదివారం 3 డిసెంబర్ 2023 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12+12 సంపుటి : 06 సంచిక : 257 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## షూటింగ్‌లో సత్తా చాటిన జహ్రా

స్వర్ణాలతో పాటు ఐదు పతకాలు సొంతం



# నేడే ప్రజా తీర్పు



- -ఉదయం 8 గంటల నుంచే కౌంటింగ్ ప్రారంభం
- -ముందుగా పోస్టల్ బ్యాలెట్.. తర్వాత ఈవీఎంలు..
- -ప్రతి నియోజకవర్గంలో లెక్కింపునకు 14 టేబుళ్లు ఏర్పాటు
- -మధ్యాహ్నం వరకు వెల్లడికానున్న పూర్తి ఫలితాలు
- -ప్రతి కేంద్రం వద్ద మూడంచెల పోలీసు భద్రత
- -కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు
- -ర్యాలీలకు అనుమతి లేదు.. అతిక్రమిస్తే క్రిమినల్ కేసులు..
- -సెల్‌ఫోన్లు, సిగరేట్లు, వాటర్ బాటిళ్లను అనుమతించరు..
- -తేలిపోనున్న పది అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థుల భవితవ్యం



**హైదరాబాద్, డిసెంబర్ 2 (అక్షరం న్యూస్)**


అసెంబ్లీ ఎన్నికల పర్వం తుదిదశకు చేరుకుంది. నవంబర్ 3వ తేదీన నోటిఫికేషన్ వెలువడగా.. 30వ తేదీన ఎన్నికలు జరిగాయి. నేడు(ఆదివారం) నాలుగు జిల్లాల్లో ఓట్ల లెక్కింపునకు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం కానుండగా.. ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లను, అనంతరం ఈవీఎంలలోని ఓట్లను లెక్కిస్తారు. ప్రతి నియోజకవర్గంలో లెక్కింపునకు 14 టేబుళ్లు ఏర్పాటు చేశారు.

పోలీసులు కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత, 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు, సిగరేట్లు, వాటల్ బాటిళ్లను అనుమతించరు. సెంటర్స్ పరిధిలో ర్యాలీలకు అనుమతి లేదు. ఎన్నికల నిబంధలను అతిక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని పోలీసులు వెల్లడించారు. కాగా.. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని పది నియోజకవర్గాల అభ్యర్థుల భవితవ్యం పూర్తిస్థాయిలో మధ్యాహ్నం వరకు తేలనుంది.



# నీటి విడుదల ఆపండి

- నాగార్జునసాగర్ డ్యామ్‌పై ఏపీ దౌర్జన్యం..
- కుడికాలువకు నీటి విడుదల అడ్డుకోండి
- కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుకు తెలంగాణ లేఖ
- రంగంలోకి కేఆర్ఎంబీ, కేంద్ర అధికారుల బృందం
- డ్యామ్‌ను సందర్శించి నీటి విడుదల ఆపాలని ఆదేశం
- తొలుత ససేమిరా అన్న ఆంధ్రప్రదేశ్ అధికారులు
- ఎట్టకేలకు నాగార్జునసాగర్ 5వ గేటు మూసివేత
- డ్యామ్ వద్దకు చేరుకొన్న సీఆర్పీఎఫ్ బలగాలు
- ఏపీ వైపు నుంచి బలగాలను రానివ్వని అధికారులు
- తెలంగాణ రాష్ట్రం వైపు నుంచి సీఆర్పీఎఫ్ స్వాధీనం
- 6న తెలంగాణ, ఏపీ అధికారులతో కేంద్రం భేటీ



**హైదరాబాద్, డిసెంబర్ 2 (అక్షరం న్యూస్)**

నాగార్జున సాగర్ జలాశయం నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా నీటిని తరలించుకుపోవటాన్ని వెంటనే ఆపాలని తెలంగాణ ప్రభుత్వం కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ)ను డిమాండ్ చేసింది. ఈ మేరకు కేఆర్ఎంబీకి శనివారం లేఖ రాసింది. డ్యామ్‌పై యథాతథస్థితి కొనసాగించాలని కేంద్ర హెూంశాఖ ఆదేశించినా ఏపీ పాటించడం లేదని ఆరోపించింది. పోలీసు, సీఆర్పీఎఫ్ బలగాలను డ్యామ్‌పై నుంచి ఉపసంహరించుకోలేదని తెలిపింది. ఇప్పటికీ కుడి కాలువ ద్వారా నీటిని మళ్లిస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేసింది. వెంటనే జోక్యం చేసుకొని నీటి తరలింపును ఆపాలని, డ్యామ్‌పై యథాతథస్థితిని కొనసాగించేందుకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసింది. తెలంగాణ సర్కారు ఫిర్యాదుతో కేఆర్ఎంబీ బృందం నాగార్జునసాగర్ డ్యామ్‌ను శనివారం సాయంత్రం సందర్శించింది. ఎస్ఈ అశోక్‌కుమార్, ఈఈ రఘునాథ్ డ్యామ్‌పై నెలకొన్న పరిస్థితులను పరిశీలించారు. సాగర్ ఎడమ, కుడి కాలువలను తనిఖీ చేశారు. అనంతరం కుడికాలువ 5వ నంబర్ గేటును మూసివేయించారు. శనివారం రాత్రి వరకు 7వ నంబర్ గేటును కూడా మూసివేయాలని అక్కడి అధికారులకు సూచించారు.

సంయమనం పాటించండి: కేంద్రం

నాగార్జున సాగర్ డ్యామ్ వివాదంపై తెలంగాణ, ఏపీ రాష్ట్రాలు

# మూడోసారి అధికారంలోకి వస్తాం..

- ఆ పార్టీలవి కుమ్మక్కు రాజకీయాలే : కేటీఆర్
- మోదీ ప్రచారం పార్లమెంటు ఎన్నికలకే
- అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు స్పష్టమైన తీర్పు ఇవ్వబోతున్నారు
- మీడియాతో ఇష్టాగోష్టిలో కేటీఆర్

**హైదరాబాద్, డిసెంబర్ 2 (అక్షరం న్యూస్)**

బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఎంత కుమ్మక్కు రాజకీయాలు చేసినా ఈ ఎన్నికల్లో తాము గతంలో కంటే ఎక్కువ స్థానాల్లో గెలిచి ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రాబోతున్నట్టు మంత్రి కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. బుధవారం దీక్షా దివస్ సందర్భంగా తెలంగాణ భవన్‌లో రక్తదానం చేసిన ఆయన అనంతరం మీడియాతో ఇష్టాగోష్టిగా ముచ్చటించారు. తాము చేసిన అభివృద్ధి, సంక్షేమం వైపే ప్రజలు ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ తమ కార్యాలయంలో కూర్చొని సర్వేలు చేసిన విషయం ప్రజలు తెలిసిపోయిందని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీ పరస్పర ప్రయోజనాల కోసం సర్వశక్తులు ఒడ్డాయని ఆరోపించారు.

గతంతో తమ అభ్యర్థులు ఓడిపోయిన ములుగు, గోషామహల్ సహా ఖమ్మంలోని కొన్ని స్థానాలను కూడా ఈసారి బీఆర్ఎస్ గెలుబోతున్నదని ధీమా వ్యక్తం చేశారు. కొడంగల్, కామారెడ్డిలో రేవంత్‌రెడ్డి.. గజ్వేల్, హుజూరాబాద్‌లో ఈటల రాజేందర్ ఓడిపోతారని జోస్యం చెప్పారు. గోషామహల్, కోరుట్ల, కరీంనగర్, ఆదిలాబాద్ సహా పలు నియోజకవర్గాల్లో బీజేపీని గెలిపించేందుకు



## 469 కోట్ల సొత్తు స్వాధీనం

## 11,859 కేసులు నమోదు



## నాలుగు రోజులు వర్షాలు

హైదరాబాద్ వాతావరణ కేంద్రం



## కాంగ్రెస్ మార్క్ క్యాంపులు

- ఎగ్జిట్‌పోల్స్ అనుకూలం
- అయినా హస్తం నేతల్లో తొలగని అపనమ్మకం
- డీకే శివకుమార్ సారథ్యంలో కర్ణాటకకు తరలింపు..
- ఇప్పటికే బస్సులు, విమానాలు బుక్ చేసిన కాంగ్రెస్



# నేడే ప్రజా తీర్పు

అసెంబ్లీ ఎన్నికల్లో ఆఖరి ఘట్టమైన ఓట్ల లెకింపునకు సమయం ఆసన్నమైంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని పది నియోజకవర్గాల అభ్యర్థుల భవితవ్యం తేలనుంది. నాలుగు జిల్లా కేంద్రాల్లో నేడు(ఆదివారం) ఓట్ల లెకింపునకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఉదయం 8 గంటలకు ఓట్ల లెకింపు ప్రారంభం కానున్నది. ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించిన అనంతరం ఈవీఎంలలోని ఓట్లను కౌంటింగ్ చేస్తారు. ప్రతి నియోజకవర్గానికి 14 టేబుళ్లు, 18 అధికారిక బృందాలను ఏర్పాటు చేశారు. లెకింపు కేంద్రం చుట్టూ మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు. మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలంలోని ముల్కల్ల సమీపంలో గల ఐజా ఇంజినీరింగ్ కాలేజీలో మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

మూడు ఫ్లోర్స్‌లోని ఒక్కో ఫ్లోర్‌లో ఒక్కో నియోజకవర్గ ఓట్లను లెక్కించనున్నారు. ఒక్కో నియోజకవర్గానికి 14 టేబుల్స్ ఏర్పాటు చేసి కౌంటింగ్ నిర్వహించనున్నారు. రౌండ్స్‌వారీగా చూసుకున్నట్లయితే 16వ రౌండ్ పూర్తయ్యే సరికి చెన్నూర్, బెల్లంపల్లి నియోజకవర్గాలకు సంబంధించిన ఫలితాలపై స్పష్టత రానుంది. మంచిర్యాల నియోజకవర్గ ఎన్నికల ఫలితం 21వ రౌండ్ తర్వాతనే స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఈ మేరకు ఓట్ల లెక్కింపునకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం కానుండగా.. మధ్యాహ్నం 3 గంటల వరకు తుది ఫలితం వెలువడే అవకాశం ఉంది.

ఓట్ల లెక్కింపునకు పకడ్బందీ ఏర్పాట్లు

మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి నియోజకవర్గాలకు సంబంధించిన ఓట్ల లెక్కింపునకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు. మంచిర్యాల నియోజకవర్గంలో 287 పోలింగ్ బూత్‌లు ఉండగా 1,90,057 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఓట్ల లెక్కింపు 21వ రౌండ్ తర్వాత గెలుపోటములు ఎవరివో తేలనుంది. చెన్నూర్ నియోజకవర్గంలో 227 పోలింగ్ ఉండగా 1,50,754 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఈ నియోజకవర్గ ఫలితంపై 17వ రౌండ్ తర్వాత స్పష్టత రానుంది. బెల్లంపల్లి నియోజకవర్గంలో 227 పోలింగ్ బూత్‌ల ద్వారా ఎన్నికలను నిర్వహించగా 1,40,732 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ నియోజకవర్గ ఫలితంపై 16వ రౌండ్ తర్వాత స్పష్టత రానుంది. ప్రతి రౌండ్‌కు 16 టేబుల్స్ ఉండగా పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ కోసం నాలుగు టేబుల్స్, సర్వీస్ ఓటర్ల ఓట్ల లెక్కింపు కోసం ఒక టేబుల్ ఏర్పాటు చేయనున్నారు. ప్రతి టేబుల్‌కు ముగ్గురు అధికారులు, ఒక ఆర్వో, ఒక అబ్జర్వర్, ఒక స్పెషల్ ఆఫీసర్, ఒక కౌంటింగ్ సూపర్‌వైజర్, ఒక సపోర్ట్ మెన్, ఒక మైక్రో అబ్జర్వర్ ఉండనున్నారు.

ఆదిలాబాద్‌లోని టీటీడీసీలో..

ఆదిలాబాద్, డిసెంబర్ 2(నమస్తే తెలంగాణ) : ఆదిలాబాద్ జిల్లాలోని అసెంబ్లీ ఎన్నికల ఓట్ల కౌంటింగ్ నేడు(ఆదివారం) జరుగనుంది. నవంబరు 30న ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల్లో పోలింగ్ జరగగా.. ఆదిలాబాద్‌లో 79.86 శాతం, బోథ్‌లో 82.86 శాతం పోలింగ్ నమోదైంది. పోలింగ్ అనంతరం ఈవీఎంను అధికారులు, సిబ్బంది జిల్లా కేంద్రంలోని సాంకేతిక శిక్షణ, అభివృద్ధి కేంద్రం (టీటీడీసీ)లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూంలకు తరలించారు. రెండు నియోజకవర్గాలకు చెందిన ఈవీఎంలను భద్రపర్చి సీల్‌వేసి, పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ఓట్ల లెక్కింపునకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆదిలాబాద్ నియోజకవర్గంలో 290 పోలింగ్ కేంద్రాలు, బోథ్‌లో 302 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి.

ఆదిలాబాద్ నియోజకవర్గంలో 1,85,862 ఓట్లు, బోథ్ నియోజకవర్గంలో 172,397 ఓట్లు పోలైయ్యాయి. ఆదిలాబాద్ నియోజకవర్గంలో 21 రౌండ్‌లు, బోథ్ నియోజకవర్గంలో 22 రౌండ్స్‌లో ఓట్ల లెక్కింపు జరిగే అవకాశాలున్నాయి. కౌంటింగ్ ఏర్పాట్లను కలెక్టర్ రాహుల్‌రాజ్ పరిశీలించారు. ఓట్ల లెక్కింపు ప్రారంభమైన రెండు గంటల్లోనే మొదటి రౌండ్ ఆధిక్యం వెలువడనుండగా.. మధ్యాహ్నం రెండు గంటల వరకు ఓట్ల లెక్కింపు పూర్తి అయ్యే అవకాశాలున్నాయి. కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

నిర్మల్ జిల్లాలోని పాలిటెక్నిక్ కాలేజీలో..

నిర్మల్ జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో కౌంటింగ్‌కు అధికార యంత్రాంగం ముమ్మరంగా ఏర్పాట్లు చేసింది. ఇప్పటికే పూర్తి భద్రత మధ్య ఈవీఎంలను కౌంటింగ్ కేంద్రానికి తరలించారు. జిల్లాలోని మూడు నియోజకవర్గాల ఓట్ల లెక్కింపునకు కళాశాలలోని మూడు హాళ్లను కేటాయించారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో నిర్మల్, మొదటి అంతస్తులో ఖానాపూర్, ముథోల్ నియోజకవర్గాల లెక్కింపు జరుగనున్నది. 186 మంది సిబ్బందిని వినియోగించనున్నారు.

వీరిలో కౌంటింగ్ సూపర్‌వైజర్లు 60 మంది, కౌంటింగ్ అసిస్టెంట్లు 66 మంది, మైక్రో అబ్జర్వర్లు 60 మంది ఉన్నారు. వీరందరికీ ఇప్పటికే కౌంటింగ్‌పై శిక్షణ పూర్తి చేయడంతోపాటు కౌంటింగ్ హాళ్లలో అవసరమైన అన్ని వసతులను కల్పించారు. ఆయా నియోజకవర్గాల్లో ఉన్న పోలింగ్ సెంటర్స్‌ను బట్టి 20 నుంచి 22 రౌండ్లలో లెక్కింపు పూర్తి కానున్నది. నిర్మల్ నియోజకవర్గంలో 306 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా.. 1,95,757 ఓట్లు పోలయ్యాయి. ఖానాపూర్ నియోజకవర్గంలో 305 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా.. 1,72,412 ఓట్లు హక్కు వినియోగించుకున్నారు. ముథోల్‌లో 311 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా.. 2,01,044 మంది ఓటు వేశారు.

కౌంటింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేయడంతోపాటు మూడంచెల భద్రతను ఏర్పాటు చేస్తున్నారు. అవాంఛనీయ ఘటనలు, గొడవలు జరుగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. కౌంటింగ్ సెంటర్ పరిసరాల్లో ర్యాలీలు నిర్వహించేందుకు అనుమతి లేదు. నిబంధనలు అతిక్రమిస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని పోలీసు అధికారులు హెచ్చరిస్తున్నారు. లెక్కింపు కేంద్రంలోకి సెల్‌ఫోన్లు, వాటర్ బాటిళ్లు, సిగరేట్లు, మద్యం వంటి వాటిని అనుమతించరు. ఎన్నికల కమిషన్ అనుమతి ఉన్న వారిని మాత్రమే కేంద్రాల్లోకి ప్రవేశం కల్పిస్తారు.

ముందుగా పోస్టల్ బ్యాలెట్ల ఓట్ల లెక్కింపు

ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లను అధికారులు లెక్కించి ఫలితం వెల్లడించనున్నారు. చెన్నూర్ నియోజకవర్గంలో 1,457, బెల్లంపల్లి నియోజకవర్గంలో 1,104, మంచిర్యాల నియోజకవర్గంలో 2,547 మంది మొత్తం 5,108 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓట్ల లెక్కింపును పకడ్బందీగా చేపట్టేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు.

ఆసిఫాబాద్, డిసెంబర్ 2 : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రతి నియోజకవర్గానికి 19 చొప్పున కౌంటింగ్ బృందాలు, 14 రౌండ్లు, మూడు పోస్టల్ బ్యాలెట్ టేబుళ్లు ఏర్పాటు చేశారు. ప్రతి టేబుల్‌కు ఒక సూపర్ వైజర్, ఒక కౌంటింగ్ అసిస్టెంట్, ఒక మైక్రో అబ్జర్వర్ చొప్పున టేబుల్‌కు ముగ్గురు సిబ్బందిని నియమించారు. జిల్లాలోని ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవర్గాలకు ఎన్నికలు జరిగాయి. ఆసిఫాబాద్‌కు సంబంధించి 305 పోలింగ్ బూత్‌లకు 14 టెబుల్స్ ఏర్పాటు చేసి 22 రౌండ్లలో లెక్కింపు చేయనున్నారు. సిర్పూర్‌కు సంబంధించి 294 పోలింగ్ బూతులకు 14 టెబుల్స్ ఏర్పాటు చేసి 21 రౌండ్లలో లెక్కించనున్నారు. ఆసిఫాబాద్‌లో 1,83,535 మంది, సిర్పూర్‌లో 1,85,791 మంది ఓటు వేశారు.

# నీటి విడుదల ఆపండి

సంయమనం పాటించాలని కేంద్ర జల్‌శక్తిశాఖ ఆదేశించింది. నాగార్జునసాగర్ డ్యామ్ ఏపీ ప్రభుత్వం అప్రజాస్వామికంగా అక్రమించడం, కుడికాలువ గేట్లను తెరచి నీళ్లను మళ్లించడంపై తెలంగాణ ప్రభుత్వం ఫిర్యాదు చేసిన నేపథ్యంలో కేంద్ర జల్‌శక్తిశాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కృష్ణా జలాల పంపిణీ వివాద పరిష్కారం, నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల నిర్వహణ అంశాలపై 6వ తేదీన మరోసారి సమావేశం నిర్వహించి కూలంకషంగా చర్చిస్తామని వెల్లడించారు. అప్పటివరకు ఇరు రాష్ట్రాలు సంయవనం పాటించాలని కోరారు. నీటి విడుదలకు సంబంధించి ఏపీ ఇచ్చిన ఇండెంటుపై 4వ తేదీన సమావేశం నిర్వహించి నిర్ణయం తీసుకోవాలని కేఆర్‌ఎంబీ చైర్మన్ శివనందన్‌ను ఆదేశించారు. అప్పటివరకు నాగార్జునసాగర్ కుడి కాలువ నుంచి నీటి విడుదలను ఆపాలని సూచించారు. కృష్ణా జలాల పంపకంపై విభజన చట్టం ప్రకారం ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు న్యాయం చేసేందుకు వివాద పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉన్నదని స్పష్టం చేశారు.

6న మరోసారి భేటీ

కేంద్ర జల్‌శక్తిశాఖ శనివారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు విజయవాడ సీఎస్ క్యాంపు కార్యాలయం నుంచి ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్‌రెడ్డి, రాష్ట్ర ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్, జలవనరులశాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఈఎన్సీ నారాయణరెడ్డి పాల్గొన్నారు. అయితే ఓట్ల లెక్కింపు నేపథ్యంలో సమావేశానికి హాజరుకాలేమని, 5వ తేదీ తరువాత సమావేశం నిర్వహించాలని కేంద్ర జల్‌శక్తిశాఖకు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ముందస్తుగానే లేఖ రాశారు. దీంతో 6వ తేదీన సమావేశం నిర్వహించాలని కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు ఇరు రాష్ట్రాలకు సమాచారం అందించింది. కృష్ణా జలాల పంపిణీ వివాద పరిష్కారం, నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల నిర్వహణ అంశాలపై సమావేశంలో చర్చిస్తామని వెల్లడించింది.

నాగార్జునసాగర్‌కు సీఆర్‌పీఎఫ్ బలగాలు

నాగార్జునసాగర్ డ్యామ్‌పై ఆంధ్రా అధికారుల రగడ కొనసాగుతూనే ఉన్నది. నవంబర్ 30వ తేదీ రాత్రి ఏపీ అధికారులు, పోలీస్ బలగాలు దౌర్జన్యంగా కుడి కాల్వకు నీటి విడుదల చేయడంతో మొదలైన ఉద్రిక్త పరిస్థితులు శనివారం కూడా కొనసాగాయి. సమస్యను పరిష్కరించే దిశగా ప్రయత్నించిన కేఆర్‌ఎంబీ సభ్యులు డ్యామ్‌ను సందర్శించి కుడి కాల్వకు నీటి విడుదలను నిలుపుదల చేయాలని ఆదేశించినా అక్కడి అధికారులు బేఖాతరు చేశారు. డ్యామ్‌పైన అడ్డంగా కంచెను ఏర్పాటు చేసి తెలంగాణ అధికారులను, కాపలా ఉండే ఎస్‌పీఎఫ్ బలగాలను అడ్డుకున్నందుకు గాను కేంద్రం జోక్యం చేసుకొని సీఆర్‌పీఎఫ్ బలగాలను పంపించింది. అయితే.. శనివారం డ్యామ్ వద్దకు వచ్చిన సీఆర్‌పీఎఫ్ బలగాలను ఆంధ్రా ప్రాంతం నుంచి డ్యామ్‌పైకి వచ్చేందుకు ఆ రాష్ట్ర అధికారులు అనుమతించలేదు. పైగా తెలంగాణ రాష్ట్ర అధికారులు, పోలీసులపైన ఆంధ్రా ప్రాంతం వైపు ఉన్న పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదు చేశారు. ఆంధ్రా వైపు ఉన్న తెలంగాణ ప్రత్యేక రక్షకదళం గార్డు రూమ్‌పైన ఏర్పాటు చేసిన తెలంగాణ బోర్డును ఆంధ్రా రక్షక దళంగా రాసుకున్నారు.

పరిస్థితిని చక్కదిద్దడానికి కేంద్ర ప్రభుత్వం రెండు బెటాలియన్ల (160 మంది) సీఆర్‌పీఎఫ్ జవాన్లను శుక్రవారం పంపించింది. ఒక బెటాలియం ఆంధ్రా వైపు ఉన్న డ్యామ్ వద్దకు చేరుకున్నారు. వారిని ఆంధ్రా అధికారులు డ్యామ్‌పైకి పంపించకుండా నివారించారు. తమకు ఎటువంటి ఆదేశాలు లేవని చెప్పడంతో చేసిదేమీ లేక వారు డ్యామ్‌కు అవతల పడిగాపులు కాస్తున్నారు. శనివారం తెలంగాణ వైపు ఉన్న డ్యామ్ వద్దకు మరో సీఆర్‌పీఎఫ్ బెటాలియం చేరుకోగా వారిని అనుమతించి డ్యామ్‌పై పరిస్థితులను తెలంగాణ అధికారులు, పోలీసులు వివరించారు. తెలంగాణ పోలీస్ బలగాలను వెనుకకు పంపించారు. కాగా, కేఆర్‌ఎంబీ అధికారులు ఆదేశించినప్పటికీ ఏపీ అధికారులు నీటి విడుదలను ఆపలేదు. తమ ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చేవరకు నీటి విడుదల ఆపటం కుదరదని తేల్చి చెప్పడంతో చేసేదేమీ లేక కేఆర్‌ఎంబీ సభ్యులు వెనుదిరిగారు. ఈ సందర్భంగా కేంద్ర జల వనరులశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వీఎన్ రావు మాట్లాడుతూ.. వివాదాన్ని కేంద్ర ప్రభుత్వ స్థాయిలో పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.

## రూ.5 వేల కరెంట్ బిల్లుకు రూ.197 కోట్ల రసీదు!

గోరఖ్‌పూర్ : విద్యుత్తు బిల్లు మొత్తం స్వీకరణ సందర్భంగా చోటు చేసుకొన్న చిన్న తప్పిదం.. మొత్తం విద్యుత్తు శాఖ అధికారులను కలవరానికి గురిచేసింది. ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌కు చెందిన చౌహరీ దేవి అనే మహిళకు రూ.4,950 కరెంట్ బిల్లు వచ్చింది. అయితే దీన్ని చౌహరీ దేవి కుమారుడు సంబంధింత చెల్లింపు కేంద్రానికి వెళ్లి కట్టగా.. అక్కడ పొరపాటున రూ.197 కోట్లు చెల్లించినట్టు రసీదు ఇచ్చారు. ఆ తర్వాత కరెంట్ బిల్లుల మొత్తానికి, వసూలైన సొమ్ముకు పొంతన కుదరక అధికారులు గందరగోళానికి గురయ్యారు. కంప్యూటర్ ఆపరేటర్ కరెంట్ బిల్లు మొత్తం రూ.4,950కు బదులుగా బిల్లు కాగితంలోని 197..తో మొదలైన కనెక్షన్ నంబర్‌ను నమోదు చేయడంతో తప్పిదం దొర్లినట్టు గుర్తించారు.




## ఖైదీల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేయాలి

రంగారెడ్డి జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, జడ్జి ఇందిర

చర్లపల్లి, డిసెంబర్ 2 : కేంద్ర కారాగారంలో శిక్ష అనుభవిస్తున్న ఖైదీల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేయాలని రంగారెడ్డి జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, జడ్జి ఇందిర పేర్కొన్నారు. చర్లపల్లి కేంద్ర కారాగారంలో రంగారెడ్డి జిల్లా న్యాయసేవాధికార సంస్థ, లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె తెలంగాణ జైళ్ల శాఖ ఐజీ మురళీబాబుతో కలిసి ప్రారంభించి ఖైదీలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఖైదీలకు నాణ్యమైన వైద్య సేవలందించేందుకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడుతాయని, ఖైదీలు వివిధ వ్యాధుల పట్ల అవగాహన కల్పించడంతోపాటు వారికి వైద్య సదుపాయాలు కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ కట్టంగూర్ హరీశ్‌రెడ్డి మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ఖైదీల ఆరోగ్య పరిరక్షణకు పలుమార్లు ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వైద్య సేవలందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి కేంద్ర కారాగారం, వ్యవసాయక్షేత్రం సూపరింటెండెంట్లు సంతోష్‌కుమార్‌రాయ్, కళాసాగర్, వైద్యాధికారులు అరవింద్, సందీప్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు మంద సురేశ్, శ్రీదేవి, డిప్యూటీ సూపరింటెండెంట్లు కాళిదాసు, శశికాంత్, జైలర్లు రామకృష్ణ, పరశురాములు, సురేశ్‌బాబు, సత్తయ్య, డిప్యూటీ జైలర్స్ జైనెహ్రూ, సురేశ్, సామంతు, విష్ణు, చంద్రశేఖర్, జయరాజులతోపాటు ఖైదీలు తదితరులు పాల్గొన్నారు.ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ డెర్మటాలిజిస్ట్, వెనిరియాలాజిస్ట్ అండ్ లెప్రాలాజిస్ట్(ఐఏడీవీఎల్)అధ్వర్యంలో కేంద్ర కారాగారంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని తెలంగాణ జైళ్ల శాఖ ఐజీ మురళీబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖైదీలకు వివిధ వ్యాధుల పట్ల అవగాహన కల్పించడంతో పాటు మూత్రపిండాలు, చర్మ తదితర వ్యాధులపై ఉచిత వైద్య శిబిరం నిర్వహించి ఖైదీలకు వైద్య సేవలు అందించేందుకు ఐఏడీవీఎల్ కృషి హర్షణీయమన్నారు. అనంతరం ఖైదీలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.



# నాలుగు రోజులు వర్షాలు

హైదరాబాద్, డిసెంబర్ 2 (అక్షరం న్యూస్)

తెలంగాణలో ఆదివారం అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ నెల 4, 5, 6 తేదీల్లో రాష్ట్రంలో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. రాష్ట్రంలోని ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని తెలిపింది. ఏపీకి మిచాంగ్ తుఫాన్ ముప్పు పొంచి ఉందని, కోస్తాంధ్ర జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది.

ఏపీకి మిచాంగ్ తుపాన్ ముప్పు

ఏపీకి మిచాంగ్ తుపాన్ ముప్పు పొంచి ఉంది. కోస్తాంధ్ర వైపుకు తుఫాన్ దూసుకొస్తున్నది. దీంతో కోస్తాంధ్ర జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. రాయలసీమలోనూ తుపాను ప్రభావం చూపుతుందని వాతావరణ శాఖ అధికారుల సూచనలతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. మిచాంగ్ తుఫాన్ కారణంగా నేటి నుంచి నాలుగైదు రోజులపాటు ఏపీలో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నది. ఈ నెల 5వ తేదీన నెల్లూరు–మచిలిపట్నం వద్ద మిచాంగ్ తుఫాన్ తీరం దాటే అవకాశం ఉన్నది.

ఆది, సోమవారాల్లో ఏపీలో పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు, పలు ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. మంగళవారం దక్షిణ కోస్తా, ఉత్తరకోస్తాలో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తుఫాను నేపథ్యంలో తాడేపల్లిలోని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ కార్యాలయంలో స్టేట్ కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్టు ఆ సంస్థ ఎండీ బీఆర్ అంబేదర్ తెలిపారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఏపీ సీఎం జగన్ ఆదేశించారు.

## షూటింగ్‌లో సత్తా చాటిన జహ్రా

హైదరాబాద్, డిసెంబర్ 2 (అక్షరం న్యూస్)

ఐదు పతకాలతో క్రీడా ప్రపంచంలో తనదైన ముద్రవేసింది జహ్రా ముఫద్దల్ దీసవాలా. షాట్‌గన్ ఈవెంట్స్‌లో తెలంగాణ నుంచి టాప్ షూటర్‌గా నిలిచింది. న్యూఢిల్లీలోని ప్రపంచ ప్రఖ్యాత డాక్టర్ కర్ణిసింగ్ షూటింగ్ రేంజ్‌లో 66వ జాతీయ షూటింగ్ చాంపియన్‌షిప్ పోటీలు నవంబర్ 15 నుంచి డిసెంబర్ 2 వరకు షాట్‌గన్ ఈవెంట్స్ జరిగాయి. జూనియర్ మహిళల వ్యక్తిగత విభాగంలో బంగారు పతకం, జూనియర్ మహిళల టీమ్ విభాగంలో బంగారు పతకం, మహిళల వ్యక్తిగత విభాగంలో రజత పతకం, మహిళల జట్టు విభాగంలో రజతం, ఈవెంట్ టీమ్ విభాగంలో బంగారు పతకాలు సాధించింది. హైదరాబాద్‌కు చెందిన జహ్రా ప్రస్తుతం లయోలా కాలేజీలో మొదటి సంవత్సరం చదువుతున్నది. బెరెట్టా బ్రాండ్, డీటీ11 నుంచి ఆమె షాట్‌గన్‌తో తన ప్రయాణాన్ని మొదలు పెట్టిందని తెలిపారు. గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో షూటింగ్ రేంజ్‌లో తర్ఫీదు పొందుతూ ఈ ఘనతను సాధించింది. దేశం కోసం ఒలింపిక్ కోటా పొందాలని, త్వరలో ఒలింపిక్స్‌లో ఇండియాకు ప్రాతినిథ్యం వహించాలనేది తన కల అని తెలిపింది.

# మూడోసారి అధికారంలోకి వస్తాం..

కాంగ్రెస్ పార్టీ బలహీన అభ్యర్థులను నిలిపిందని ఆరోపించారు. నాంపల్లిలో ప్రచారం చేసిన రాహుల్‌గాంధీ గోషామహల్‌లో ప్రచారం చేయలేదని, కరీంనగర్, కోరుట్లలో రేవంత్ ప్రచారం చేయలేదని గుర్తు చేశారు. తెలంగాణలో ప్రధాని మోదీ ప్రచారం పార్లమెంటు ఎన్నికల దృష్టిలోనే సాగిందని విమర్శించారు.

ఆ జిల్లాల్లో క్లీన్‌స్వీప్

ఈసారి ఉమ్మడి మెదక్, హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలను తాము స్వీప్ చేయబోతున్నట్టు కేటీఆర్ తెలిపారు. కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్ స్థానాలను నిలబెట్టుకుంటామని, ఖమ్మంలో ఈసారి ఆరేడు సీట్లు సొంతం చేసుకోబోతున్నట్టు వివరించారు. గతంలో 108 స్థానాల్లో డిపాజిట్ కోల్పోయిన బీజేపీకి ఈసారి అంతకుమించిన భంగపాటు తప్పదని చెప్పారు. పొలిటికల్ టూరిస్టులు వచ్చిపోతుంటారని, ఈ గడ్డ బిడ్డ కేసీఆర్‌నే ప్రజలు తమ నాయకుడిగా ఎన్నుకునేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధికి అడ్డుచెప్పని కాంగ్రెస్ పార్టీ రైతుబంధుకు మాత్రం అడ్డుచెప్పడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. టీహబ్‌లో నిరుద్యోగ యువతతో మాట్లాడినందుకు ఈసీ తనకు నోటీసులు ఇచ్చిందని, మంత్రి హరీశ్‌రావు రైతుబంధుపై మాట్లాడితే చర్యలు తీసుకోవాలి కానీ పథకాన్ని ఆపడం సరికాదని తెలిపారు. కర్ణాటకలో 'పవర్' ఇవ్వలేకపోతున్న కాంగ్రెస్ పార్టీ ఇక్కడ పవర్‌లోకి వచ్చినా అదే పరిస్థితి ఉంటుందని విమర్శించారు. ముఖ్యమంత్రి పదవిని గుంపుమేస్త్రీతో పోల్చిన నాయకులు అధికారంలోకి వస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవాలని మంత్రి కేటీఆర్ సూచించారు.

## 469 కోట్ల సొత్తు స్వాధీనం

హైదరాబాద్, డిసెంబర్ 2 (అక్షరం న్యూస్)

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఈసీ నిబంధనల ప్రకారం.. అక్టోబర్ 9 నుంచి డిసెంబర్ 1వ తేదీ వరకు రూ.469.63 కోట్ల విలువైన సొత్తు స్వాధీన పర్చుకొని 11,859 ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేసినట్టు తెలంగాణ పోలీసుశాఖ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. రూ.241.52 కోట్ల నగదు సీజ్‌చేసి, 241 కేసులు, రూ.13.36 కోట్ల విలువైన మద్యం స్వాధీనం చేసుకొని 11,195 కేసులు నమోదు చేసినట్టు వెల్లడించింది. రూ.22.17 కోట్ల విలువైన మత్తు పదార్థాలు, రూ.175.95 కోట్ల విలువైన బంగారు ఆభరణాలు, రూ.16.63 కోట్ల విలువైన ఉచితాలను స్వాధీనం చేసుకున్నట్టు వివరించింది. 2018 ఎన్నికల్లో కేవలం రూ.103 కోట్ల విలువైన సొత్తును స్వాధీనం చేసుకొని రెండువేలకుపైగా ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేశారు.

## కాంగ్రెస్ మార్క్ క్యాంపులు

హైదరాబాద్, డిసెంబర్ 2 (అక్షరం న్యూస్)

ఎన్నికల్లో గెలుపుపై నమ్మకంతో 4వ తేదీన క్యాబినెట్ భేటీ ఉంటుందని సీఎం కేసీఆర్ ధైర్యంగా ప్రకటిస్తే, ఫలితాలపై నమ్మకం కొరవడిన కాంగ్రెస్‌లో అలజడి మొదలైంది. ఎమ్మెల్యే అభ్యర్థులను కర్ణాటక తరలించే ఏర్పాట్లలో తలమునకలైంది. అభ్యర్థులపై అపనమ్మకం, క్యాంపు రాజకీయాలు, డీకే శివకుమార్ పెత్తనం, గెలుపుపై ధీమా లేకపోవడం.. ఇలా పార్టీలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. కాంగ్రెస్‌కు అనుకూలంగా వచ్చిన ఎగ్జిట్‌పోల్ ఫలితాలను ఆ పార్టీ కీలక నేతలు కూడా విశ్వసించడం లేదని తెలిసింది. ఓటరు తీర్పుపై ఎవరూ అంచనా వేసే పరిస్థితి లేదని, అలాంటప్పుడు ఎగ్జిట్‌పోల్ ఫలితాలను గుడ్డిగా నమ్మే పరిస్థితి లేదని అంటున్నారు. వాస్తవ ఫలితాలు, ఎగ్జిట్ పోల్ ఫలితాలకు భిన్నంగా ఉంటాయనే అభిప్రాయం కాంగ్రెస్‌లో వ్యక్తమవుతున్నది.

కర్ణాటక తరలించే యోచన

ఫలితాలు వెల్లడైన మరుక్షణమే ఎమ్మెల్యేలను ప్రత్యేక విమానాలు, బస్సుల ద్వారా కర్ణాటక తరలించేందుకు కాంగ్రెస్ సన్నాహాలు చేస్తున్నది. ఇందుకోసం ప్రత్యేక విమానాలను ఏర్పాటు చేసినట్టు సమాచారం. ఫలితాలు వెల్లడి కాగానే హైదరాబాద్ రావాలని ఆదేశించింది. దీనికితోడు ప్రతి లెక్కింపు కేంద్రంలోనూ అభ్యర్థికి తోడుగా ఢిల్లీ నుంచి వచ్చిన దూత కాపలా ఉండేలా ఏర్పాట్లు చేసింది.

డీకే చేతుల్లోకి తెలంగాణ కాంగ్రెస్

ఫలితాలకు ముందే తెలంగాణ కాంగ్రెస్ కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ చేతుల్లోకి వెళ్లిపోయింది. రేవంత్‌రెడ్డి, ఉత్తమ్, భట్టి, కోమటిరెడ్డి.. ఇలా కీలక నేతలందరూ డమ్మీ అయిపోయారు. ఇప్పటికే కర్ణాటక నుంచి వచ్చి హైదరాబాద్‌లో మకాం వేసిన డీకే.. ఓట్ల లెక్కింపు ప్రక్రియ, ఎమ్మెల్యేల తరలింపుపై దృష్టిసారించారు. మెజారిటీ మార్కుకు కాస్తా అటూ ఇటుగా సీట్లు గెలిస్తే.. ఎమ్మెల్యే అభ్యర్థులను వెంటనే కర్ణాటక తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. ఇందుకోసం కర్ణాటకలో రిసార్టులు, ఫైవ్‌స్టార్ హోటళ్లను బుక్ చేసినట్టు తెలిసింది.

# ఎవరి ధీమా వారిదే..

**ఏ నలుగురు కలిసినా గెలుపోటములపైనే చర్చ**
**విజయం మాదే అంటున్న బి ఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు**
**నేడు తేలనున్న భవితవ్యం**





**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 2 (అక్షరం న్యూస్):**
ఎప్పుడెప్పుడా అనుకున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి.ఢీ అంటే ఢీ అంటూ అధికార బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ ముక్కోణపు పోటీలో తలపడ్డాయి. హుస్నాబాద్ నియోజవర్గంలో కేవలం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలే ప్రధానంగా పోటీ లో తలపడ్డాయి. ఆయా పార్టీల అభ్యర్థులు మేమంటే మేమే గెలుస్తాం అంటూ ధీమాగా ఉన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం ఆయా గ్రామాల వారిగా ఏ నలుగురు కలిసిన ఎన్నికల సరళి ఓటు పర్సంటేజీ అంశాలపైనే ప్రధానంగా చర్చించుకుంటున్నారు. నేడు ఓట్ల లెక్కింపు కావడంతో అన్ని పార్టీలో టెన్షన్ నెలకొంది.కానీ ఆ లోపే బూత్ లెవెల్ స్థాయి నుంచి పోలింగ్ పర్సంటేజీ, ఎన్నికల సరళి,ఓటర్ల ముఖ కదలికలను పరిశీలించుకుని మేమంటే,మేమే గెలుస్తాం.. అంటూ ఎన్నికల భరిలో నిలిచిన అభ్యర్థులు ధీమాగా ఉన్నారు. తెలంగాణ సాధించిన కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలు తమను ముచ్చటగా మూడోసారి గెలిపిస్తాయని బీఆర్ఎస్ అభ్యర్థి సతీష్ కుమార్ లెక్కలేసుకోగా, ఉద్యమంలో ప్రాణాలు కోల్పోతున్న నిరుద్యోగులను కాపాడుకోవడం కోసం తెలంగాణ ఇచ్చిన పార్టీగా, ఆరు గ్యారెంటీలు కూడా తమకు అనుకూలిస్తాయని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. దీంతోపాటు పదేళ్లుగా తెలంగాణ ప్రజలను దోచుకుంటున్న నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సైలెంటుగా తమకు అనుకూలమైన ఓట్లు పడ్డాయని బేరీజు వేసుకుంటున్నారు. చివరకు ఆయా ప్రధాన ఎగ్జిట్ పోల్స్ సర్వేలన్నీ కూడా కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఫలితాలు విడుదల చేయడంతో కాంగ్రెస్ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపింది. సతీష్ కుమార్ కు వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని సంకేతాలు వెలువడుతున్న నేపథ్యంలో, కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ ర్యాలీలలకు సిద్ధం అవుతుండటం విశేషం.

ఏ నలుగురు కలిసినా ఎన్నికల సరళి అంశాలే!

హుస్నాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం ఆయా గ్రామాల వారిగా ఏ నలుగురు కలిసిన ఎన్నికల సరళి ఓటు పర్సంటేజీ అంశాలపైనే ప్రధానంగా చర్చించు కుంటున్నారు. అధికార పార్టీ లీడర్ల వెంటే తిరిగిన కొంతమంది అణిచివేతకు గురైన వ్యక్తులంతా సైలెంట్ గా కాంగ్రెస్ పార్టీ వైపు ఆలోచించినట్లు మెల్లిమెల్లిగా ఓటర్లు తమ మనసులో మాట బయట పెడుతున్నారు.. అధికార పార్టీ కింది స్థాయి లీడర్లంతా బూత్ స్థాయి పోలింగ్ సరళిని మరోసారి పరిశీలిస్తూ కొద్ది మెజారిటీతో నైనా బయటపడతామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరి కొంతమంది ఓటర్లకు ఇతర వ్యక్తుల ద్వారా ఫోన్లు చేసి ఓటు ఎవరికి వేశారు అని తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఏ పార్టీకి ఎంత మెజారిటీ వస్తుందోనని చర్చలు జరుపుతున్నారు. ప్రధాన ఎగ్జిట్ పోల్స్ సర్వేలు సైతం కాంగ్రెస్ పార్టీ వైపే సర్వేలు వెలువడినప్పటికీ అధికార కారు పార్టీ లీడర్లు మాత్రం అవేవీ పట్టించుకోకపోవడం విశేషం. ఎలాగైనా తక్కువ మెజార్టీ తోనైనా బయటపడతామంటూ బి ఆర్ ఎస్ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల జాతకాలు నేటి తో బట్టబయలు. ఇప్పటికే ఈవీఎం, వీవీ ఫ్యాడ్ల ప్యాడ్ స్ట్రాంగ్ రూంలో భద్రపరిచిన అధికారులు నేడు ఎనిమిది గంటల నుంచి కౌంటింగ్ ప్రక్రియను మొదలు పెట్టేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. వాటి సరళిని ఎన్నికల అధికారులు పకడ్బందీగా పర్యవేక్షణ చేస్తున్నారు. దీంతో హుస్నాబాద్ లో గెలిచేది ఎవరో కాస్త వేచి చూడాల్సిందే.

## ధరలు పెరుగుదల, నిరుద్యోగం, రైతుకు కనీస మద్దతు ధర పై పార్లమెంట్ లో చర్చించాలి

**ఎంపీ నామ నాగేశ్వరరావు**
**శీతాకాల సమావేశాల్లో ప్రజా వ్యతిరేక విధానాలను అడ్డుకుంటాం..**
**ప్రజా సమస్యలపై పెద్ద ఎత్తున బీఆర్ఎస్ గళం .. ఎంపీ నామ నాగేశ్వరరావు**
**పార్లమెంటరీ అఖిల పక్ష సమావేశంలో పాల్గొన్న బీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు**



**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 2 (అక్షరంన్యూస్)**
సోమవారం నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభాన్ని పురస్కరించుకుని న్యూఢిల్లీలోని పార్లమెంటరీ లైబ్రరీ భవనంలో శనివారం జరిగిన అఖిల పక్ష సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ తరపున పార్టీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వర రావు పాల్గొన్నారు. శీతాకాల సమావేశాల్లో చేపట్టే ముఖ్యమైన అంశాలను చర్చించడానికి. ఉభయ సభలు సజావుగా సాగేందుకు ఉద్దేశించిన ఈ ఆల్ పార్టీ మీటింగ్ లో నామ నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వానికి పలు కీలక సూచనలు చేశారు. ధరలు పెరుగుదల , నిరుద్యోగ సమస్య, కేంద్ర – రాష్ట్ర సంబంధాలు, ప్రజా సమస్యలపై చర్చించడం తో పాటు రైతుకు కనీస మద్దతు ధరకు సంబంధించిన చట్టాలపై ఈ పార్లమెంట్ సమావేశాల్లో చర్చించాలని అఖిల పక్ష సమావేశం లో కేంద్రాన్ని పట్టుబట్టినట్లు నామ నాగేశ్వరరావు తెలిపారు. కేవలం బిల్లులపైనే కాకుండా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలపై చర్చించాలని కేంద్రాన్ని కోరామని చెప్పారు. తెలంగాణకు సంబంధించి పెండింగులో ఉన్న నిధులను విడుదల చేయాలని నామ నాగేశ్వరరావు కేంద్రాన్ని కోరారు.ధరలు పెరుగుదలతో ప్రజలు బతుకులు దుర్భరంగా మారాయని, ఆకాశాన్నంటిన ధరలను తగ్గించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరారు. నిరుద్యోగ%శీ%తో యువత అల్లాడిపోతుందని, తక్షణమే ఈ అంశంపై కూడా ప్రధానంగా చర్చించాలని కేంద్రాన్ని కోరినట్లు నామ పేర్కొన్నారు. కనీస మద్దతు ధరకు సంబంధించిన చట్టం పై కీలక చర్చ జరిపి, రైతులను ఆదుకోవాలని నామ నాగేశ్వరరావు కేంద్రాన్ని కోరారు.

## ఆది శ్రీనివాస్ గెలుపును ఆకాంక్షిస్తూ అయ్యప్ప స్వాములకు అన్నదానం...!





**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, డిసెంబర్ - 02 (అక్షరం న్యూస్ ):**
తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో వేములవాడ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యే గా ఘన విజయం సాధించాలని కోరుకుంటూ ఆయన అభిమానులు శనివారం మహా పాదయాత్ర చేస్తున్న అయ్యప్ప స్వాములకు అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా కరీంనగర్ పట్టణం నుండి శబరిమలై అయ్యప్ప స్వామి సన్నిదానానికి కాలినడకన మహాపాద యాత్ర చేస్తున్న స్వాములకు తమిళనాడు రాష్ట్రంలోని కమలాపూర్ గ్రామంలో వేములవాడ పట్టణానికి చెందిన ఆది శ్రీనివాస్ అభిమాని యామ బాబు (దుబాయ్) అయ్యప్ప స్వాములకు బిక్షను ఏర్పాటు చేశారు.ఉదయం అయ్యప్ప స్వామికి దీక్ష స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ నెల 3న ఆదివారం వెలువడే అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఆది శ్రీనివాస్ వేములవాడ ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించాలని మాలధారణ స్వాములు నిండు మనసుతో ఆశీర్వదించారు.వేములవాడ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని కోరుకున్నారు.

## వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో బిటెక్ విద్యార్థికి లాప్టాప్ వితరణ..




**ఖమ్మం/ వైరా సెంబర్ 2 (అక్షరంన్యూస్)**
వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు ఉంద్రు వరలక్ష్మి అధ్వర్యంలో వైరా మండలం విప్పలమడకకు చెందిన బిటెక్ చదువుతున్న లీలా క్రిష్ణ ప్రసాద్ కు లాప్టాప్ అందించారు.ఈ కార్యక్రమంలో పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ దాతలను అభినందించారు. లయన్స్ విద్యా ట్రస్ట్ ద్వారా ఎంతో మంది పేద విద్యార్థులకు ఆర్థిక చేయూత ఉన్నత విద్యకై లాప్టాప్ అందించాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎం టి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్ బాబు, తోటకూర శ్రీకాంత్, పారుపల్లి కృష్ణారావు, గంగవరపు కిషన్, వుయ్యూరు రామకృష్ణ, కె. గోపి పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ అప్పగింత

**రాజన్న సిరిసిల్ల/ముస్తా బాద్/డిసెంబర్-02(అక్షరం న్యూస్)**
ముస్తా బాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన రాజలింగము అనే వ్యక్తి సెల్ ఫోన్ పొగట్టుకున్నాడు .సెల్ ఫోన్ పోయిందని స్థానిక ముస్తాబాద్ పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేసాడు.పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ సీఈఐఆర్తో (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్) ద్వారా గుర్తించి ముస్తా బాద్ ఎస్ ఐ శేఖర్ రెడ్డి స్థానిక పోలీస్ స్టేషన్లో బాధితునికి అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ ఐ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ మొబైల్ పోయినా లేదా దొంగిలించబడినా వెంటనే దగ్గరిలోని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని కోరారు



## ఏ ప్రభుత్వం వచ్చినా ఆరోగ్యానికి అధిక నిధులు కేటాయించండి

**నున్నా నాగేశ్వరరావు**




**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 2 (అక్షరంన్యూస్)**
నూతనంగా తెలంగాణ రాష్ట్రంలో ఏ పార్టీ ప్రభుత్వం వచ్చినా ప్రజలకు కీలక రంగంగా వున్న హెల్త్ కు అధిక నిధులు కేటాయించి ప్రజల ప్రాణాలను రక్షించాలి అని సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు సూచించారు. ప్రతి నెలనెలా జరుగుతున్న ఉచిత మెడికల్ క్యాంపు శనివారం మంచికంటి పంక్షన్ లో జరిగింది. డాక్టర్లు పర్యవేక్షణలో 500 మందికి షుగర్, బిపి, ఫిట్స్ పరీక్షలు నిర్వహించి నెలకు సరిపడా మందులు అందజేశారు. కంటి , ముక్కు, గొంతు పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల జీవితాల్లో విద్య, ఆరోగ్య రంగాలకు కీలక భూమిక పోషిస్తాయని అని, ఈ రెండింటినీ పూర్తిగా ప్రభుత్వపర్వం చేయాలని కోరారు. ఉచితంగా విద్యార్థులకు చదువుకొనే అవకాశం ఇవ్వాలని, అలాగే ప్రజల ప్రాణాలతో ముడిపడి ఉన్న ఆరోగ్య రంగాన్ని ప్రభుత్వం తన ఆధీనంలో తీసుకుని నిమ్స్ లాంటి ఆధునిక హాస్పిటల్స్ ను నిర్మించాలని కోరారు. మూడు రాష్ట్రాల నుంచి పేషెంట్లు ఖమ్మం నగరానికి వస్తున్నారు అని, వెంటనే ఖమ్మం నగరంలో నిమ్స్ తరహాలో నూతన ప్రభుత్వం హాస్పిటల్ నిర్మాణం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ప్రముఖ వైద్యులు సి భారవి, కొల్లి అనుదీప్,జెట్ల రంగారావు, పిల్లలమర్రి సుబ్బారావు,సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, నాయకులు మాదినేని రమేష్,పి ఝాన్సీ, బోడపట్ల సుదర్శన్, శివ నారయణ, ఎస్ కె అఫ్జల్, వాసిరెడ్డి వీరభద్రం , పి వాసు, జె వెంకన్న బాబు, సిహెచ్ భద్రం, పి కృష్ణారావు,టి జనార్ధన్ స్వామి,టి వెంకట్రావు, వి మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## కామారెడ్డి జిల్లాలో కారు ద్విచక్ర వాహన ప్రమాదంలో మండల వాసి మృతి

**రాజన్న సిరిసిల్ల జిల్లా/ ఎల్లారెడ్డిపేట / అక్షరం న్యూస్ డిసెంబర్ :2**



కామారెడ్డి జిల్లాలో జరిగిన కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఘటనలో శనివారం ఎల్లారెడ్డి పేట మండల వాసి దుర్మరణం చెందారు. వివరాల్లోకి వెళితే ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్ పూర్ గ్రామానికి చెందిన సింగర వేణి సత్తయ్య యాదవ్ (50 ) మరణించారు. కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం మోతే గ్రామం వద్ద గుర్తుతెలియని కారు ఢీకొట్టడంతో సత్తయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కూతురు మనీషా వివాహం గత నెల 23న జరిపించాడు. ఇంతలోనే సత్తయ్య ఆకాల మరణం తో విషాదం నెలకొంది. సత్తయ్య యాదవ్ కు భార్య, కూతురు మనీషా ఉన్నారు. సత్తయ్య మరణం తో అల్మాస్ పూర్ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి

# పాలేరు ఓటర్ సోగ్రేట్ !

## అత్యధిక ఓటింగ్ అతివలదే..

**86.88 శాతం మంది మహిళల ఓటు హక్కు వినియోగం**





దస్తురాబాద్,డిసెంబర్ 2 : మండల పరిధిలో గురువారం జరిగిన పోలింగ్‌లో అతివలే పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా 20 పోలింగ్ కేంద్రాలు ఉండగా ఇందులో 12 వేల 705 మంది ఓటర్లు ఉండగా ఇందులో పురుష లు 6,199 మంది, స్త్రీలు 6, 505 మంది ఉన్నా రు. వీరిలో 10,333 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

మండలంలో 81.33 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం పురుషులు 6199 మంది ఉండగా వీరిలో 4,681 మంది తమ ఓటును వేశారు. అలాగే మొత్తం స్త్రీలు 5,652 తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పురుషుల కంటే 971 ఎక్కువ మంది మహిళ ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో వారి ఓటింగ్ 86.88 శాతం నమోదైంది.

## సూర్యాపేటలో 64 టేబుళ్లు

## పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపునకు 18 టేబుళ్లు



**సూర్యాపేట, డిసెంబర్ 2 (అక్షరం న్యూస్) :**

అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ పూర్తి కాగా.. నేడు జరిగే ఓట్ల లెక్కింపుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. సూర్యాపేట జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల ఓట్లను సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌లో లెక్కించనున్నారు. నాలుగు నియోజకవర్గాలకు 64 టేబుళ్లు ఏర్పాటు చేశారు. గతంలో ప్రతి నియోజకవర్గానికి 14 టేబుళ్లను మాత్రమే ఏర్పాటు చేయగా.. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఫలితాలు ఒకే సారి పూర్తయ్యేలా అవసరమైతే అదనపు టేబుళ్లను ఏర్పాటు చేసుకునేందుకు ఎన్నికల కమిషన్ అనుమతి ఇచ్చింది.దాంతో నాలుగు నియోజకవర్గాలకు కలిపి 2018లో 56 టేబుళ్లను ఏర్పాటు చేయగా ఈ సారి మరో 8 అదనంగా ఏర్పాటు చేశారు. జిల్లాలో మొత్తం 1201 పోలింగ్ బూత్‌లు ఉండగా సూర్యాపేటలో 271 పోలింగ్ బూత్‌లల కౌంటింగ్ కోసం 14 టేబుళ్లు, తుంగతుర్తిలో 326 పోలింగ్ బూత్‌లకు 18, కోదాడ 296 పోలింగ్ కేంద్రాలకు 16, హుజూర్‌నగర్‌లో 308 కేంద్రాలకు 18 టేబుళ్లు ఏర్పాటు చేశారు. ఎన్నికల కమిషన్ నిర్ణయం మేరకు ఈ సారి పోస్టల్ బ్యాలెట్, ఈవీఎంల కౌంటింగ్ ఒకేసారి ప్రారంభించనున్నారు. పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ కోసం ఓటర్ల సంఖ్యను బట్టి టేబుళ్లను ఏర్పాటు చేస్తున్నారు.

సూర్యాపేటలో 6, కోదాడలో 5, తుంగతుర్తిలో 3 టేబుళ్లను ఏర్పాటు చేయగా హుజూర్‌నగర్ కోసం 4 మొత్తం 18 పోస్టల్ బ్యాలెట్ టేబుళ్లను ఏర్పాటు చేశారు. కౌంటింగ్ సందర్భంగా ప్రతి టేబుల్ వద్ద మైక్రో అబ్జర్వర్లు, కౌంటింగ్ సూపర్‌వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లతో పాటు ఆయా పార్టీల ఏజెంట్లతో పాటు సర్వీస్ అందించేందుకు 50 మంది రెవెన్యూ సిబ్బంది ఉంటారు. కౌంటింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా కౌంటింగ్ కేంద్రం చుట్టూ మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు. కౌంటింగ్ కేంద్రం మొత్తాన్ని అనువనువూ క్షుణంగా పరిశీలించేందుకు కౌంటింగ్ కేంద్రంలో, బయట అడుగడుగునా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.

## వైద్యరంగానికి హబ్ హైదరాబాద్

**54 మందికి ఉత్తమ బోధకుల పురస్కారాలు**

**ఖైరతాబాద్, డిసెంబర్ 2:**

రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి అందిస్తున్న ప్రోత్సాహంతో హైదరాబాద్ వైద్య రంగానికి హబ్‌గా మారిందని, నేషనల్ బోర్డు ఆఫ్ ఎక్సామినేషన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ మిను బాజ్పాయ్ అన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని ప్రైవేట్ దవాఖానల్లో వైద్య,విద్యను అందించే వైద్య 54మంది ఉపాధ్యాయులకు శనివారం సోమాజిగూడలోని పార్క్ హోటల్‌లో ఉత్తమ బోధకుల పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ౌ% దేశంలో ఎన్‌బీఈ అనుమతితో వైద్య, విద్యను అందిస్తున్న దవాఖానలో సుమారు 11 వేల వరకు పీజీ సీట్లు, 3,500 డిప్లొమా ఎంబీబీఎస్ సీట్లు పెంచారని తెలిపారు. వైద్య విద్య బోధనలో విలువలను పెంపొందించి, పరిశోధనల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. కరోనా సమయంలో ఎంతో మంది వైద్య విద్యార్థులు సేవలు అందించి వేలాదిమంది ప్రాణాలను కాపాడటం అభినందనీయమన్నారు. మెడికల్ కౌన్సిలింగ్ కమిటీ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ నాణ్యమైన వైద్య విద్య కోసం సెమినార్లు నిర్వహించి బోధనపై అధ్యాపకులకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ప్రజలకు ఆరోగ్య సేవలు సులభంగా అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు డాక్టర్ అలెగ్జాండర్, తదితరులు మాట్లాడారు. ఈ సమావేశంలో అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ లింగయ్య, ఎన్‌బీఏఐ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ బాలరాజు, డాక్టర్ సురేశ్‌కుమార్, డాక్టర్ ఖుబుచంద్, డాక్టర్ హరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



**నియోజకవర్గంలో పోలింగ్‌శాతం 90.91**


**నేలకొండపల్లి మండలంలో అత్యధికంగా 92.85 శాతం**

**రేగులతండా పోలింగ్ కేంద్రంలో 174 ఓట్లకు 173 ఓట్లు పోల్**

**మూడొంతుల కేంద్రాల్లో 85 శాతానికి కంటే ఎక్కువ ఓటింగ్ నమోదు..**

**'ప్రజాస్వామ్య' చైతన్యాన్ని చాటిన పాలేరు నియోజకవర్గ ఓటర్లు**







కూసుమంచి, డిసెంబర్ 2: జిల్లాలోని పాలేరు నియోజకవర్గ ఓటర్లు అత్యధికంగా ఓటింగ్ శాతం నమోదు చేశారు. ఓటు హక్కుపై తమ చైతన్యాన్ని చాటారు. నియోజకవర్గంలో పోలింగ్‌శాతం 90.91గా నమోదైంది. అలాగే అత్యధికంగా నేలకొండపల్లి మండలంలో పోలింగ్ శాతం 92.85గా నమోదైంది. ఖమ్మం రూరల్ మండల పరిధిలోని రేగుల తండా పోలింగ్ కేంద్రంలో 174 మంది ఓటర్లు ఉండగా 173 మంది ఓటు వేయడం విశేషం. జిల్లాలో ఇది ఒక రికార్డు. నియోజకవర్గవ్యాప్తంగా 289 పోలింగ్ కేంద్రాలు ఉండగా ప్రతి కేంద్రంలోనూ 70 శాతం కంటే ఎక్కువ పోలింగ్‌శాతం నమోదైంది. గత అసెంబ్లీ ఎన్నికల్లోనూ పాలేరు ఓటర్లే జిల్లాలో అత్యధికంగా పోలింగ్‌శాతం నమోదు చేయడం విశేషం.

తిరుమలాయపాలెం మండలంలో..

తిరుమలాయపాలెం మండలంలో 1- 64 వరకు పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. వీటి పరిధిలో 49,609 మంది ఓటర్లు ఉన్నారు. పురుషులు 24,159 మంది. మహిళలు 25,444 మంది. వీరిలో 46,007 మంది ఓటు హక్కు వినియోగించుకున్న వారిలో పురుషులు 22,721 మంది. మహిళలు 23,286 మంది. పోలింగ్ శాతం 92.76 నమోదైంది. 55 పోలింగ్ కేంద్రాల్లో 85 శాతానికిపైన ఓట్లు పోల్ అయ్యాయి.



ఖమ్మం రూరల్ మండలంలో..

ఖమ్మం రూరల్ మండలంలో 65- 163 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఈ 99 పోలింగ్ కేంద్రాల్లో 88,511 మంది ఓటర్లు ఉన్నారు. పురుషులు 42,562 మంది. మహిళలు 45,946. వీరిలో 77,745 మంది ఓటు వేశారు. ఓటు వేసిన వారిలో పురుషులు 37,521 మంది. మహిళలు 40,222 మంది. మండలంలో 88.84 శాతం పోలింగ్ నమోదైంది. 82 పోలింగ్ కేంద్రాల్లో 85 శాతానికి పైగా ఓట్లు పోల్ అయ్యాయి.

కూసుమంచి మండలంలో..

కూసుమంచి మండలంలో 164 నుంచి 230 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఈ 67 పోలింగ్ కేంద్రాల్లో 46,268 మంది ఓటర్లు ఉన్నారు. పురుషులు 23,924 మంది. మహిళలు 45,946 మంది. మొత్తం 45,648 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరిలో పురుషులు 22,248 మంది. మహిళలు 23,442 మంది. పోలింగ్‌శాతం 92.65 నమోదైంది. 67 పోలింగ్ కేంద్రాల పరిధిలోని 58 పోలింగ్ కేంద్రాల్లో 85 శాతానికి పైగా ఓట్లు పోల్ అయ్యాయి.

నేలకొండల్లి మండలంలో..

నేలకొండపల్లి మండలంలో 231 నుంచి 289 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఈ 59 పోలింగ్ కేంద్రాల్ల పరిధిలో 48,905 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 23,489 మంది పురుషులు. 25,415 మంది మహిళలు. 45,410 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరిలో 21,968 మంది పురుషులు. 23,442 మంది మహిళలు. పోలింగ్‌శాతం 92.85 నమోదైంది. మొత్తం 49 పోలింగ్ కేంద్రాలో 85 శాతం కంటే ఎక్కువ ఓట్లు పోల్ అవడం విశేషం.

రేగులతండాలో అత్యధికంగా..

ఖమ్మం రూరల్ మండల పరిధిలోని రేగుల తండా 85వ నెంబర్ పోలింగ్ కేంద్రం పరిధిలో 174 మంది ఓటర్లు ఉండగా 173 మంది ఓటు హక్కు వినియోగించుకోవడం విశేషం. అక్కడ పోలింగ్‌శాతం 99.43 నమోదైంది. నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో కంటే ఇక్కడి పోలింగ్ కేంద్రంలో నమోదైన పోలింగ్‌శాతమే అత్యధికం.

# ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి

**ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధం**

**కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి**





**కరీంనగర్, డిసెంబర్ 2 (అక్షరం న్యూస్):**

అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ కౌంటింగ్ పరిశీలకులు సీఆర్ ప్రసన్న, ఎస్ జేడ, మనీష్ కుమార్ లోహన్ సమక్షంలో పూర్తయినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియలో కౌంటింగ్ పరిశీలకులు సీఆర్ ప్రసన్న, ఎస్ జేడ, మనీష్ కుమార్ లోహన్ పాల్గొన్నారు.

కాగా, నగరంలోని ఎస్సారార్ కళాశాలలో జిల్లాలోని కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో 390 పోలింగ్ కేంద్రాల్లో 27 మంది అభ్యర్థులకు పోలైన ఓట్లను ఆదివారం లెకించడానికి 22 మంది కౌంటింగ్ సూపర్‌వైజర్లు, 28 మంది కౌంటింగ్ అసిస్టెంట్లు, 22 మంది మైక్రో అబ్జర్వర్లు, 16 రిజర్వ్డ్ సిబ్బందితో కలుపుకొని మొత్తం 88 మందిని నియమించారు. మానకొండూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో 316 పోలింగ్ కేంద్రాల ద్వారా 10 మంది అభ్యర్థులకు పోలైన ఓట్లను లెకించడానికి 17 మంది కౌంటింగ్ సూపర్‌వైజర్లు, 20 మంది కౌంటింగ్ అసిస్టెంట్లు, 17 మంది మైక్రో అబ్జర్వర్లు, 14 మంది రిజర్వ్డ్ సిబ్బందితో కలుపుకొని 68 మందిని నియమించారు.

హుజూరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో 305 పోలింగ్ కేంద్రాల ద్వారా 22 మంది అభ్యర్థులకు పోలైన ఓట్లను లెకించడానికి 17 మంది కౌంటింగ్ సూపర్‌వైజర్లు, 20 మంది కౌంటింగ్ అసిస్టెంట్లు, 17 మంది మైక్రో అబ్జర్వర్లు, మరో 15 మంది రిజర్వ్డ్ సిబ్బందితో కలుపుకొని 69 మందిని నియమించారు. చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గంలోని 327 పోలింగ్ కేంద్రాల్లో 14 మంది అభ్యర్థులకు పోలైన ఓట్లను లెకించడానికి 16 మంది కౌంటింగ్ సూపర్‌వైజర్లు, 18 మంది కౌంటింగ్ అసిస్టెంట్లు, 16 మంది మైక్రో అబ్జర్వర్లు, మరో 14 మంది రిజర్వ్డ్ సిబ్బందితో కలుపుకొని 64 మంది చొప్పున మొత్తం 305 మందిని నియమించినట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

ఓట్ల లెకింపు ప్రక్రియలో భాగంగా ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెకిస్తామని, అనంతరం ఈవీఎంలలో పోలైన ఓట్లను లెకించడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాలుగు నియోజకవర్గాల ఆర్వోలు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీకిరణ్, మహేశ్వర్, రాజు, సీపీవో కొమురయ్య, డీఐవో శివరాం, డీటీవో నాగరాజు, పరిశ్రమల శాఖ జీఎం నవీన్ కుమార్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కౌంటింగ్ కేంద్రం సందర్శన

ఎస్సారార్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని శనివారం సాయంత్రం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. ఈ సందర్భంగా అన్ని విభాగాలను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. ఏర్పాట్లపై ఆర్వోలు ఆమెకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె అధికారులకు పలు సూచనలు చేశారు.

## నల్లగొండ గడ్డపై గులాబీ జెండాదే గెలుపు

**10వేల మెజార్టీతో గెలువబోతున్నాం**

**టికెట్లు అమ్ముకొని ఖర్చుపెట్టిన దొంగ కోమటిరెడ్డి**

**బీఆర్ఎస్ నుంచి చెత్త పోయింది.. నిఖార్సయిన కార్యకర్తలే ఉన్నారు**

**ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి**

నీలగిరి, డిసెంబర్ 2 : అవినీతి, డబ్బు సంచులు అభివృద్ధి గెలుపును ఆపలేవని, 10 వేల మెజార్టీతో నల్లగొండ గడ్డపై గులాబీ జెండా ఎగురుతుందని, కార్యకర్తలెవ్వరూ అధైర్యపడొద్దని బీఆర్ఎస్ నల్లగొండ అభ్యర్థి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం లక్ష్మీగార్డెన్స్‌లో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు భువనగిరి దేవేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు కొంతమంది నాయకుల వెన్నుపోటుతో మెజార్టీ తగ్గుతుందని, లేకుంటే 25 వేల మెజార్టీతో గెలుపొందేవాళ్లమని ధీమా వ్యక్తం చేశారు.

సైలెంట్ ఓటింగ్‌తో ప్రజలంతా అభివృద్ధికే ఓటేశారని తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి టికెట్లు అమ్ముకొని వచ్చిన సొమ్ముతో నల్లగొండలో వెన్నుపోటు నాయకులను పశువుల్లా కొన్నాడని, నిఖార్సయిన గులాబీ సైనికులను కొనలేకపోయాడని చెప్పారు. 2018లో సర్వేలన్నీ బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా వచ్చాయని, కానీ అత్యధిక మెజార్టీతో కేసీఆర్ సీఎం అయ్యారని, ఇప్పుడు మళ్లీ అదేసీన్ రిపీట్ అవుతదని గుర్తుచేశారు.

సీనియర్ నాయకుడు చకిలం అనీల్‌కుమార్ మాట్లాడుతూ కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుని కాపాడే నాయకుడు భూపాల్‌రెడ్డి అని కొనియాడారు. ఒక ఎమ్మెల్యే తలుచుకుంటే నియోజకవర్గాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయోచ్చో చేసి చూపించారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల కృష్ణారెడ్డి, నల్లగొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కనగరాజ్ నిర్మాణంలో ఫైట్ క్లబ్

హైదరాబాద్,నవంబర్2అక్షరం న్యూస్)

కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ఐ 'జి స్క్వాడ్' అనే పేరుతో తన సొంత నిర్మాణ సంస్థను ప్రారంభించినట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ ప్రొడక్షన్ హౌస్ నుంచి వచ్చే మొదటి సినిమాను కూడా లోకేష్ రీసెంట్‌గా ప్రకటించేశాడు. ఫైట్ క్లబ్ అంటూ ఈ సినిమా రానుండగా.. ఉరియాడి ఫేం విజయ్ కుమార్ హీరోగా నటిస్తున్నాడు. ఇక ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుండగా.. తాజాగా ఈ మూవీ నుంచి చిత్రబృందం మరో సాలిడ్ అప్‌డేట్ ఇచ్చింది. ఈ మూవీకి సంబంధించి టీజర్‌ను నేడు సాయంత్రం 6 గంటలకు విడుదల చేయనున్నట్లు మేకర్స్ సోషల్ మీడియాలో ప్రకటించారు. అబ్బాస్ ఏ రహ్మత్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రానికి గోవింద్ వసంత సంగీతం అందిస్తున్నారు. 2023 డిసెంబర్‌లో థియేటర్లలో సందడి చేయనుందని మేకర్స్ ప్రకటించారు. అయితే ప్రస్తుతం లోకేశ్ బ్యానర్‌లో వస్తున్న ఈ మూవీ ఈ కథతోనే వస్తుందా లేదా వేరే స్టోరీనా అని అభిమానులు ఎదురుచూస్తున్నారు.

## తెలుగు టైటాన్స్‌కు భారీ షాక్..




హైదరాబాద్,నవంబర్2( అక్షరం న్యూస్)

ప్రొ కబడ్డీ 2023 ప్రారంభానికి ముందు తెలుగు టైటాన్స్‌కు పెద్ద దెబ్బ తగిలింది. యువ రైడర్ వినయ్ రెధూ మొత్తం సీజన్‌కు దూరమయ్యాడు. అతని స్థానంలో వేలంలో అమ్ముడవ్వని సందీప్ ధుల్ ను భర్తీ చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా ద్వారా తెలుగు టైటాన్స్ ఈ విషయాన్ని ప్రకటించింది. 'వినయ్ రెడ్డు ప్రాక్టీస్ సమయంలో గాయం కారణంగా %ూఖూ% 10వ సీజన్‌కు దూరమయ్యాడు. అతను త్వరగా కోలుకుంటాడని మేం ఆశిస్తున్నాం. అతని స్థానంలో డిఫెండర్ సందీప్ ధుల్‌ని జట్టులోకి తీసుకుంటాం' అని ప్రకటించారు. ప్రొ కబడ్డీ 2023 కోసం వినయ్ రెధూని తెలుగు టైటాన్స్ కొనసాగించింది. పీకేఎల్ 9వ సీజన్‌లో 15 మ్యాచ్‌ల్లో 42 పాయింట్లు సాధించాడు. కాగా, ఈ సీజన్‌లో పవన్, వినయ్‌ల జోడీ మాయాజాలం చూస్తుందని భావించారు. అయితే, ప్రాక్టీస్‌లో మోకాలి గాయం కారణంగా వినయ్, తెలుగు టైటాన్స్‌కు ఎదురుదెబ్బ తగిలింది. అతని స్థానంలో జట్టులోకి వచ్చిన సందీప్ ధుల్ గత సీజన్‌లో దబాంగ్ ఢిల్లీ %ఖజ%లో భాగంగా ఉన్నాడు.

వైస్ కెప్టెన్‌గా కూడా ఉన్నాడు. అయితే, రాబోయే సీజన్ కోసం విడుదల అయ్యాడు. కానీ, వేలంలో ఏ జట్టు అతన్ని కొనుగోలు చేయలేదు. అతను అమ్ముడుపోకపోవడం చాలా ఆశ్చర్యం కలిగించింది. కానీ, ఇప్పుడు సందీప్ ధుల్‌కి ఖచ్చితంగా పెద్ద అవకాశం వచ్చింది. అతని రాక ఖచ్చితంగా తెలుగు టైటాన్స్ ఢిఫెన్స్‌ను బలోపేతం చేస్తుంది.ప్రొ కబడ్డీ 2023 వేలంలో పవన్ కుమార్ సెహ్రావత్‌ను రూ. 2.605 కోట్లకు తెలుగు టైటాన్స్ కొనుగోలు చేసింది. అతను ఈ లీగ్‌లో అత్యంత ఖరీదైన ఆటగాడిగా కూడా మారాడు. తెలుగు టైటాన్స్ కూడా అతనిని రాబోయే సీజన్‌కు కెప్టెన్‌గా చేసింది. టైటాన్స్ జట్టు ఇప్పటి వరకు ఛాంపియన్‌గా నిలవలేకపోయింది. గత కొన్ని సీజన్లలో ఆ జట్టు ప్లే-ఆఫ్‌కు కూడా అర్హత సాధించలేదు. ఈ మేరకు కెప్టెన్ పవన్‌పై పూర్తి విశ్వాసాన్ని వ్యక్తం చేస్తూ, హైఫ్లైయర్ తెలుగు టైటిల్ కరువును దూరం చేస్తుందని భావిస్తున్నారు. పవన్ కూడా టీమ్‌కి మెయిన్ రైడర్‌గా ఉండబోతున్నాడు. అతను బాగా రాణిస్తే ఖచ్చితంగా జట్టుకు మంచి అవకాశాలు పెరుగుతాయి.ప్రొ కబడ్డీ 2023లో పవన్‌తో పాటు రజనీష్, పర్వేష్ భైన్‌వాల్, సందీప్ ధుల్‌లపై కూడా తెలుగు టైటాన్స్ భారీ ఆశలు పెట్టుకుంది. డిసెంబర్ 2న గుజరాత్ జెయింట్స్‌పై తమ ప్రచారాన్ని ప్రారంభించనున్నారు.

## ఆస్ట్రేలియా గడ్డపై కూలీల అవతారమెత్తిన పాక్ ఆటగాళ్లు..

హైదరాబాద్,నవంబర్2(అక్షరం న్యూస్)

పాకిస్థాన్ క్రికెట్ లో అంతా బాగాలేదని మరోసారి రుజువైంది. ఆస్ట్రేలియాతో టెస్ట్ సిరీస్ కోసం కంగారూల గడ్డపై దిగిన పాకిస్థాన్ క్రికెట్ జట్టుకు తీవ్ర నిరాశే ఎదురైంది. పాకిస్థాన్ ఆటగాళ్లకు స్వాగతం పలికేందుకు ఎవరూ అక్కడికి రాలేదు. పాకిస్థాన్ ఎంబసీ అధికారులు కూడా హాజరు కాలేదు. పాకిస్థాన్ ఆటగాళ్లు తమ లగేజీని స్వయంగా ట్రక్కులో ఎక్కించుకుని హోటల్‌కు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీనికి సంబంధించిన వీడియో కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. పాకిస్థాన్ ఆటగాళ్లు లాహోర్ విమానాశ్రయం నుంచి బయలుదేరి సిడ్నీ విమానాశ్రయంలో దిగారు. పాక్ ఎంబసీ, క్రికెట్ ఆస్ట్రేలియా అధికారులు ఎవరూ ఇక్కడికి పాకిస్థానీ ఆటగాళ్లను స్వాగతించడానికి లేదా ఎస్కార్ట్ చేయడానికి రాలేదు. దీంతో జట్టు సభ్యులు తమ లగేజీని స్వయంగా తీసుకెళ్లాల్సి వచ్చింది. వైరల్ అవుతున్న వీడియోలో, పాకిస్తాన్ క్రికెటర్ మొహమ్మద్ రిజ్వాన్ తన సహచరుల కిట్ బ్యాగ్‌లను లోడ్ చేయడానికి ట్రక్కు లోపల నిలబడి ఉన్నట్లు చూడవచ్చు. బాబర్ ఆజం, షాహీన్ అఫ్రిదితో సహా ఆటగాళ్లు ట్రిక్‌లో లగేజీని ప్యాక్ చేస్తున్నారు. దీంతో పాక్ ఆటగాళ్ల బస, రాబోయే సిరీస్‌ల కోసం మొత్తం ఏర్పాట్ల గురించి ఊహాగానాలు ఎలా ఉండనున్నాయో తెలుస్తోందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. డిసెంబర్ 14 నుంచి పెర్త్‌లో తొలి మ్యాచ్‌తో పాకిస్థాన్-ఆస్ట్రేలియా టెస్టు సిరీస్ ప్రారంభం కానుంది. మూడో టెస్టు డిసెంబర్ 26 నుంచి 30 వరకు మెల్‌బోర్న్‌లో, జనవరి 3 నుంచి 7 వరకు సిడ్నీలో జరుగుతుంది. ఆస్ట్రేలియా గడ్డపై పాకిస్థాన్ ఇప్పటి వరకు టెస్టు సిరీస్ గెలవలేదు. అయితే, ఇప్పుడు కొత్త కెప్టెన్ షాన్ మసూద్ నేతృత్వంలో చరిత్ర సృష్టిస్తుందో లేదో చూడాలి. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఇటీవలే టెస్టు జట్టు కెప్టెన్‌గా 34 ఏళ్ల మసూద్‌ను నియమించింది. బాబర్ ఆజం అన్ని ఫార్మాట్ల కెప్టెన్సీ నుంచి తప్పుకున్నాడు. శ్రీలంకతో జరిగిన రెండు టెస్టుల్లోనూ విజయం సాధించిన పాకిస్థాన్ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023-25 ??పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది. తొమ్మిది జట్ల జాబితాలో భారత్ రెండో స్థానంలో, ఆస్ట్రేలియా మూడో స్థానంలో ఉన్నాయి.

# ఆస్ట్రేలియాను చిత్తుగా ఓడించిన భారత్

హైదరాబాద్,నవంబర్2( అక్షరం న్యూస్)

ఈ ఏడాది అన్ని ఫార్మాట్లలో టీమిండియా అద్భుత ప్రదర్శన చేసింది. %×జజ% ప్రపంచ కప్ 2023 ఫైనల్‌లో ఓటమితో పాటు, ఈ సంవత్సరం ఆస్ట్రేలియా పై టీమ్ ఇండియా పూర్తిగా ఆధిపత్యం చెలాయించింది. ప్రస్తుతం ఇరు జట్ల మధ్య 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్ జరుగుతోంది. ఈ సిరీస్‌లోనూ టీమిండియా 3-1 ఆధిక్యంలో నిలిచింది. ఈ సిరీస్‌లో నాలుగో మ్యాచ్‌లో విజయం సాధించడం ద్వారా టీమ్‌ఇండియా తన పేరు మీద భారీ రికార్డు సృష్టించే దిశగా దూసుకుపోతోంది. 2023లో మొత్తం మూడు ఫార్మాట్లలో ఆస్ట్రేలియాతో టీమిండియా ఇప్పటి వరకు 17 మ్యాచ్‌లు ఆడింది. ఇందులో 9 మ్యాచ్‌ల్లో భారత్ విజయం సాధించి, ఏడాది వ్యవధిలో ఆస్ట్రేలియా చేతిలో అత్యధిక మ్యాచ్‌లను ఓడించిన జట్టుగా రికార్డు సృష్టించింది. ఇంతకు ముందు 2013లో ఆస్ట్రేలియాపై టీమిండియా 8 సార్లు ఓడింది. అలాగే 2017లో ఆస్ట్రేలియాపై 7 మ్యాచ్‌లు గెలిచింది. ఈ ఏడాది భారత్, ఆస్ట్రేలియా మధ్య మొత్తం 5 టెస్టు మ్యాచ్‌లు జరిగాయి. ఇందులో భారత్ 2 టెస్టు మ్యాచ్‌లు గెలవగా, ఆస్ట్రేలియా కేవలం 2 మ్యాచ్‌ల్లో మాత్రమే విజయం సాధించింది. మిగతా 1 మ్యాచ్ డ్రా అయింది. వన్డేల గురించి చెప్పాలంటే, ఈ ఏడాది ఇరు జట్లు 8 వన్డేల్లో తలపడ్డాయి. విశేషమేమిటంటే ఇరు జట్లు చెరో 4 మ్యాచ్‌లు గెలిచాయి. కాగా, ఈ ఏడాది భారత్, ఆస్ట్రేలియా మధ్య 4 టీ20 మ్యాచ్‌లు జరిగాయి. ఇందులో టీం ఇండియా 3 మ్యాచ్‌లు గెలవగా, ఆస్ట్రేలియా 1 మ్యాచ్‌లో మాత్రమే గెలుపొందింది.

ఏడాదిలో ఆసీస్‌పై భారత్ విజయాలు..




2023లో 9 మ్యాచ్‌ల్లో విజయం (మరో మ్యాచ్ మిగిలి ఉంది)

2013లో 8 విజయాలు

2017లో 7 విజయాలు

1998లో 6 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది

2008లో 6 విజయాలు

2020లో 6 విజయాలు

రెండు జట్ల మధ్య సిరీస్‌లో ఐదో, చివరి మ్యాచ్ డిసెంబర్ 3న బెంగళూరులోని ఎం.చిన్నస్వామి స్టేడియంలో జరగనుంది. ఈ మ్యాచ్‌లో గెలిస్తే ఒక్క ఏడాదిలో ఆస్ట్రేలియాపై అత్యధిక టీ20 మ్యాచ్‌లు గెలిచిన జట్టుగా టీమిండియా తన సొంత రికార్డును సమం చేస్తుంది. ఇంతకు ముందు 2016లో ఆస్ట్రేలియాపై టీమ్ ఇండియా 4 టీ20 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది.

# ఐపీఎల్ వేలంలో 1166 మంది ప్లేయర్లు

హైదరాబాద్,నవంబర్2అక్షరం న్యూస్)

ప్రతి సంవత్సరంలాగే ఈ ఏడాది కూడా ప్రేక్షకులను అలరించేందుకు ఐపీఎల్ సీజన్ రెడీ అవుతుంది. అయితే, ఇప్పటికే ప్లేయర్ల ట్రేడింగ్?తో ఐపీఎల్ పండుగకు అంతా సిద్ధం అవ్వగా.. మరి కొద్ది రోజుల్లో మిని వేలం స్టార్ట్ కానుంది. డిసెంబర్ 19న దుబాయ్ లో ఈ మినీ వేలం జరగనుంది. సుమారు పది ఫ్రాంఛైజీలు ఈ మినీ వేలంలో పాల్గొననున్నాయి. 1166 మంది ఆటగాళ్లు తమ పేర్లను ఆ లిస్ట్?లో నమోదు చేసుకున్నారు. వారిలో 830 మంది భారతీయ క్రికెటర్లు ఉండగా.. 212 మంది క్యాప్డ్, 909 మంది అన్‌క్యాప్డ్ ప్లేయర్లు ఉన్నారు. ఇక, 30 మంది విదేశీ ప్లేయర్లు సైతం ఉండనున్నారు. అయితే, మరోవైపు ఈ లిస్ట్?లో మరింత మంది ఆటగాళ్లను చేర్చడంపై 10 ఫ్రాంచైజీలను




స్పందించాల్సిందిగా బీసీసీఐ కోరింది. ఇక, వన్డే వరల్డ్ కప్ లో పరుగుల వరద పారించిన ట్రావిస్ హెడ్, రచిన్ రవీంద్ర, మిచెల్ మార్ష్, ప్యాట్ కమిన్స్? ఈ వేలం కోసం తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఇక 77 మంది ఆటగాళ్ల కోసం ఫ్రాంచైజీలు ఈ సారి ఏకంగా 262.95 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేసే అవకాశం ఉంది.

ఇక, రచిన్ రవీంద్ర.. తన కనీస ధరను 50 లక్షల రూపాయలుగా నిర్ణయించగా.. దీని కన్నా 20 రెట్లు అధిక మొత్తానికి అతడు అమ్ముడుపోయే ఛాన్స్ ఉందని క్రీడా విశ్లేషకులు తెలియజేస్తున్నారు. అలాగే, ఆఫ్ఘనిస్థాన్ ప్లేయర్ అజ్మతుల్లా ఒమర్‌జాయ్ కు మంచి డిమాండ్ వచ్చే అవకాశం కనిపిస్తుంది. ఇక, ఆస్ట్రేలియా వరల్డ్ కప్ గెలవడంలో కీలక పాత్ర పోషించిన ప్యాట్ కమిన్స్, ట్రావిస్ హెడ్, మిచెల్ స్టార్క్‌లకు 2 కోట్ల రూపాయల కనీస ధరను నిర్ణయించారు. అయితే, గతంలో జరిగిన మినీ వేలంలో ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ సామ్ కరన్ రికార్డు స్థాయిలో ధర పలికాడు.. టీ20 వరల్డ్ కప్‌లో అలరించిన అతడ్ని పంజాబ్ కింగ్స్ ఏకంగా 18.50 కోట్ల రూపాయలకు సొంతం చేసుకుంది. ఐపీఎల్ చరిత్రలో ఒక ప్లేయర్‌కు అంత ధర పెట్టి కొనడం కూడా ఓ రికార్డే.

# టీ20 నాలుగో మ్యాచ్‌లో టీమిండియా సరికొత్త రికార్డు

హైదరాబాద్,నవంబర్2( అక్షరం న్యూస్)

రాయ్‌పూర్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన టీ20 నాలుగో మ్యాచ్‌లో టీమిండియా అద్భుత విజయాన్ని సొంతం చేసుకుంది. టీమిండియా ప్లేయర్లు సమష్టిగా రాణించడంతో.. ఆస్ట్రేలియాను 20 పరుగుల తేడాతో ఓడించింది యంగిస్థాన్. మరో మ్యాచ్ ఉండగానే.. 3-1 తేడాతో సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 174 పరుగులు చేసింది. జితేశ్ శర్మ 46, యశస్వీ జైస్వాల్ 37, రుతురాజ్ గైక్వాడ్ 32 పరుగులతో రాణించారు. అయితే.. తిలక్ వర్మ ప్లేస్‌లో టీమ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ కేవలం 8పరుగులు మాత్రమే చేసాడు. వన్డే ప్రపంచకప్ ఫైనల్లో చెత్త బ్యాటింగ్‌తో టీమిండియా ఓటమికి కారణమైన శ్రేయస్ అయ్యర్.. రెస్ట్ తర్వాత బరిలోకి దిగిన తొలి మ్యాచ్‌లోనూ తడబడ్డాడు. రింకూ సింగ్ చెలరేగి 29 బంతుల్లో 46 పరుగులు చేయడంతో.. టీమిండియా 174 పరుగులు చేసింది. 175 పరుగుల టార్గెట్‌తో బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియాకు అదిరిపోయే ఆరంభం దక్కింది. ట్రావిస్ హెడ్ 16 బంతుల్లోనే 31 పరుగులతో చెలరేగిపోయాడు. దీంతో.. 3 ఓవర్లలోనే 40 పరుగులు చేసింది. పరిస్థితి ముందే ఊహించిన టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్.. రవి బిష్ణోయ్‌ను రంగంలోకి దింపాడు.




సూర్యకుమార్ యాదవ్ ఆశించిన ఫలితాన్ని రాబట్టాడు. జోష్ ఫిలిప్పీ బిష్ణోయ్ క్లీన్ బౌల్డ్ చేశాడు. ఆ వెంటనే.. ట్రావిస్ హెడ్‌ను అక్షర్ పటేల్ క్యాచ్ ఔట్ చేశాడు. దాంతో పవర్ ప్లేలో ఆసీస్ 2 వికెట్లకు 52 పరుగులు చేసింది. ఆ వెంటనే ఆరోన్ హార్డ్డీ, బెన్ మెక్‌డెర్మోట్‌ను అక్షర్ పటేల్ క్లీన్ బౌల్డ్ చేసి కోలుకోలేని దెబ్బకొట్టాడు. టీమ్ డేవిడ్ ఆచితూచి ఆడే ప్రయత్నం చేసినా.. దీపక్ చాహర్ వరుస ఓవర్లలో అతనితో పాటు మాథ్యూ షార్ట్‌ను పెవిలియన్‌కు పంపించాడు. చివర్లో మాథ్యూ వేడ్ భారీ షాట్లతో విరుచుకుపడ్డా.. మరో ఎండ్‌నుంచి సపోర్ట్ లేకపోవడంతో.. ఆస్ట్రేలియా ఓడిపోయింది. తొలి రెండు టి20ల్లో నెగ్గిన భారత్.. మూడో టి20లో ఓడింది. రాయ్ పూర్ వేదికగా జరిగిన నాలుగో టి20లో భారత్ 20 పరుగుల తేడాతో విజయాన్ని సాధించింది. దీంతో.. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 3-1తో సొంతం చేసుకుంది టీమిండియా. ఈ విజయంతో పొట్టి క్రికెట్‌ఫార్మాట్‌లో టీమిండియా సరికొత్త రికార్డు సృష్టించింది.. టీ 20ల్లో అత్యధిక విజయాలు సాధించిన జట్టుగా నిలిచంది.. 213 మ్యాచ్‌లు ఆడి 136 విజయాలు సాధించడంతో.. టీ20ల్లో సత్తా చాటింది భారత జట్టు.. పొట్టి ఫార్మెట్‌లో ఇదే అత్యధికం.. ఇప్పటి వరకు ఈ రికార్డు పాకిస్థాన్ 226 మ్యాచ్‌ల్లో 135 విజయాలతో ఫస్ట్ ప్లేస్‌లో ఉండగా.. ఇప్పుడు పాక్‌ను రెండోస్థానానికి నెట్టి.. టాప్ స్పాట్‌కు దూసుకెళ్లింది భారత్%ొా% ఇక, కివీస్ 200 మ్యాచ్‌లలో 102 విక్టరీలు, ఆస్టేలియా 181 మ్యాచ్‌లలో 95 గెలుపులు, సౌతాఫ్రికా 171 మ్యాచ్‌లలో 95 విజయాలతో వరుసగా లిస్ట్‌లో ఉన్నాయి.. మరోవైపు సొంత గడ్డపై భారత్ వరుసగా 5 టీ20 సిరీస్‌లు గెలుచుకోవడం మరో విశేషం.

# సాగర్ జలవివాదాల పరిష్కారనికి చర్యలు

**6న ఇరు రాష్ట్రాల అధికారులతో జలశక్తిశాఖ చర్చలు**

న్యూఢిల్లీ,డిసెంబర్2 అక్షరం న్యూస్)

తెలుగు రాష్ట్రాలమధ్య నెలకొన్న నాగార్జున సాగర్ ప్రాజెక్టు జలాల వివాదాన్ని పరిష్కరించేందుకు కేంద్ర జల శక్తిశాఖ సిద్ధమైంది. ఇందులో భాగంగా డిసెంబర్ 6 న నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల నిర్వహణపై ఏపీ, తెలంగాణ రాష్ట్రాల సిఎస్ లు, ఇతర అధికారులతో కేంద్ర జల శక్తిశాఖ వీడియో కన్ఫరెన్స్ నిర్వహించనుంది. కృష్ణా జలాల పంపకంపై నెలకొన్న వివాదానికి పరిష్కారించడంతోపాటు.. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులను కృష్ణానది నీటి యాజమాన్య బోర్డు ద్వారా నిర్వహణ అంశాలపై చర్చించనుంది. ఈ అంశాలపై డిసెంబర్ 2వ తేదీ శనివారం ఉదయం కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ నేతృత్వంలో వీడియో కాన్ఫరెన్స్ జరిగింది. అయితే, ఈరోజు సమావేశానికి హాజరు కాలేనని.. 5వ తేదీకి సమావేశాన్ని మార్చాలని తెలంగాణ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కోరారు. దీంతో ఇరు రాష్ట్రాల అధికారులతో ఈనెల 6 వ తేదీన కేంద్ర జల శక్తిశాఖ వీడియో సమావేశం నిర్వహించనుంది.అప్పటివరకు సమస్య పరిష్కారం అయ్యే వరకూ ఇరు రాష్ట్రాలు పూర్తి సంయవనం పాటించాలని దేబశ్రీ ముఖర్జీ చెప్పారు. అలాగే, నీటి విడుదలకు సంబంధించి ఏపీ ఇచ్చిన ఇండెంటుపై ఈనెల 4వ తేదీ సోమవారం కృష్ణా నది యాజమాన్య బోర్డు సమావేశం కానుందని.. ఆ తర్వాత నీటి విడుదలపై నిర్ణయం తీసుకోవాలని దేబశ్రీ ముఖర్జీ, కేఆర్ఎంబి ఛైర్మన్ శివనందన్ ను ఆదేశించారు. అప్పటి వరకూ నాగార్జున సాగర్ కుడి కాలువ నుండి నీటి విడుదలను ఆపాలని కేంద్ర జలశాఖ కోరింది. ఈనెల 6 వ తేదీన అన్ని అంశాలపై చర్చించి వివాదం పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈవీడియో సమావేశంలో విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్. జవహర్ రెడ్డి పాల్గొన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు వద్ద నెలకొన్న పరిస్థితులను సిఎస్ వివరించారు. విభజన చట్టంలో పేర్కొన్న నిబంధనలకు విరుద్ధంగా తెలంగాణ వ్యవహరిస్తోందని ఆరోపించారు. రాష్ట్ర తాగునీటి అవసరాలకు నీరు విడుదలకు పలుమార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదని తెలిపారు. 6వ తేదీన జరిగే సమావేశంలో అన్ని అంశాలను ప్రస్తావిస్తామని ఏపీ సిఎస్ జవహర్ రెడ్డి చెప్పారు.

# శ్రీలీల ఇప్పుడు ఓ బిజీ స్టార్

- **ఆమె టైమ్ ఇస్తే చాలనకుంటున్నాం**
- **నటుడు నితిన్ సంచలన వ్యాఖ్యలు**

హైదరాబాద్,నవంబర్2(అక్షరం న్యూస్)

శ్రీలీల ఇప్పుడు టాలీవుడ్ లో ఒక సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది, దానికితోడు ఆమె వరస సినిమాలు ఒప్పుకుంటోంది. అందువలన ఆమె చాలా బిజీ అయిపోవటమే కాకుండా, ఒక సినిమాకి ఒకరోజు కాదు, కొన్ని గంటలు కేటాయిస్తే అదే పెద్ద విషయం అన్నట్టుగా అయిపొయింది. ఇదే విషయాన్నీ నటుడు నితిన్ కూడా చెపుతున్నాడు. నితిన్, శ్రీలీల జంటగా 'ఎక్స్‌ట్రా-ఆర్డినరీ మ్యాన్' సినిమా డిసెంబర్ 8న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. వక్కంతం వంశీదీనికి దర్శకుడు, నితిన్ తండ్రి సుధాకర్ రెడ్డి నిర్మాత. శ్రీలీలతో చేస్తున్నప్పుడు మీకు ఎంటువంటి ఛాలెంజ్ ఎదురైంది అని నితిన్ ని అడిగితే, అతని సమాధానం అందరికీ నవ్వు తెప్పించింది. ఆమె మా సినిమాకి ఎన్ని గంటలు కేటాయిస్తుంది, షూటింగ్ కి ఎప్పుడు వస్తుంది అనేదే పెద్ద ఛాలెంజ్ అని సమాధానం చెప్పాడు నితిన్. 'ఆమె డేట్స్ ఇస్తే చాలు అదే మాకు ఛాలెంజ్. ఒకవేళ డేట్స్ ఇచ్చినా ఎన్నిగంటలు ఇస్తుంది రెండు గంటలా, మూడు గంటలా, ఒకవేళ రెండు గంటలు మాత్రమే మా షూటింగ్ కి కేటాయిస్తుంది అని తెలిస్తే, ఆ రెండు గంటలకి సరిపడా ఎటువంటి సన్నివేశాలు రాసుకోవాలి, దానికి ఎలా ప్రిపేర్ అవ్వాలి అన్నదే మా ఛాలెంజ్,' అని నితిన్ సెటైరికల్ గా చెప్పాడు. ఆమె డాన్సులు చాలా బాగా చేసిందని, అందుకోసం తాను కూడా బాగా డాన్సులు చెయ్యాల్సి వచ్చిందని చెప్పాడు నితిన్. 'ఆమె డాన్సులకి నేను మ్యాచ్ అయ్యేట్టు చెయ్యాలి అంటే నేను కూడా కొంచెం ప్రిపేర్ అవ్వాలి కదా, లేదంటే ఏంటి నితిన్ డాన్సుల్లో వెనక పడ్డాడు అని




మీరే అంటారు, అందుకని ఆమె డాన్సులకి మ్యాచ్ అయ్యేట్టు నేను కూడా డాన్సులు చేసాను,' అని చెప్పారు నితిన్. మరి శ్రీలీల డేట్స్ అంత ఇబ్బందిగా వుండి, ఆమె దొరకడమే కష్టం అనుకున్నప్పుడు ఆమెనే మళ్ళీ నితిన్ తదుపరి సినిమాలో కూడా పెట్టుకున్నారు ఎందుకు? ఆ సినిమాలో ముందు రష్మిక అనుకున్నారు, కానీ ఆమె తేదీలు ఇవ్వడం కష్టం అయిందని, శ్రీలీలని పెట్టుకున్నారు, ఈమె కూడా చాలా బిజీ అయిపొయింది అంటున్నారు కదా, అన్నదానికి నితిన్ సమాధానం వింటే షాక్ అవుతారు. 'అప్పుడు మా 'ఎక్స్‌ట్రా-ఆర్డినరీ మ్యాన్' దర్శకుడుకి కూడా చెప్పాము, వినలేదు, అనుభవించాం, అలాగే నా రాబోయే సినిమా దర్శకుడు వెంకీ కి కూడా చెప్పాము, అతను కూడా వినిపించుకోలేదు, మేము అనుభవించిన బాధ అతను కూడా అనుభవిస్తే అప్పుడు తెలుస్తుంది,' అని నితిన్ సమాధాం ఇచ్చి, అందరినీ నవ్వించాడు.

# ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్ నుంచి ఒలే ఒలే పాపాయి'సాంగ్ విడుదల

హైదరాబాద్,నవంబర్2అక్షరం న్యూస్)

టాలీవుడ్ హీరో నితిన్ నటిస్తున్న తాజా చిత్రం 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్'యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈ మూవీలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోండగా.. సీనియర్ హీరో రాజశేఖర్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇక షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా డిసెంబరు 8న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో మేకర్స్ ప్రమోషన్స్ మొదలుపెట్టారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదల చేసిన టీజర్ ట్రైలర్‌లు అభిమానులను ఇంప్రెస్ చేస్తున్నాయి. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ మాస్ సాంగ్ వదిలారు.

ఈ మూవీ నుంచి 'ఒలే ఒలే పాపాయి' అంటూ సాగే మాస్ ప్రోమోను మేకర్స్ విడుదల చేశారు. ఈ పాటను రామ్ మిర్యాల, ప్రియ ఆలపించగా.. హ్యారిస్ జయరాజ్ సంగీతం అందించాడు. జానీ మాస్టర్ డ్యాన్స్ కొరియోగ్రఫీ చేశారు. ఇక ఈ పాటకు సంబంధించి ఫుల్ సాంగ్‌ను డిసెంబర్ 4న విడుదల చేయనున్నారు.




కామెడీ యాక్షన్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. యాంగ్రీ యంగ్ మ్యాన్ డాక్టర్ రాజశేఖర్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ చిత్రాన్ని నితిన్ హోం బ్యానర్ శ్రేష్ఠ్ మూవీస్‌పై సుధాకర్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ మూవీలో నితిన్ స్మగ్లర్‌గా కనిపించనున్నట్టు సమాచారం.

# కలెక్షన్లలో దూసుకుపోతున్న యానిమల్

హైదరాబాద్,నవంబర్2(అక్షరం న్యూస్)

రణ్‌బీర్ కపూర్ నటించిన యానిమల్ చిత్రం భారీ అంచనాల మధ్య శుక్రవారం విడుదలైంది. సినిమా నిడివి, వయొలెన్స్ ఎక్కువ ఉండడంతో ఓ వర్గం ప్రేక్షకుల నుంచి కాస్త మిశ్రమ స్పందన వచ్చినా కలెక్షన్ల పరంగా బాక్సాఫీస్ దగ్గర దుమ్మురులిపేస్తోంది. అడ్వాన్స్ బుకింగ్స్‌తోనే సత్తా చూపిన ఈ చిత్రం ఫస్ట్ డే కలెక్షన్లలోనూ సత్తా చాటింది. ఢిల్లీలో 1318 షోలు పడగా 79 శాతం ఆక్యుపెన్సీతో నడిచింది. ఢిల్లీలో 1040 షోలు, హైదరాబాద్‌లో 316 షోలు 82 శాతం ఆక్యుపెన్సీ, తమిళంలో 88 షోలు 30 శాతం ఆక్యుపెన్సీతో తొలిరోజు ముగిసింది. దేశవ్యాప్తంగా హిందీలో 54.78 కోట్లు, దక్షిణాదిలో రూ.9.05 కోట్లు వసూళ్లు రాబట్టగా మొత్తంగా చూస్తే తొలి రోజు ఈ చిత్రం 63.80 కోట్లు వసూళ్లు రాబట్టినట్లు బాలీవుడ్ ఎనలిస్ట్ తరణ్ ఆదర్శ్ ట్వీట్ చేశారు. 'సెలవు రోజులు కాదు, ఫ్రాంఛైజ్ సినిమా కాదు, భారీ కామియో ఆర్టిస్ట్‌లు లేరు, అడల్ట్ సర్టిఫికెట్ చిత్రం, మూడు గంటలకుపైగా నిడివి, మరో సినిమాతో పోటీ అయినా మొదట రోజు కలెక్షన్లు అదరగొట్టింది. రణ్‌బీర్‌కి భారీ ఓపెనింగ్స్ చిత్రమిది' అని తరణ్ ఆదర్శ్ ట్వీట్‌లో పేర్కొన్నారు.ఈ ఏడాది విడుదలైన భారీ చిత్రాల్లో ఫస్ట్ డే కలెక్షన్ల పరంగా టాప్ 5 చిత్రాలు తీసుకుంటే షారుక్‌ఖాన్ జవాన్ 65.50 కోట్లు, పఠాన్ రూ.57 కోట్లు, యానిమల్ 54.75 కోట్లు, కేజీఎఫ్ 53.95 కోట్లు, వార్ 51.30 కోట్లు వసూళ్లు రాబట్టాయి. తాజాగా విడుదల యానిమల్ చిత్రం మూడో స్థానంలో ఉంది.




# అంతిమ విజయం బిఆర్ఎస్‌దే

**కెసిఆర్ హ్యాట్రిక్ సిఎం: దాసోజు**

హైదరాబాద్,నవంబర్2( అక్షరం న్యూస్)

తెలంగాణలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ధీమా వ్యక్తం చేశారు. మళ్లీ గెలుపు బిఆర్ఎస్‌దేనని, కెసిఆర్ సిఎం కాబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ముమ్మాటికీ 70 సీట్లకు పైగా బీఆర్ఎస్ యే గెలుస్తుందని.. మూడోవ సారి కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. తెలంగాణ ప్రజలతో కేసీఆర్ ది పేగు బంధమని చెప్పుకొచ్చారు. ఎగ్జిట్ పోల్‌కు ఎగ్జాక్ట్ పోల్స్‌కు మధ్య చాల తేడా ఉంటుందన్నారు. కేసీఆర్ ప్రజల గుండెల్లో ఉన్నారన్నారు. కాంగ్రెస్ నేతలు లేఖి తనం చూపిస్తున్నారని విమర్శించారు. చిల్లర ప్రచారం చేస్తున్నారన్నారు. అధికారం లేకుండానే ఇంత లేఖి తనం చూపిస్తున్నారన్నారు. సంప్రదాయాలు తెలియకుండా క్యాబినెట్ మీటింగ్ గురించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కర్ణాటక నేతలకు తెలంగాణలో ఏం పని అని ప్రశ్నించారు. కర్ణాటక నేతలు గద్దల్లాగా వచ్చి పడుతున్నారని దాసోజు శ్రవణ్ విమర్శలు గుప్పించారు.

# విరిగిపడ్డ బారీ వృక్షం

**విద్యార్థులకు తప్పిన ముప్ప**

సంగారెడ్డి,నవంబర్2అక్షరం న్యూస్)

జిల్లాలోని పుల్కల్‌లో విద్యార్థులకు తృటిలో పెను ప్రమాదం తప్పింది. పుల్కల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో అకస్మాత్తుగా విద్యుత్తు వైర్లపై భారీ వృక్షం విరిగిపడింది. ఉపాధ్యాయులు,విద్యార్థులు వెంటనే అప్రమత్తమవడంతో పెను ప్రమాదం తప్పింది. వెంటనే స్థానికులు అక్కడకు చేరుకుని పాఠశాల బిల్డింగ్‌పై విరిగిపడిన చెట్టు కొమ్మలను తొలగించే పనిలో పడ్డారు.

# అదృశ్యమైన భారీతీయ విద్యార్థి మృతి

**థేమ్స్ నదిలో శవమై తేలినట్లు గుర్తింపు**

లండన్,నవంబర్2( అక్షరం న్యూస్)

గత నెలలో బ్రిటన్‌లో అదృశ్యమైన భారతీయ విద్యార్థి కథ విషాదాంతమైంది. 23 ఏళ్ల మిత్ కుమార్ పటేల్ లండన్ నది లో శవమై తేలాడు. మృతదేహాన్ని అధికారులు నది నుంచి స్వాధీనం చేసుకున్నారు. ఉన్నత చదువుల కోసం మిత్‌కుమార్ సెప్టెంబర్‌లో యూకే వెళ్లాడు. నవంబర్ 20వ తేదీ నుంచి షెఫీల్డ్ హాలమ్ వర్సిటీలో డిగ్రీ కోర్సు ప్రారంభించాల్సి ఉంది. అమెజాన్‌లో పార్ట్‌టైమ్ జాబ్ కూడా సంపాదించాడు. అయితే, నవంబర్ 17న డైలీ వాక్‌కు అని వెళ్లిన మిత్ కుమార్ తిరిగి ఇంటికి రాలేదు. బంధువుల ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి విద్యార్థి కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో నవంబర్ 21వ తేదీన తూర్పు లండన్‌లోని కానరీ వార్ఫ్ ప్రాంతానికి సమీపంలోని థేమ్స్ నదిలో అతడి మృతదేహాన్ని మెట్రోపాలిటన్ పోలీసులు గుర్తించారు. అతడి మరణానికి గల కారణాలపై విచారణ చేస్తున్నారు. ఈ మేరకు సమాచారాన్ని పోలీసులు వెల్లడించారు. మిత్ కుమార్ ఈ ఏడాది సెప్టెంబర్‌లో ఉన్నత చదువుల కోసం లండన్‌కి వెళ్లాడు. రెండు నెలల అనంతరం నవంబర్ 17వ తేదీన మిత్‌కుమార్ అదృశ్యమయ్యాడు. దీంతో బంధువుల ఫిర్యాదుమేరకు అతనిపై మిస్సింగ్ కేసు నమోదైంది. ఆ తర్వాత నాలుగురోజులకు నవంబర్ 21వ తేదీన తూర్పు లండన్‌లోని కానరీ వార్ఫ్ ప్రాంతానికి సమీపంలో థేమ్స్ నదిలో పోలీసులు అతని మృతదేహాన్ని గుర్తించారు. అతని మృతదేహాన్ని మెట్రోపాలిటన్ పోలీసులు బయటకు తీశారు. అయితే మిత్‌కుమార్ మృతికి సంబంధించి ఎలాంటి అనుమానాలు లేవని మెట్రోపాలిటన్ పోలీసులు తెలిపారు. కాగా, మిత్‌కుమార్ వ్యవసాయ కుటుంబానికి చెందినవాడు. అతని తల్లిదండ్రులకు ఆర్థిక సాయం చేసేందుకు గో ఫండ్ మీ అనే ఆన్‌లైన్ ఫండ్ రైజర్ ద్వారా నిధులను సేకరణ ప్రారంభించినట్లు తన బంధువు పార్థ్‌పటేల్ తెలిపాడు. ఒక్క వారం వ్యవధిలోనే 4,500కి పైగా పౌండ్లు వచ్చాయని పటేల్ అన్నారు. 'ఉన్నత చదువుల కోసం మిత్‌కుమార్ సెప్టెంబర్‌లో లండన్‌కి వచ్చాడు. షెఫీల్డ్ హాలం విశ్వవిద్యాలయంలో డిగ్రీ కోర్సు చదవడానికి ఇక్కడికి వచ్చాడు. ఇక్కడ అమెజాన్‌లో అతనికి పార్ట్‌టైం జాబ్ కూడా వచ్చింది. నవంబర్ 17వ తేదీ డైలీ వాక్‌కి వెళ్లిన మిత్.. మళ్లీ తిరిగి ఇంటికి వెళ్లలేదు. మాకు అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశాం. ఇంతలోనే చనిపోవడం బాధకు గురిచేస్తుంది. సేకరించిన డబ్బుల్ని అతని కుటుంబానికి అందజేస్తాం. మృతదేహాన్ని భారత్‌కి పంపిస్తాం.' అని పార్థ్‌పటేల్ అన్నారు.

# భద్రాద్రిలో 2న వైకుంఠ ఏకాదశి

భద్రాచలం,డిసెంబర్2అక్షరం న్యూస్)

భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 23న వైకుంఠ ఏకాదశి (ముక్కోటి) ఉత్సవాలు జరుగనున్నాయి. ఇందుకోసం భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు.. ఏటా ఉత్సవాలకు ప్రజలు భారీగా తరలివస్తారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఉత్తరద్వారంలో స్వామి దర్శనానికి హాజరయ్యే భక్తుల కోసం దేవస్థానం ఉత్తర ద్వార దర్శన టికెట్ల విక్రయాలు ప్రారంభించినా.. వాటి కొనుగోళ్లు ఇంకా జోరందుకోలేదు. ఆన్‌లైన్‌లో 2,350టికెట్లు అందుబాటులో ఉంచగా ఇప్పటి వరకు 656 టికెట్లు మాత్రమే భక్తులు కొన్నారు. ఇంకా 1,694 టికెట్లు అందుబాటులో ఉన్నాయి. రూ.2వేలు విలువైన వీఐపీ సెక్టారు టికెట్లు 700 అందుబాటులో ఉంచగా 203 టికెట్లు అమ్ముడవగా ఇంకా 497 టికెట్లు ఉన్నాయి. రూ.వెయ్యి విలువగల సెక్టార్ ఏ టికెట్లు 300 అందుబాటులో ఉంచగా వాటిలో 114 టికెట్లను భక్తులు కొనుక్కోగా మరో 186 అందుబాటులో ఉన్నాయి. రూ.500 విలువ గల సెక్టారు బీ, సీ, డీ, టికెట్లు రూ.500చొప్పున మూడు సెక్టార్లలో 1500 అందుబాటులో ఉంచగా ఇప్పటి వరకు 226 టికెట్లు అమ్ముడయ్యాయి. ముఖ్యంగా సెక్టారు సీలో వంద టికెట్లను అందుబాటులో ఉంచగా అన్ని టికెట్లను భక్తులు ముందుగానే కొనుగోలు చేయడం విశేషం.

# సిల్క్ స్మిత జీవితంపై మరో సినిమా

**ది అన్‌టోల్డ్ స్టోరీ పేరుతో తాజాగా చిత్రనిర్మాణం**

హైదరాబాద్,నవంబర్2(అక్షరం న్యూస్)

గ్లామర్ డాల్‌గా వెండితెరపై ఓ వెలుగు వెలిగారు సిల్క్‌స్మిత అలనాటి స్టార్ హీరోలతో ఎన్నో ఐటెమ్ సాంగ్స్‌లో నటించారు. పలు చిత్రాల్లో కీలక పాత్రలు పోషించారు. వృత్తిపరంగానూ, వైవాహిక జీవితంలోనూ చేదు సంఘటనలు ఎదుర్కొన్న ఆమె 1996 సెప్టెంబర్ 23న ఆత్మహత్య చేసుకున్నారు. జీవితంలో ఎన్ని సవాళ్లను ఎదుర్కొన్నారు. చివరకు వాటిని తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆమె జీవితం ఆధారంగా బాలీవుడ్‌లో 'డర్టీ పిక్చర్' తెరకెక్కింది. సిల్క్‌స్మితగా విద్యాబాలన్ నటించారు. ఇప్పుడు మరోసారి సిల్క్ జీవిత కథ తెరపై కనిపించనుంది. చంద్రికా రవి ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. జయరామ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. 'సిల్క్ స్మిత.. ది అన్‌టోల్డ్ స్టోరీ' పేరుతో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. శనివారం సిల్క్ స్మిత జయంతిని పురస్కరించుకుని చిత్రబృందం తాజాగా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది.





# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన అధికారులు

**వరి ధాన్యం కొనుగోలు గోల్ మాల్ అక్షరం దినపత్రికలో కథనంపై స్పందించిన జిల్లా అధికారులు**

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) డిసెంబర్ 2 : మండలంలోని కుసుంబాయి తండా లో పిఎసిఎస్ కంచనపల్లి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు సెంటర్లో తూకంలో గోల్ మాల్ చేస్తున్న వ్యవహారంపై అక్షరందినపత్రికలో వచ్చిన వార్తా కథనని కి స్పందించిన జిల్లా వ్యవసాయ సహకార సంస్థ అధికారి శంకర్ నాయక్, జిల్లా సివిల్ సప్లై అధికారి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి కుసుంబాయి తండాలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ నిర్వహించారు.అందులో భాగంగా రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుకు వచ్చిన వరి ధాన్యాన్ని నిర్వాహకులు ఎలక్ట్రానిక్ కాంటా సహాయంతో 41కేజీ లుగా తూకం వేసిన ధాన్యం బస్తాలను, అధికారులు రైతుల సమక్షంలో మరొక ఎలక్ట్రానిక్ కాంటా ద్వారా తూకం వేయగా 45కేజీ లుగా చూపిస్తుండడంతో రైతులు బస్తాకు 4కేజీ ల చొప్పున మోస పోతునట్టు అధికారులు గుర్తించారు.దీనిపై సెంటర్ నిర్వా హకులు కొనుగోలు కేంద్రంలో తూకంలో చేస్తున్న మోసాన్ని సంబంధిత పై అధికారులకు తెలియజేసి వారి నివేదిక ఆధారంగా రెండు రోజుల్లో సెంటర్ నిర్వాహకులపై చర్యలు తీసుకొనున్నట్లు అధికారులు రైతులకు తెలిపారు.దీనిపై కుసుంబాయి తండా రైతులు రఘునాథపల్లి పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన నిర్వహిం చారు.అనంతరం రైతులను తూకం పేరుతో బస్తాకు 4 కేజీల చొప్పున మోసం చేస్తూ లక్షల రూపాయలు సొమ్ము చేసుకుం టున్న కుసుంబాయి తండా సెంటర్ నిర్వాహకుడు, పిఎసిఎస్ కంచనపల్లి వైస్ చైర్మన్ మూడు ధర్మ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసారు. ఫిర్యాదు చేసిన వారిలో రైతులు కొర్ర బిచ్చ, బుర్ర బాలు,, గుగులోతు మల్లు,పెండ్లి సుధాకర్, ధరావత్ రమేష్,కొర్ర శంకర్, భూక్య బీమా,గూగులోతు శ్రీను, బండ్ల కైలాసం, పెంతల మహేందర్, భూక్య హుస్సేన్, పెండ్లి కరుణాకర్, మూడ్ తిరుపతి, భూక్య బాలు, గుగులోతు ఈర్య,కొర్ర మోహన్ తదితరులు ఉన్నారు.



# ఉత్తమ సేవలకు ప్రశంస పత్రం

కరీంనగర్, తిమ్మాపూర్ నవంబర్ 02 (అక్షరం న్యూస్)

అసెంబ్లీ ఎన్నికల విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ గుంటి రాజ మొగిలి కి ఉత్తమ పురస్కారం లభించింది. కరీంనగర్ కమిషనరేట్ లో సీపీ అభిషేక్ మహంతి చేతుల మీదుగా స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ గుంటి రాజ మొగిలి ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. అంతర్గతంగా జరుగుతున్న కార్యకలాపాలను అసాంఘిక కార్యకలాపాలు గుర్తించి ముందుగానే పోలీస్ శాఖకు సమాచారం అందించడంలో చురుకుగా విధులు నిర్వహించినందుకు ఉత్తమ సేవ ప్రశంస పత్రం వర్తించింది.ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ గుంటి రాజ మొగిలి మాట్లాడుతూ సేవలను గుర్తించి ప్రశంస పత్రాన్ని అందించిన ఉన్నత అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రశంసా పత్రం అందుకున్న రాజలింగం ను సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది అభినందించారు.

# నేడు ఎన్నికల కౌంటింగ్

- **గద్వాల నియోజకవర్గంలో 16 టేబుల్స్ 14 రౌండ్లు**
- **అలంపూర్ నియోజకవర్గంలో 16 టేబుల్స్ 21 రౌండ్లు**

గద్వాల్ జిల్లా/అయిజ మండలం/డిసెంబర్02/అక్షరం న్యూస్:-మండల పరిధిలోనేడు ఎన్నికల కౌంటింగ్ గద్వాల నియోజకవర్గంలో 16 టేబుల్స్ 14 రౌండ్లు అలంపూర్ నియోజకవర్గంలో 16 టేబుల్స్ 21 రౌండ్లు. అనంతరం సాదారణ ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా గోనుపాడు పాలిటెక్నిక్ కళాశాల నందు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పరిశీలించి పలు సూచనలు చేసారు. శనివారం సాయంత్రం జిల్లా ఎస్పి రితిరాజ్ ఆలంపూర్ కౌంటింగ్ పరిశీలకులు అనురాధ ఆర్ఓ లతో కలిసి పరిశీలించారు. సిసి కెమెరా ల ద్వార అనుక్షణం పర్యవేక్షణ ఉండాలని, కౌంటింగ్ ప్రక్రియ గద్వాల్ నియోజక వర్గం లో 303 పోలింగ్ పోలింగ్ కేంద్రాలు 14 టేబుల్స్, 2 పోస్టల్ బ్యాలట్ టేబుల్స్ తో దాదాపు 22 రౌండ్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిదంగా ఆలంపూర్ నియోజకవర్గం 293 పోలింగ్ కేంద్రాలు 14 టేబుల్స్, పోస్టల్ బ్యాలట్ 2 టేబుల్స్ 21 రౌండ్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

కౌంటింగ్ కేంద్రం లో ఓట్ల లెక్కింపు విదులు నిర్వర్తించే అధికారులు, సిబంది రాకపోకలకు అబ్యార్థులు ఏజెంట్ల రాకపోకలకు కోసం వేర్వేరు మార్గాలలో ఏర్పాటు చేసిన బారి కెడ్ల ను పరిశీలించారు. త్రాగునీరు, విద్యుత్, సరపరా, కౌంటింగ్ టేబుల్స్ ఇతర అన్ని ఏర్పాట్లను పరిశీలిస్తూ అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ తో పాటు రిటర్నింగ్ అధికారులు అపుర్వ్ చౌహాన్,ఆర్ డి ఓ చంద్ర కళ, రెవెన్యు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్ సిబంది తదితరులు ఉన్నారు.

# ఎన్నికల కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు

- **నేడు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు జిల్లా ఎస్పీ రితిరాజ్**



గద్వాల్ జిల్లా/అయిజ మండలం/డిసెంబర్02/అక్షరం న్యూస్:-మండల పరిధిలోఎన్నికల కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు నేడు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు జిల్లా ఎస్పీ రితిరాజ్. నేడు శాసనసభ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మూడంచెల భద్రత నిర్వహిస్తున్నామని, సభలు, సమావేశాలు, విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. శాసన సభ ఎన్నికల కౌంటింగ్ సంధర్భంగా ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు మరియు జిల్లా ప్రజలు ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా గైడ్లైన్స్ (క్రింది సూచనలు) పాటించి జిల్లా పోలీస్ వారికి సహకరించాలని జిల్లా ఎస్పీ తెలిపారు. పోలీస్ వారి సూచనలు ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు రేపు గద్వాల్ , ఆలంపూర్ నియోజకవర్గాల శాసన సభ ఎన్నికల కౌంటింగ్ జరిగే గోనుపాడు పాలిటెక్నిక్ కళాశాల అవరణం లో, పరిసర ప్రాంతంలో ప్రజలు ఎవరు కూడా గుమికూడి ఉండరాదు. ఆ ప్రాంతం లో 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. గెలుపొందిన అభ్యర్థులను ఆర్ఓ లు ప్రకటించిన తరువాత ధృవీకరణ పత్రం అందుకునేందుకు అభ్యర్థి తో పాటు ఇద్దరికి మించి లోపలికి వెళ్లారాదు. అభ్యర్థుల విజయాలకు సంబందించి ఎవరి కూడ ర్యాలీలు, ఊరేగింపులు చేయరాదు. అభ్యర్థుల ప్రకటనల అనంతరం ఆయా పార్టీల కార్యకర్తలు, ప్రజలు ఎవరు కుడా ఉద్రేకాలకు లోనై ఇతరుల మీదకు వెళ్లి గొడవలు సృష్టించిన, ఇతరులను బయ భ్రాంతులకు గురి చేసిన, ఆస్తులను ధ్వంసం చేసిన, ఓడిన అభ్యర్థులను కించపరిచేలా మాట్లాడినా, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన అట్టి వారిని గుర్తించి క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగు తుంది. కావున ఎలక్షన్స్ కమీషన్ ఆఫ్ ఇండియా సూచించినా గైడ్లైన్స్ ను ప్రజలు పాటించి పోలీస్ వారికి సహకరించాలని జిల్లా ఎస్పీ జిల్లా ప్రజలకు సూచించారు.

# ఎన్టిపిసి వెంకటేశ్వర స్వామి ఆలయంలో మహా సుదర్శన యాగం





జ్యోతి నగర్ డిసెంబర్ 2 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

కార్తీక మాసం , శనివారం ఎన్. టీ . పీ.సి వైకుంఠపురం లో వేంచేసి ఉన్నటువంటి శ్రీ భు నీలా అలి మేలు మంగ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సన్నిధి లో ఆండాళ్ అమ్మ వారికి నూతన రజిత(వెండి) చీర అలంకరణ సందర్భంగా శ్రీ మహా సుదర్శన యాగం నిర్వహించారు. అమ్మ వారికి చీర అలంకరణ చేసి అష్టోత్తరం,మంగళ శాసనం అనంతరం విచ్చేసిన అశేష భగవద్ బంధువులకు యజ్ఞాచార్యులు శ్రీ మాన్ శ్రీ పీసపాటి మధుసూదన చార్యులు, రాఘవేంద్ర చార్యులు కృష్ణమా చార్యులు, రవి కుమారా చార్యులు, శేషాద్రి చార్యులు హస్తముల చే శేష వస్త్రాలు,మహాధాశీర్వచనం జరుగగా తదనంతరం ఆలయ అర్చకులు వానమామలై రామ చార్యులు, భరద్వాజ్ , శ్రవణ్ కుమారా చార్యులు, అభిరామా చార్యులు తీర్థ ప్రసాద వితరణ అందించారు. ఇట్టి మహొత్సవం లో శ్రీ వికసతరింగిని సభ్యులు,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎలాంటి విజయోత్సవ సభలకు మరియు ర్యాలీలకు అనుమతి లేదు...

**ఖమ్మం రూరల్ ఏసిపి**

ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / డిసెంబర్ 2/ అక్షరం న్యూస్ :/

తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు రూరల్ ఎసిపి బసవరెడ్డి తెలిపారు. అదేవిధంగా

ఈనెల 5వ తారీఖు వరకు 144 సెక్షన్ అమల్లో ఉన్నందున అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే ఏ పార్టీ అభ్యర్థి గెలిచిన గెలిచిన అభ్యర్థి సంబంధించిన పార్టీ నాయకులు కార్యకర్తలు ఎటువంటి విజయోత్సవ ర్యాలీలు డీజీలు పెట్టి బైక్ ర్యాలీ చేయడం రోడ్డుపై బాణ సంచ కాల్చడం మరియు ప్రజలు ఒకే చోట గుమిగుడి ఉండడం చట్టం నిత్య నేరం అని తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా ఎన్నికల కొడ్ ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని అన్నారు.

# నేషనల్ లెవెల్ అసెస్మెంట్ కు ఎంపికైన జిల్లాలోని 10 హెల్త్ వెల్నెస్ సెంటర్లు

- **చికిత్స సేవలు, మరియు ఆసుపత్రి మేనేజ్మెంట్ పై శిక్షణనిచ్చిన డిఎం.హెచ్.ఓ :జె.వి.ఎల్ శిరీష**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్.02/ అక్షరం,టౌన్ బీ నేషనల్ లెవెల్ అసెస్మెంట్ కార్యక్రమంలో భాగంగా హెల్త్ సెంటర్స్ అధికారులకు చికిత్స సేవలు, మరియు ఆసుపత్రి మేనేజ్మెంట్ పై శిక్షణనిచ్చిన జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జె.వి.ఎల్ శిరీష . నేషనల్ లెవెల్ అసెస్మెంట్ శిక్షణ లో జిల్లాలో 10 హెల్త్ వెల్నెస్ సెంటర్లను ఎంపిక చేయడం జరిగినదని, హెల్త్ వెల్నెస్ సెంటర్స్ సేవలు ఏ విధంగా ఇవ్వాలి ,రికార్డులు నిర్వహణ అదేవిధంగా రోగులకు ఇచ్చే చికిత్స సేవలు, మరియు ఆసుపత్రి మేనేజ్మెంట్ మొదలగు అంశాలపై శిక్షణను ఇవ్వడం జరిగినది .ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి.స్పందన, డాక్టర్ బి. సుందర్, క్వాలిటీ మేనేజర్ శృతి, హెల్త్ వెల్నెస్ సెంటర్ ఎంఎల్ హెచ్ పి లు పాల్గొన్నారు.

# వేణుకు జాతీయ సేవ పురస్కారం

ఓదెల/ పెద్దపల్లి డిసెంబర్ 02(అక్షరం న్యూస్)



ఓదెలలో గ్రామానికి చెందిన డాక్టర్ కొంద్ర వేణు సదా ఆశయ ఫౌండేషన్ సంస్థ ద్వారా అవయవ శరీర నేత్ర దానాలతో పాటు అనేక సామాజిక సేవలను చేస్తున్నారు వీరి సేవలను గుర్తించి తెలుగు వెలుగు సాహితి వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ డాక్టర్ వేణుకు సామాజిక సేవ రంగంలో జాతీయ సేవ పురస్కారానికి ఎంపిక చేశారు ఈ పురస్కార అవార్డు డిసెంబర్ 10న భరోసా భవన్ విజయవాడలో అందజేస్తామని సంస్థ వ్యవస్థాపక చైర్మన్ పోలోజు రాజ్ కుమార్ జాతీయ కన్వీనర్ డాక్టర్ రంగిశెట్టి రమేష్ డాక్టర్ వనభోజు మోహన్ రావు తెలియజేశారు రమేష్ రామకృష్ణ రాజిరెడ్డి చంద్రమౌళి రాజమౌళి వాసు పృధ్వీరాజ్ మల్లేష్ వెంకటేశ్వర్లు డాక్టర్ వెంకటేశ్వర్లు సంతోష్ అనిల్ అభినందనలు తెలియజేశారు

## విజయ రమణాను కలిసిన ఓదెల కాంగ్రెస్ నాయకులు



ఓదెల/ పెద్దపల్లి డిసెంబర్ 02

(అక్షరం న్యూస్) శనివారం టిపిసిసి ఉపాధ్యక్షుడు పెద్దపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతకుంట విజయ రమణారావును తన స్వగృహం శివ పల్లి గ్రామంలో కలిసి శు భాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా 30వ తేదీన జరిగిన ఎన్నికల పనితీరు మండలంలో కాంగ్రెస్ పార్టీకి మంచి మెజార్టీ వస్తుందని తప్పకుండా విజయరామరావు భారీ మెజార్టీతో గెలవబోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బోడ కుంటి శంకర్ మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి సర్వర్ వార్డు సభ్యులు క్యాతం వెంకటేశ్వర్లు గొర్ల శ్రీనివాస్%% తొ పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# కౌంటింగ్ సెంటర్ వద్ద విధులు నిర్వర్తించే అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ డా.వినీత్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ అక్షరం న్యూస్/ డిసెంబర్ 2: ఎన్నికల కౌంటింగ్ విధులు నిర్వర్తించే పోలీస్ అధికారులు మరియు సిబ్బంది ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సమావేశం ఏర్పాటు చేసి ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ సూచనలు చేశారు.ఎవరైనా వ్యక్తులు కౌంటింగ్ సెంటర్ వద్దకు మద్యం సేవించి వస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు,నాయకులు,వివిధ పార్టీల కార్యకర్తలు పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

## మండలంలో 144 సెక్షన్ అమలు ..ఎస్పై మహేష్

రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/డిసెంబర్ 2 (అక్షరం న్యూస్) అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం ఓట్ల లెక్కింపు ఉన్నందున.ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు మండలమంతా 144 సెక్షన్ విధించబడినందును ఎలాంటి ర్యాలీలు,డీజే లు,బాంబులు పేల్చడం గాని,నలుగురు కంటే ఎక్కువమంది గుమ్మికుడడం.లాంటివి నిషేదించబడినది.24 గంటల తర్వాత పర్మిషన్ తీసుకొని సంబరాలు చేసుకోవచ్చనీ ఎస్పై మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ముంచుకొస్తున్న 'మిచాంగ్'

అమరావతి,డిసెంబర్2(అక్షరం న్యూస్)

'మిచాంగ్' తుఫాను డిసెంబర్ 4 సాయంత్రం చెన్నై- మచిలీపట్నం మధ్య దక్షిణ ఆంధ్రప్రదేశ్‌ను ఆనుకుని ఉన్న ఉత్తర తమిళనాడు వద్ద తీరాన్ని దాటుతుందని భారత వాతావరణ శాఖ (ఐఎమ్‌డీ) అంచనా వేసింది. తుఫాను కారణంగా తిరువళ్లూరులో భారీ వర్షాలు కురుస్తాయని చెన్నై వాతావరణ శాఖ తెలిపింది. ఈ ఉదయం (శనివారం) అల్పపీడనంగా కేంద్రీకృతమై చెన్నైకి ఆగ్నేయ నుంచి 790 కి.మీ దూరంలో ఉంది. తాజాగా వాయువ్య దిశలో కదిలే అవకాశం ఉందని.. ఇది రేపటి తీవ్ర అల్పపీడనంగా మారి తుఫానుగా తీవ్రమవుతుంది. డిసెంబర్ 4 నాటికి చెన్నై, మచిలీపట్నం మధ్య దాటుతుందని వాతావరణ అధికారులు భావిస్తున్నారు. దీనిపై ప్రభావంతో ఉత్తర తమిళనాడులో వచ్చే నాలుగు రోజులు, ప్రధాన ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. డెల్టా జిల్లాల్లో డిసెంబర్ 1, 2 తేదీల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, డిసెంబర్ 3న తిరువళ్లూరు నుంచి మైలదుత్తురై ఉత్తర కోస్తా జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని, పక్కనే ఉన్న వేలూరు, తిరువణ్ణామలై, కళ్లకురిచ్చి, పెరంబూర్, తంజావూరు, తిరువారూర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. డిసెంబర్ 4న తిరువళ్లూరులో అతి భారీ వర్షాలు కురుస్తాయని, చెన్నై, కాంచీపురం, రాణిపేట్, వెల్లూరు, తిరుపత్తూరు, తిరువణ్ణామలై, చెంగల్‌పట్టులో భారీ నుంచి అతి భారీ వర్షాలు... విలుపురం, కళ్లకురిచిలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

## తాగునీటి అవసరాల కోసం నీటిని వెంటనే విడుదల చేయాలి

**ఏపి జలవనరుల శాఖ ఇంజనీర్ ఛీఫ్ విజ్ఞప్తి**

అమరావతి,డిసెంబర్2((అక్షరం న్యూస్)

ఏపీలోని పల్నాడు, గుంటూరు, ప్రకాశం జిల్లాలో తాగునీటి అవసరాల కోసం వెంటనే నీటిని విడుదల చేయాలని ఏపీ జలవనరుల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ నారాయణ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేఆర్ఎమ్‌బీ చైర్మన్‌కు ఏపీ జలవనరులశాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ నారాయణ రెడ్డి లేఖ రాశారు. ఎల్నినో ప్రభావంతో వర్షాభావం కారణంగా సాగు, తాగు నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నామని పేర్కొంటూ లేఖ రాశారు. సాగర్, శ్రీశైలం రిజర్వాయర్‌లు తెలంగాణ ప్రభుత్వ అధీనంలో ఉండటంతో ఏపీ ప్రభుత్వ వాట ప్రకారం నీరు విడుదల కావడం లేదని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏకపక్షంగా నీరు విడుదల చేసుకోవడం, విద్యుత్ ఉత్పాదన కోసం నిబంధనలకు విరుద్ధంగా నీటిని వాడుకున్నారని పేర్కొన్నారు. రెండు రిజర్వాయర్‌లలో నీటిని అక్రమంగా వాడుకోవడం వలన నిల్వలు తగ్గిపోయాయని ఏపీ అధికారి తెలిపారు. ఉమ్మడి ప్రాజెక్టలను స్వాధీనం చేసుకుంటామని కేంద్రం ఇచ్చిన నోటిఫికేషన్‌ను కూడా తెలంగాణ తిరస్కరించిన విషయాన్ని అధికారి గుర్తుచేశారు. పునర్విభజన చట్టంలోని నిబంధనలను కూడా తెలంగాణ ఉల్లఘించిందన్నారు. దీని వలన నీటి వాడకంలో ఏపీకి అడుగడుగునా అన్యాయం జరుగుతుందని లేఖలో ఏపీ జలవనరుల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ నారాయణ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

## కలచివేస్తున్న గుండెపోటు మరణాలు

- **గుజరాత్‌లో 6 నెలల్లో 1000 మృతి**
- **చిన్నాపెద్ద తేడా లేకుండా పెరుగుతున్న గుండెపోటు బాధితుల సంఖ్య**
- **2 లక్షలకుపైగా మందికి సిపిఆర్‌పై అవగాహన**

న్యూఢిల్లీ,డిసెంబర్2((అక్షరం న్యూస్)



దేశవ్యాప్తంగా ఆకస్మిక గుండెపోటు మరణాలు అందరినీ కలచివేస్తున్నాయి. పసిప్రాయం మొదలు నడివయస్సు వరకు పలువురు గుండెపోటుతో ప్రాణాలు కోల్పోతున్నారు. మరీముఖ్యంగా యువతే ఎక్కువగా గుండెపోటు బారిన పడి ప్రాణాలు వదులుతున్నారు. ఈ మధ్య నిత్యం ఇలాంటి ఘటనలే ఎక్కువగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా కరోనా తర్వాత యువగుండెకు ముప్పు వాటిల్లుతోంది. అప్పటివరకూ బాగానే ఉన్నవారు అంతలోనే ఉన్నచోటే కుప్పకూలి గుండెపోటుతో ప్రాణాలు వదులుతున్నారు. ఇక గుజరాత్ రాష్ట్రంలో గుండెపోటు మరణాలు మరీ అధికంగా ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా కేవలం ఆరు నెలల వ్యవధిలోనే ఏకంగా వెయ్యికిపైగా గుండెపోటు మరణాలు నమోదు కావడం ఇప్పుడు దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమవుతోంది. గడిచిన ఆరు నెలల్లో గుండెపోటు కారణంగా 1,052 మంది ప్రాణాలు కోల్పోయినట్లు ఆ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా వెల్లడించింది. వీరిలో 80 శాతం మంది 11-25 ఏళ్ల మధ్య ఉన్న వారేనని తెలిపింది. ఇలా గుండెపోటు ఘటనలు పెరుగుతోన్న నేపథ్యంలో సీపీఆర్‌పై దాదాపు 2లక్షల మంది టీచర్లు, కాలేజీ ప్రొఫెసర్లకు శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. 'గుండెపోటుతో ఆరు నెలల్లో 1,052 మంది ప్రాణాలు కోల్పోయారు. వారిలో 80శాతం మంది 11-25 ఏళ్ల మధ్య వయసువారే. ఈ విద్యార్థులు, యువకులకు ఊబకాయులు కూడా కాదు. హృదయ సంబంధిత కారణాలతో రోజుకు సగటున 173 కాల్స్ ఎమర్జెన్సీ విభాగానికి వస్తున్నాయి' అని గుజరాత్ విద్యాశాఖ మంత్రి కుబేర్ డిండోర్ వెల్లడించారు. 'బాధితుల్లో ఎక్కువగా చిన్నవయసు వారే ఉండటంతో గుండెపోటుపై యువకుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. క్రికెట్ ఆడుతుండగా, గార్బా నృత్యం చేస్తున్న సమయంలో ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ మరణాల నేపథ్యంలో టీచర్లు సీపీఆర్‌పై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉంది. దాదాపు రెండు లక్షల మంది టీచర్లు, ప్రొఫెసర్లకు శిక్షణ ఇవ్వనున్నాం. ఈ శిక్షణలో 2,500 మంది వైద్య నిపుణులు పాల్గొంటారు.

# నేడే కౌంటింగ్ ఎవరు విన్నర్.. ఎవరు రన్నర్ ...?

- **ఎమ్మెల్యే అభ్యర్థుల్లో నరాలు తెగే టెంక్షన్**
- **ఓట్లు లెక్కింపునకు సిబ్బందికి శిక్షణ పూర్తి**
- **ఐదు నియోజకవర్గాలకు ఉదయం 8 గంటల నుండి లెక్కింపు ప్రక్రియ ప్రారంభం**
- **ఐదు నియోజకవర్గాల ఓట్ల లెక్కింపుకు మొత్తం 82 రౌండ్లు**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్.02 /అక్షరం న్యూస్ నవంబర్.30న జరిగిన భద్రాద్రి జిల్లాలో ని ఐదు నియోజకవర్గాల ఎన్నికల ఫలితాల నిరీక్షణకు నేటి తో ఉత్కంఠకు తెరపడనుంది. ఈ సారి గెలిపిస్తే మా పార్టీ అభ్యర్థి అభివృద్ధి చేస్తాడు అంటే మా పార్టీ అని జోరుగా ప్రచారం చేసిన పార్టీలకు ఎవరు గెలుస్తారో అనే చిక్కుముడి నేడు మరి కొన్ని గంటలలో తెలియనుంది. నేడే కౌంటింగ్ ఎవరు విన్నర్.. ఎవరు రన్నర్ ...?చిక్కుముడి కి నేడే ఆఖరి మజిలీ, ఇటు ఎమ్మెల్యే అభ్యర్థుల్లో అటు ప్రజల్లో నరాలు తెగే టెంక్షన్ నెలకొని ఉంది. గెలుపే లక్ష్యంగా సర్వశక్తులు ప్రదర్శించిన రాజకీయ పక్షాలు మరియు అభ్యర్థులు జాతకాలూ మరి కొన్ని గంటల్లో బయట పడనున్నాయి. నువ్వా నేనా అనే సమరం లో నేనంటే నేనే అని ఎవ్వరి ధీమా వాళ్ళు వ్యక్తం చేస్తున్నారు. మరో వైపు కౌంటింగ్ పారదర్శకంగా జరిగేందుకు జిల్లా యంత్రాంగం కట్టు దిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు.

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మొత్తం 9,66,439 మంది ఓటర్లు. పోలైనవి 7,75,109

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో మొత్తం 9,66,439 మంది ఓటర్లు ఉన్నారు. నవంబర్ 30న జరిగిన ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా 7,75,109 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నేడు అనగా డిసెంబర్.03 ఆదివారం నిర్వహించనున్న ఐదు నియోజకవర్గాల శాసనసభ ఓట్లు లెక్కింపు ప్రక్రియకు విధులు కేటాయించిన లెక్కింపు సిబ్బందిని ర్యాన్డమైజేజన్ ద్వారా కేటాయించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. ఉదయం 8 గంటల నుండి లెక్కింపు ప్రక్రియ ప్రారంభం కానుంది. ఓట్లు లెక్కింపుకు 14 టేబుల్స్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. పినపాక 18 రౌండ్లు, ఇల్లందు 18 రౌండ్లు, కొత్తగూడెం 19, అశ్వారావుపేట 14, భద్రాచలంకు 13 రౌండ్లులో లెక్కింపు ప్రక్రియ నిర్వహించనున్నట్లు చెప్పారు. 1,098 పోలింగ్ బూతులకు, మొత్తం 82 రౌండ్లు లెక్కింపు జరగనుంది. జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు జరుగనున్న లెక్కింపు ప్రక్రియ పర్యవేక్షణకు ఐదుగురు పరిశీలకులను నియమించినట్లు ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ప్రియాంక అల వివరించారు.శనివారం ఐడిఓసి కార్యాలయంలో లెక్కింపు పరిశీలకులు గణేష్, వినేశ్ కుమార్, రిటర్నింగ్ అధికారుల సమక్షంలో లెక్కింపు సిబ్బంది 2వ విడత ర్యాన్డమైజేషన్ నిర్వహించారు.ఇందులో భాగంగా కొత్తగూడెంనకు కమల్ కిషోర్, ఇల్లందుకు హరి కిషోర్, అశ్వారావుపేటకు వినేశ్ కుమార్, భద్రాచలంకు గణేష్, పినపాకకు కంటి శేఖర్ సింగ్ పరిశీలకులుగా వ్యవహరించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.



### లెక్కింపు కేంద్రంలోకి సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు జిల్లా కలెక్టర్

3వ తేదీ ఆదివారం నిర్వహించనున్న శాసనసభ ఓట్లు లెక్కింపు ప్రక్రియకు విధులు కేటాయించిన లెక్కింపు సిబ్బందిని ర్యాన్డమైజేజన్ ద్వారా కేటాయించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. ఓట్లు లెక్కింపునకు సిబ్బందికి శిక్షణ పూర్తి చేసినట్లు చెప్పారు. రౌండ్లు తదుపరి ఎన్నికల సంగం పోర్టల్ లో టేబుల్ వారిగా అప్లోడ్ చేయాలని, అప్ లోడ్ చేయుటలో తగు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. ప్రతి రౌడ్ షీట్ లో రిటర్నింగ్ అధికారి, పరిశీలకుల చే ధ్రువీకరణ చేయాలని చెప్పారు. లెక్కింపు కేంద్రంలోకి సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని మొబైల్ ఫోన్స్ డిపాజిట్ చేసేందుకు హాలు బయట కౌంటర్ ఏర్పాటు చేయాలని చెప్పారు. సిబ్బంది ఉదయం 6 గంటలకు హాజరు కావాలని చెప్పారు. ఉదయం 8 గంటల నుండి లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవుతుందని వివరించారు. స్ట్రాంగ్ రూము నుండి లెక్కింపు కేంద్రంలోకి కంట్రోల్ యూనిట్లు తరలింపులో క్రమ పద్ధతి పద్దతి పాటించాలని చెప్పారు. ప్రతి రౌండ్ పర్యవేక్షణకు సెక్టార్ అధికారులను నియమించాలని చెప్పారు.

ఈ సమావేశంలో రిటర్నింగ్ అధికారులు ప్రతీక్ జైన్, రాంబాబు, శిరీష, మంగీలాల్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

### కౌంటింగ్ కేంద్రం వద్దకు మద్యం సేవించి వస్తే కఠిన చర్యలు జిల్లా ఎస్పీ

ఎన్నికల కౌంటింగ్ విధులు నిర్వర్తించే పోలీస్ అధికారులు మరియు సిబ్బంది ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సమావేశం ఏర్పాటు చేసి ఎస్పీ డాక్టర్ వినీత్ సూచనలు చేశారు.ఎవరైనా వ్యక్తులు కౌంటింగ్ సెంటర్ వద్దకు మద్యం సేవించి వస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు,నాయకులు,వివిధ పార్టీల కార్యకర్తలు పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

## ఎన్ టి పి సి సచ్ దేవా స్కూల్లో న్యాయ విజ్ఞాన సదస్సు



జ్యోతి నగర్ డిసెంబర్ 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ స్థానిక యన్.టి.పిసి, జ్యోతి నగర్ లోని ఉద్యోగ అభివృద్ధి కేంద్రం హాలులో శనివారం సచ్ దేవ స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్స్ విద్యార్థినీ విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమం ఘనంగా జరిగింది. పాఠశాల ప్రిన్సిపాల్ జ్ఞాన్ చంద్ ముఖ్య అతిథులైన డా" డా?టి.శ్రీనివాసరావు.సి ఎడిషినల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి గోదావరిఖని) వ 1. చక్రపాణి ( ఎమినెంట్ పర్సన్స్) సిహెచ్ శైలజ ఇంట్రెస్టెడ్పర్స జవ్వాజి శ్రీనివాసరావు , సోషల్ వర్కర్, శ్రీ మిట్టపల్లి శంకర్గారు సోషల్ వర్కర్, కుమారి జీవన్ గ్లోరీ (ట్రాయర్) శ్రీ తరుకార్పోల్ (ట్రాయర్) .ను సాదరంగా ఆహ్వానించారు.

మొదటగా బార్ అసోషి యేషన్ అధ్యక్షులు చక్రపాణీ గారు శ్రీనివాసరావు గురించి మాట్లాడుతూ చారు ఎన్నో కేసులను సమర్థవంతము నిర్వహించారని, విద్యార్థులు బాగా చదువు కొని పేరు తెచ్చుకోవాలని చట్టం గురించిన విశేషాలను వివరించారు.

తరువాత .శైలజగ మాట్లాడుతూ మనం మన చట్టాలను ఎలా ఉపయోగించు కోవాలో విద్యార్థులకు అవగాహన కలిగించారు. జీవన్ గ్లోరీ' మాట్లాడుతూ విద్యార్థులకు మోటి వేషన్ స్టెప్స్ గురించి వివరించారు తరుణ్ పాల్గారు విద్యార్థులు చక్కగా గుడ్మెదురో సన్ను పదిల పరుచు కోవాలని చెప్పారు.అనంతరం జడ్జి టి. శ్రీనివాసరావు మన ఆలోచనల బట్టే మన వ్యక్తిత్వం మారుతుందని, తాను 300పైగా సామెతల, పుస్తకాలు రాశానని విచారణ తేటండా ఎవరినీ శిక్షించరాదని, విద్యార్థులకు హిపోక్రసి ఉండరాదని అలాగే మోరల్లా, ఫిజికల్లా ,గురించి వివరించారు. ముఖ్యంగా పురుష్పుడు (3'ట' కు దూరంగా ఉండాలని అవి(ఉమెన్, వైన్, వెల్ట్ ఎప్పుడు డిప్రెషన్ లోకి వెళ్ళకూడదని చెప్పారు. చివరిగా ప్రిన్సిపోతే జ్ఞాన్ చంద్ గారు వారిని అభినందిం చగా హే చ్. ఆ ఆన్ భృతి వందన సమర్పణ చేశారు.



## ఘనంగా మహా పడిపూజ

**ఖమ్మం/ వైరా డిసెంబర్ 2 (అక్షరంన్యూస్)**

ఖమ్మం జిల్లా వైరా మండలం శ్రీ కోదండ రామాలయం దేవాలయంలో బాసాటి రామారావు గురు స్వామి ఆధ్వర్యంలో మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో బాసాటి రామారావు, కొత్తపల్లి వెంకటేశ్వరరావు, శ్రీరామనేని శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో మాల ధరించిన అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.





# తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం

- ఎగ్జిట్ పోల్స్ కాదు..ఎగ్జాకట్ పోల్స్ వేరు
- ఫలితాలు బిఆర్ఎస్‌కు అనుకూలంగా ఉంటాయి
- మళ్లీ ప్రభుత్వం ఏర్పాటు కెసిఆర్‌దే
- మీడియా సమావేశంలో స్పీకర్ పోచారం



కామారెడ్డి,డిసెంబర్2అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్రంలో హ్యాట్రిక్ సీఎం కేసీఆర్ కాబోతున్నారని బాన్సువాడ బీఆర్ఎస్ అభ్యర్థి, స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మరోమారు అధికారం బిఆర్ఎస్‌దే అన్నారు. ఎగ్జిట్ పోల్స్ తప్పు అని రుజువు కాబోతున్నదని అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... మేము గెలుస్తున్నం. ఎగ్జిట్ పల్స్ వేరు, ఎగ్జాక్ట్ పోల్స్ వేరు. కొన్ని ఎగ్జిట్‌పోల్స్ సంస్థలు పార్టీలతో సంబంధాలు ఉన్నాయి. వారికి అనుకూలంగా ఇస్తున్నారు. పోలింగ్ పూర్తి కాకముందే ఎలా ఎగ్జిట్ పోల్స్ ఇస్తారు. లక్షలాది మంది మనసులో కేసీఆర్ ఉన్నాడు. కర్ణాటక నుండి డబ్బులు పంచినం, గెలుస్తున్నం అని కాంగ్రెస్ పార్టీ అనుకుంటుంది. సైలెంట్ ఓట్లు కేసీఆర్‌కు పడ్డాయి... బీఆర్ఎస్‌కు 70 నుండి 75 సీట్లు వస్తాయి. మాస్ ఓటర్.. క్లాస్ ఓటర్ వేరు. క్లాస్ ఓటర్ బీఆర్ఎస్ వైపు ఉన్నారని పోచారం శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. కెసిఆర్‌కు ప్రజల్లో ఆదరణ ఉందని, ఆయన చేసిన పనులే గెలుపునకు దోహదం చేస్తున్నాయని అన్నారు. గతంలో కరెంట్, నీళ్ళు లేక ఎన్నో బాధలు పడ్డామని, ఇప్పుడా బాధలు లేవని, ఇవన్నీ ప్రజల ముందున్న పనులని అన్నారు. 2004లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇస్తే మనం ఇంకా చాలా బాగా ఉండే వాళ్ళమని అన్నారు. తెలంగాణ రాకముందు మంచి నీళ్ళ కోసం బాధ పడ్డామని, ఇప్పుడు

మిషన్ భగీరథతో ఆ సమస్య లేకుండా నీళ్ళ సరఫరా చేస్తున్నామని చెప్పారు. మంచీ.. చెడును చూసి.. ఆలోచించి ఓటేసారని నమ్ముతున్నామని అవే సానుకూల ఫలితాలకు దోహదం చేస్తాయని అన్నారు.

మూడు రాష్ట్రాల సంగమ ప్రాంతమిదని, మహారాష్ట్రలో పెద్ద మొత్తంలో ఆదాయం ఉన్నప్పటికీ సంక్షేమం లేదని, కర్ణాటకలో సరిగా కరెంట్ ఇవ్వడంలేదని స్పీకర్ ఆరోపించారు. కర్ణాటకలో కేవలం 5 గంటల కరెంట్‌కే గొప్ప అంటున్నారని, తెలంగాణలో 24 గంటల కరెంట్ ఇస్తున్నామని చెప్పారు. రైతు బంధు దుబారా అంటున్న వారు నిజాలు తెలుసుకోవాలన్నారు. కాంగ్రెస్ నేతలు ఈసీకి ఫిర్యాదు చేయడంతో రైతు బంధు ఆపామని, ఎన్నికలు అవ్వగానే అకౌంట్లలో వేస్తామని కేసీఆర్ అన్నారు. దళిత బంధు పథకంను భారత దేశంలో బీఆర్ఎస్ పార్టీ తీసుకొచ్చిందని, దఫాలుగా అందరికీ అందిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ తలసరి ఆదాయం 3 లక్షల 18 వేలతో దేశంలో అభివృద్ధిలో ముందున్నామన్నారు. తెలంగాణ తలసరి విద్యుత్ వినియోగం 22 వందల యూనిట్లతో దేశంలోనే నెంబర్ వన్‌లో ఉన్నామని వ్యాఖ్యానించారు. ఇవన్నీ సానుకూల అంశాలని, వీటి ఆధారంగానే ఓటు వేశారని, అందుకే గెలుపు బిఆర్ఎస్ పక్షం కాబోతున్నదని స్పీకర్ అన్నారు.


# గ్రేటర్‌పై బిజెపి భారీ ఆశలు

- కనీసం 6 సీట్లు గెలుస్తామన్న ధీమా
- మొత్తంగా 20కి తగ్గవని అంటున్న నేతలు

హైదరాబాద్,డిసెంబర్2(అక్షరం న్యూస్)

నేడు ఫలితాలు వెలువడనున్న తరుణంలో అసెంబ్లీలో స్థానాలపై బిజెపి భారీగానే ఆశలు పెట్టుకుంది. కనీసం 20 సీట్లకు తగ్గక పోవచ్చని నమ్మకంగా చెబుతున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని, బిసి సిఎం అవుతాడని చెప్పినా.. 20 మాత్రం వస్తాయని అంటున్నారు. ప్రధానంగా హైదరాబాద్‌పై భారీగా ఆశలు పెట్టుకున్నారు. మొత్తంగా ఆదివారం ఇవిఎంలు లెక్కిస్తే ఎన్ని వస్తాయో తెలియగలదు. పోలింగ్ అనంతరం ఓటింగ్ సరళిని బట్టి గ్రేటర్‌లో ఆరు స్థానాలపై బీజేపీ అగ్రనేతలు ఆశలు పెట్టుకున్నారు. త్రిముఖ పోటీలో తమ అభ్యర్థులదే పై చేయి అవుతుందని అంచనా వేస్తున్నారు.బీజేపీకి హైదరాబాద్ ప్రతిష్ఠాత్మకం. 2014లో ఐదు స్థానాల్లో ఆ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. 2018లో ఒకే స్థానంతో బీజేపీ సరిపెట్టుకుంది. ప్రస్తుతం కౌంటింగ్ ప్రారంభం కానుండడంతో ఫలితాలపై ఆ పార్టీ నేతలు లెక్కల్లో మునిగిపోయారు. ఈ ఫలితాల ప్రభావం పార్లమెంట్ ఎన్నికలపై ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. గోషామహల్ నుంచి రాజాసింగ్, రాజేంద్రనగర్ నుంచి తోకల శ్రీనివాస్‌రెడ్డి, మహేశ్వరం నుంచి అందెల శ్రీరాములు యాదవ్, అంబర్‌పేట నుంచి కృష్ణాయాదవ్, శేరిలింగంపల్లి నుంచి రవికుమార్ యాదవ్, కుత్బుల్లాపూర్ నుంచి కూన శ్రీశైలంగౌడ్ విజయం సాధిస్తారని బీజేపీ నేతలు చెబుతున్నారు. ఒకవేళ ఇందులో ప్రతికూల ఫలితం వచ్చినా గ్రేటర్‌లోని మిగతా ప్రాంతాల్లో విజయం వరిస్తుందని ధీమాగా ఉన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు, ఓటింగ్ సరళి, త్రిముఖ పోటీ తమకు కలిసొస్తుందని పలువురు అభ్యర్థులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. గ్రేటర్‌లోని కొన్ని నియోజకవర్గాల్లో రెండో స్థానంలో ఉంటామని, లేకపోతే అక్కడ గెలిచినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఖైరతాబాద్, కంటోన్మెంట్, మలక్‌పేట, ఉప్పల్, ఎల్బీనగర్, యాకుత్‌పురా నియోజక వర్గాల్లో పార్టీ అభ్యర్థులు గట్టి పోటీ ఇచ్చారని, ఇక్కడ రెండో స్థానంలో నిలిచే అవకాశాలున్నాయని భావిస్తున్నారు. ఇందులోని ఒకటి, రెండు స్థానాల్లో గ్టటెక్కే అవకాశాలు కనిపిస్తున్నాయని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. యాకుత్‌పురాలో ఈ సారి పోలింగ్ శాతం తగ్గిందని, ఇది ప్రత్యర్థులకు మైనస్ అయి తమకు లాభిస్తుందని భావిస్తున్నారు. అయితే ఎన్ని సీట్లు వస్తాయన్నది ఆదివారం నాటి ఫలితాలను బట్టి తేలనుంది.

# రాష్ట్రానికి సేవచేసే భాగ్యం కలగాలి





- దుర్గమ్మను ఇదే కోరుకున్నట్లు బాబు వెల్లడి
- 10నుంచి చంద్రబాబు జిల్లాల యాత్రలకు షెడ్యూల్

విజయవాడ,డిసెంబర్2అక్షరం న్యూస్)

తెలుగు ప్రజలకు మరోసారి సేవ చేసే, రాష్ట్రానికి పూర్వ వైభవం తెచ్చే శక్తిని ప్రసాదించాలని కనకదుర్గమ్మను వేడుకున్నట్లు టీడీపీ అధినేత చంద్రబాబు తెలిపారు. శనివారం ఆయన సతీసమేతంగా ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను దర్శించుకున్నారు. తొలుత వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం వేద పండితులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండితుల వేద ఆశీర్వచనం అనంతరం, అమ్మవారి ప్రసాదం, చిత్రపటం అందించారు. బెజవాడ దుర్గమ్మ శక్తి స్వరూపిణి అని, సమాజాన్ని రక్షించి దుష్టుల్ని శిక్షించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు చెప్పారు. మానవ సంకల్పానికి దైవ సహాయం ఎంతో అవసరమనే రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రాలు దర్శిస్తున్నట్లు తెలిపారు. విజయవాడకు వచ్చిన చంద్రబాబుకు ఎంపీ కేశినేని నాని, టీడీపీ నేతలు కేశినేని చిన్ని, జనసేన నేత పోతిన మహేష్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, అశోక్ బాబు, దేవినేని ఉమా, కొల్లు రవీంద్ర, యార్లగడ్డ వెంకట్రావు, మాగంటి బాబు, బుద్దా వెంకన్న, ఇతర నేతలు ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా గుంటూరు ఉమెన్స్ కాలేజీకి చెందిన విద్యార్థినులను చంద్రబాబు పలకరించారు. దుర్గమ్మ దర్శనం అనంతరం ఉండవల్లిలోని నివాసానికి వెళ్తుండగా, కొండవీటి వాగు లిఫ్ట్ వద్ద విద్యార్థినులు కనిపించారు. దీంతో కారు ఆపి వారితో ముచ్చటించారు. తాము బీఈడీ విద్యార్థులమని, స్టడీ టూర్ కోసం గుంటూరు నుంచి వచ్చామని విద్యార్థినులు తెలిపారు. దేవాలయాల సందర్శన అనంతరం చంద్రబాబు పూర్తి స్థాయి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఇందులో భాగంగా ఈ నెల 10 నుంచి ఆయన జిల్లాల పర్యటనకు సిద్ధమయ్యారు. పంచాయతీ రాజ్ వ్యవస్థను జగన్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, సర్పంచ్ లను ఉత్సవ విగ్రహాలుగా మార్చేసిందని టీడీపీ ఆరోపిస్తోంది. ఈ క్రమంలో రాష్ట్రంలోని 4 ప్రాంతాల్లో ఏపీ పంచాయతీ రాజ్ ఛాంబర్, ఏపీ సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే సమావేశాల్లో చంద్రబాబు పాల్గొంటారు. ఈ నెల 10న శ్రీకాకుళం, 11న కాకినాడ, 14న నరసరావుపేట, 15న కడప జిల్లాల్లో జరిగే సమావేశాల్లో ఆయన పాల్గొననున్నారు. ఈ సమావేశాలకు పార్టీలకు అతీతంగా సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలను ఆహ్వానించనున్నారు. ఒక్కో సమావేశానికి సుమారు 5 నుంచి 6 వేల మంది వరకూ హాజరవుతారని అంచనా వేస్తున్నారు.కాగా, విజయవాడ ఎయిర్ పోర్టులో శుక్రవారం ఆసక్తికర సన్నివేశం జరిగింది. తిరుమల శ్రీవారి దర్శనం

అనంతరం టీడీపీ అధినేత చంద్రబాబు విజయవాడకు ఇండిగో విమానంలో చేరుకున్నారు. అయితే, ఇదే విమానంలో మంత్రి రోజా కూడా వచ్చారు. అయితే, చంద్రబాబు రాకతో విమానాశ్రయానికి పార్టీ శ్రేణులు, అభిమానులు భారీగా చేరుకున్నారు. దీంతో సందడి నెలకొంది. ఈ క్రమంలో ప్రత్యేక సెరెమోనియల్ లాంజ్ ద్వారా మంత్రి రోజాను పోలీసులు బయటకు పంపారు. గతంలో విశాఖ ఎయిర్ పోర్టులో జనసైనికులు ఉన్న సమయంలో మంత్రి రోజాను పంపడంతో ఉద్రిక్తత తలెత్తింది. మళ్లీ అలాంటి ఘటనలు జరగకుండా ప్రత్యేక లాంజ్ ద్వారా మంత్రిని పంపించినట్లు పోలీసులు తెలిపారు.

## వాతావరణం బాగాలేక 18 విమానాలు దారి మళ్లింపు

న్యూఢిల్లీ,డిసెంబర్2(అక్షరం న్యూస్)

ఢిల్లీలో శనివారం వెదర్ సరిగా లేదు. దీంతో ఆ విమానాశ్రయానికి రావాల్సిన 18 విమానాలను దారి మళ్లించారు. కొన్ని విమానాలను జైపూర్, లక్నో, అహ్మదాబాద్, అమృత్‌సర్‌కు మళ్లించినట్లు అధికారులు చెప్పారు. లో విజుబిలిటీ వల్ల ఢిల్లీ విమానాశ్రయంలో ఈ పరిస్థితి తలెత్తినట్లు అధికారులు వెల్లడించారు.

## సౌర గాలులపై ఆదిత్య స్టడీ

### ఫొటో రిలీజ్ చేసిన ఇస్రో

న్యూఢిల్లీ,డిసెంబర్2(అక్షరం న్యూస్)

సూర్యుడి అధ్యయనం కోసం ప్రయోగించిన ఆదిత్య ఎల్1 మిషన్ దూసుకెళుతున్నది. అయితే ఆ శాటిలైట్‌లో ఉన్న ఆదిత్య సోలార్ విండ్ పార్టికల్ ఎక్స్‌పరిమెంట్ పేలోడ్ సౌర గాలుల స్టడీని ప్రారంభించింది. ఆ స్టడీకి చెందిన నివేదికను ఇస్రో రిలీజ్ చేసింది. ప్రస్తుతం సోలార్ పేలోడ్ తన ఆపరేషన్స్ సక్రమంగా చేస్తున్నట్లు ఇస్రో వెల్లడించింది. విండ్ పార్టికల్ ఎక్స్‌పరిమెంట్‌లో రెండు పరికరాలు ఉన్నాయి. దాంట్లో సోలార్ విండ్ ఐయాన్ స్పెక్ట్రోమీటర్, సూప్రా థర్మల్ అండ్ ఎనర్జిటిక్ పార్టికల్ స్పెక్ట్రోమీటర్ ఉన్నాయి. సూప్రా థర్మల్ పరికరం సెప్టెబర్ 10వ తేదీ నుంచి యాక్షన్‌లో ఉంది. ఇక ఐయాన్ స్పెక్ట్రోమీటర్ శనివారమే తన పని ప్రారంభించింది. స్పెక్ట్రోమీటర్ పనితీరు బాగానే ఉందని ఇస్రో చెప్పింది. ఆదిత్య పేలోడ్ పరికరం తీసిన ఫోటోను ఇస్రో తన ఎక్స్ అకౌంట్‌లో షేర్ చేసింది. ప్రోటాన్, ఆల్ఫా పార్టికల్స్‌లో ఉన్న ఎనర్జీ తేడాలను ఈ ఫోటోలో గమనించవచ్చు. రెండు రోజుల్లో ప్రోటాన్, ఆల్ఫా పార్టికల్ కౌంట్‌లో తేడా ఉన్నట్లు ఆదిత్య శాటిలైట్ గుర్తించినట్లు తెలుస్తోంది.

## ఇసుక అక్రమాలపై ఎపి హైకోర్టులో పిల్

అమరావతి,డిసెంబర్2(అక్షరం న్యూస్)

రాష్ట్రంలో ఇసుక అక్రమాలు, కాంట్రాక్ట్ ముగిసిన తవ్వకాలపై హైకోర్ట్‌లో పిల్ దాఖలైంది. వేల కోట్లు రూపాయలు దుర్వినియోగంపై ఆధారాలుతో సహా పిటిషనర్ పిల్‌లో చేర్చారు. దండ నాగేంద్ర అనే వ్యక్తి తరపున హైకోర్ట్ న్యాయవాది వీవీ లక్ష్మీనారాయణ పిటీషన్ వేశారు. ఈ యేడాది మే 2న కాంట్రాక్ట్ ముగిసినప్పటికీ కొనసాగించడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సబ్ కాంట్రాక్టర్ టర్న్ కీ సంస్థ పేరిట త్రవ్వకాలు చేశారంటూ బిల్లులతో సహా పిటీషన్‌లో చేర్చారు. అక్రమ తవ్వకాల వలన నదీ ప్రవాహ దిశ మారుతుందని ఆగ్రహం వ్యక్తం చేసిన ఇన్లాండ్ వాటర్ వేస్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నివేదికను కూడా న్యాయవాది లక్ష్మీనారాయణ పిల్‌లో పొందుపరిచ్చారు. ఎన్జీటీ తవ్వ కాలు ఆపివేయాలని కోరినా వినిపించుకోని ప్రభుత్వ తీరును న్యాయవాది వివరించారు. రాష్ట్రంలో నేటికీ జరుగుతున్న అక్రమ తవ్వకాలను వీడియో క్లిప్పింగ్‌లు, ఫోటోలతో సహా పిటీషన్‌లో మెన్షన్ చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అక్రమ తవ్వకాల వెనుక ప్రభుత్వ పెద్దలు హస్తం ఉందని పిటీషన్‌లో పేర్కొన్నారు. ఈ పిల్‌పై హైకోర్టులో వచ్చే వారం విచారణకు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## నేను ఎవరినీ బ్లాక్‌మెయిన్ చేయలేదు : పయ్యావుల కేశవ్

అనంతపురం,డిసెంబర్2((అక్షరం న్యూస్)

ఓట్ల తొలగింపుపై బల్క్‌గా ఫామ్-7 తీసుకోకూడదని ఈసీ చెప్పిందని ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ వెల్లడించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ గత ఆగష్టు నెలలో విశ్వేశ్వరరెడ్డి ఓట్లు తొలగించాలని బల్క్‌గా ఫిర్యాదు చేశారని.. ఇదే విషయంపై మీద పరిటాల సునీత కూడా లేఖ ఇచ్చారని తెలిపారు. విశ్వేశ్వరరెడ్డి ఇచ్చిన దాని మీద విచారణ చేశారని.. కానీ పరిటాల సునీత ఇచ్చిన మీద ఎందుకు విచారణ చేయలేదని ప్రశ్నించారు. "ఈ ద్వంద్వ వైఖరినే నేను తప్పుబట్టానని.. ఎవర్నీ బెదిరించలేదు. నేను ఎన్నికల సంఘాన్ని, కలెక్టర్లను బెదిరిస్తున్నారని అంటున్నారని నేను బ్లాక్ మెయిల్ చేయనని తెలిపారు. విశ్వేశ్వరరెడ్డి బతుకంతా బ్లాక్ మెయిల్.. విద్యార్థి దశ నుంచి ఇదే చేస్తున్నారు. రఘురామకృష్ణరాజు ఫిర్యాదు చేస్తే తప్పేంటి. నాపై కేసులు పెట్టాలంటారు.. ఏ కేసైనా పెట్టుకోండి. తప్పుడు సమాచారం ఇచ్చిన విశ్వేశ్వర రెడ్డిపై వంద కేసులు పెట్టాలన్నారు. అధికారులను ఎవరూ పని చేసుకోనివ్వలేదని పేర్కొన్నారు. తహసీల్దార్లు, బీఎల్ఓ మీద చర్యలు తీసుకునే వరకు ఒత్తిడి చేస్తూనే ఉంటా" అని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 8 మంది కలెక్టర్లు ఇలా నిబంధనలకు విరుద్ధంగా చేశారన్నారు. వీటిన్నింటిపై రాష్ట్ర పార్టీ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసిందని తెలిపారు. సిటిజన్ ఫోరంలో సాక్షాత్తు జడ్జిలు, ఐఏఎస్‌లు ఉన్నారన్నారు. తప్పులు ఎక్కడ జరుగుతాయో అక్కడ వారు విచారణ చేస్తారని పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాల మూసివేత

హైదరాబాద్,డిసెంబర్2(((అక్షరం న్యూస్)

తెలంగాణ ఎన్నికల ఫలితాలకు కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. ఆదివార ఉదయం 8 గంటలకు లెక్కింపు ప్రారంభం కానుండగా 10 గంటలకల్లా తొలి ఫలితం రానుంది. మరికొన్ని గంటల్లో అభ్యర్థుల భవితవ్యం తేలిపోనుంది. 119 నియోజకవర్గాల్లో ఓటర్ల తీర్పు ఈవీఎంలలో నిక్షిప్తమై ఉంది. ఈసారి బీఆర్ఎస్ హ్యాట్రిక్ కొడుతుందా.. లేదంటే చెయ్యి పార్టీ అధికారాన్ని హస్తం గతం చేసుకుంటుందో తేలిపోనుంది. ఫలితాలపై నేతల్లో.. ప్రజల్లో నరాలు తెగే ఉత్కంఠ సాగుతోంది. ఇంకోవైపు బెట్టింగ్‌లు కూడా పెద్ద ఎత్తున నడుస్తున్నాయి. ఈ క్రమంలో మందు పార్టీల కోసం ఏర్పాట్లు సాగుతున్నాయి. అయితే మద్యం దుకాణాల మూసివేతకు ఇసి ఆదేశాలు ఇచ్చింది. ఆదివారం షాపులు మూపతడనున్నారు. ఇక ఆదివారం ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా రాష్ట్రం వ్యాప్తంగా మందు షాపులు మూసివేయాలని పోలీస్ శాఖ ఆదేశించింది. ఈ మేరకు వైన్ షాపు యజమానులకు నోటీసులు జారీ చేసారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే భాగ్యనగరంలో వైన్ షాపులు మూసివేయాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సందీప్ శాండిల్యా ఆదేశాలు జారీ చేశారు. కౌంటింగ్ కేంద్రాల దగ్గర పటిష్టమైన భద్రతా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ర్యాలీల్లో ఉద్రిక్తతలు చోటుచేసుకుండా చర్యలు చేపట్టారు. మద్యం షాపులతో పాటు, బార్లు కూడా మూతపడనున్నాయి.

# ఇద్దరు మావోయిస్టు పార్టీ సాంకేతిక నిపుణుల టీం సభ్యుల అరెస్ట్..



- ఇందారంలో దొరికిన మావోయిస్టు దంపతులు.
- రామగుండం పోలీస్ కమిషనర్ రేమ రాజేశ్వరి ఐపీఎస్.

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 2/అక్షరం న్యూస్:** రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందారంగ్రామంలోని ఒక ఇంట్లో నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ టెక్నికల్ డిపార్ట్మెంట్ సెంట్రల్ టెక్నికల్ టీం క్యాడర్ డి గంగాధర రావు అలియాస్ నరసన్న అలియాస్ బక్కన్న అలియాస్ వెంగో దాదా అతని భార్య భవాని అలియాస్ సుజాత అలియాస్ శ్యామల మావోయిస్టు పార్టీ సభ్యులు ఉన్నారని నమ్మదగిన సమాచారం మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రత్యేక బృందం ఆ ఇంటిని తనిఖీ చేసి వారిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని రామగుండం పోలీస్ కమిషనర్ రేమ రాజేశ్వరి ఐపీఎస్ తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రామగుండం సిపిశ్రీమతి రెమారాజేశ్వరి ఐపిఎస్.,మాట్లాడుతూ తేది: 02-12-2023న రామగుండము పోలీస్ కమీషనరేట్, మంచిర్యాల జోన్ జైపూర్ పోలీస్ స్టేషన్ పరిదిలోని ఇందారం గ్రామం లోని ఒక ఇంట్లో నిషేదిత సిపిఐ (మావోయిస్ట్) పార్టీ, టెక్నికల్ డిపార్ట్మెంట్, సెంట్రల్ టెక్నికల్ టీమ్ క్యాడర్,డి.గంగాధర రావు ఏ నర్సన్న ఏ బక్కన్న ఏ వెంగో దాదా అతని భార్య భవానీ ఏ సుజాత ఏ శ్యామల, డివిసీఎం,సిపిఐఎం,డికెఎస్ఐసి, సిపిఐ మావోయిస్టు పార్టీ మెంబర్ లు ఉన్నారనే నమ్మదగిన సమాచారం మేరకు రామగుండము పోలీస్ కమిషనరేట్ ప్రత్యేక బృందం అట్టి ఇంటిని తనిఖి చేసి వారిని అదుపులోకి తీసుకోని పోలీస్ స్టేషన్ కు తరలించి వారిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. ఫేక్ ఆధార్ కార్డు సృష్టించి బ్యాంక్ అకౌంట్ తీసుకున్నారని 1, 57,900 నగదు రూపాయలు ఉన్నాయని విప్లవ సాహిత్యాలు దొరికాయని ఆమె అన్నారు.వారికి సంబంధించిన పూర్తి వివరాలను ఆమె వెల్లడించారు.



**పట్టుబడిన మావోయిస్టు దంపతుల వారి వివరాలు..**

1. డి గంగాధర రావు ఏ నర్సన్న ఏ బక్కన్న ఏ వెంగో దాదా తండ్రి వెంకట రత్నం,80 సంవత్సరాలు,శెట్టి బలిజ బిసి ఆంధ్ర ప్రదేశ్,అంబేద్కర్ కోన సీమ జిల్లా, డెల్టా గన్నవరం మండలం,నరేంద్రపురం గ్రామానికి చెందినవారు, ప్రస్తుతం జైపూర్ మండలం ఇందారం గ్రామం.
2.భవాని ఏ సుజాత ఏ శ్యామల, వయస్సు 60 సంవత్సరాలు, వృత్తి:డివిసీఎం సిపిఐఎం,డీకేఎస్ఐసి%--% సిపిఐ మావోయిస్టు పార్టీ మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ఇందారం గ్రామం.

పట్టుబడిన వారి వద్ద నుండి స్వాదినం చేసుకోన్నవాటి వివరాలు:
1.జాలంపల్లి బక్కయ్య పేరు మీద ఆధార్ కార్డు
2.జాలంపల్లి లక్ష్మి పేరు మీద ఆధార్ కార్డు.
3.నికర నగదు రూ.1,57,900/-
4.జాంపెల్లి లక్ష్మి పేరు మీద పాన్ కార్డ్
5.జాలంపల్లి బక్కయ్య పేరు మీద పాన్ కార్డ్
6.జలంపల్లి లక్ష్మి పేరు మీద ఎస్బిఐ బ్యాంక్ పాస్బుక్.
7.ఎస్బిఐ ఎటిఎం కార్డ్
8. 6 మొబైల్ ఫోన్
9. సాంసంగ్ ఎం12 మొబైల్ ఫోన్,
10.మెమరీ కార్డ్లు -6
11.శామ్సంగ్ ట్యాబ్
12.పెన్డ్రైవ్లు -2
13.పాకెట్ డైరీ
14.పెన్
15.రెండవ సెషన్ రిజల్యూషన్లు జూన్-2021-(11) పేపర్లు.
16.తెలంగాణ రాష్ట్ర రెండవ ప్లీనరీ తీర్మానాలు డిసెంబర్ 2019-(8) పేపర్లు.
17.తెలంగాణ రాష్ట్ర కమిటీ సిపిఐ-మావోయిస్ట్ జూన్ 2017 ఆరవ సెషన్-(6) పేపర్లు.

**వివరాల్లోకి వెళితే...**

దొంగ గంగాధర రావు ఏ నర్సన్న ఏ బక్కన్న ఏ వెంగో దాదా తండ్రి వెంకట రత్నం,80 సంవత్సరాలు,శెట్టి బలిజ బిసి ఆంధ్ర ప్రదేశ్,అంబేద్కర్ కోన సీమ జిల్లా, డెల్టా గన్నవరం మండలం,నరేంద్రపురం గ్రామానికి చెందినవారు,ఇప్పుడు జైపూర్ మండలం ఇందారం గ్రామంలో ఉంటున్నారు.
నిషేధిత సీపీఐ (మావోయిస్ట్) పార్టీ సాంకేతిక విభాగంలో కేంద్ర కమిటీ సభ్యుడిగా పని చేస్తున్నారు. అతను 1969లో వైజాగ్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పాలిటెక్నిక్ చదివాడు.అతను భవాని ఏ సుజాత ఏ శ్యామల ఏ లామిని ని వివాహం చేసుకున్నాడు,వారికి ఒక కుమార్తె ఉంది.1972లో జీవనోపాధి కోసం హైదరాబాద్ వెళ్లి హైదరాబాద్లోని ఆస్బెస్టాస్ తయారీ ప్రైవేట్ కంపెనీలో చేరి 1980 వరకు ఆ కంపెనీలో పనిచేశాడు.
అక్కడ మావోయిస్టు పార్టీ సిటీ కమిటీ ఆర్గనైజర్ విశ్వం అనే వ్యక్తితో పరిచయం ఏర్పడి,మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితుడయ్యాడు.1980లో మావోయిస్టు పార్టీలో చేరారు.తర్వాత మావోయిస్టు పార్టీ యూజీలో చేరారు,2000 సంవత్సరంలో కేంద్ర కమిటీ ఆయనకు సాంకేతిక విభాగం బాధ్యతలు అప్పగించింది.అందులో అతను ఆయుధాలు,పేలుడు పదార్థాల తయారీదారుని గా పనిచేసాడు.
పది నెలల క్రితం కేంద్ర కమిటీ సభ్యుడు చంద్రన్న ఆదేశాల మేరకు ఆయన తన సతీమణి భవాని ఏ సుజాత ఏ శ్యామల,వయస్సు 60 సంవత్సరాలు, డివిసిఎం,సిపిఐఎం,డికెఎస్ జెడ్ సి-సిపిఐమావోయిస్టు పార్టీ అభివృద్ధి కోసం మావోయిస్టు పార్టీ అర్బన్ నెట్వర్క్,పార్టీని బలోపేతం చేయడం కోసం,పార్టీ నిధుల కోసం,పార్టీలోని యువతను పెద్ద సంఖ్యలో ప్రేరేపించడం,ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇతర ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలు పాల్పడడానికి మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ఇందారం గ్రామానికి వచ్చారు.
అనుమానం రాకుండా ఉండేందుకు జల్లంపెల్లి బక్కయ్య,జల్లంపెల్లి లక్ష్మి పేర్లతో నకిలీ ఆధార్ కార్డులు,పాన్ కార్డులు తయారు చేసి,ఆ పేర్లతో ఇందారంలో మూడు గుంటల స్థలం కొనుగోలు చేసి చిన్న ఇల్లు నిర్మించుకున్నారు.అప్పుడప్పుడు,వారు మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన సిరొంచకు వెళ్లి, మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడు చంద్రన్న, రాష్ట్ర కమిటీ సభ్యులు భాస్కర్,బండి ప్రకాష్,బడే చొక్కారావు ఏ దామోదర్లతో కలిసి పార్టీ సమావేశాలకు హాజరవుతారు.పార్టీ కార్యక్రమాలకు సంబంధించిన విషయాలను వారితో వాట్సాప్లో చర్చించేవారు.
తెలంగాణ,ఒరిస్సా,ఛత్తీస్గడ్,జార?ండ్,రాష్ట్రాల్లో గత రెండు మూడు సంవత్సరాలుగా తిరుగుతూ మావోయిస్టు కార్యకలాపాలు చేయడం జరిగింది.గత కొద్ది నెలల క్రితం ఇందారం గ్రామానికి రావడం జరిగింది. ఇతనికి సహాయం చేసిన సిపిఐ మావోయిస్టు సానుభూతిపరుడైన చిప్పకుర్తి శ్రీనివాస్ పెంచికల్పేట్ మండలం కమాన్పూర్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. అతని కోసం ప్రత్యేక టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది త్వరలోనే అతని పట్టుకుంటామన్నారు. వీరి పై జైపూర్ పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 240/2023, U/sec ,120(B)r/w34 ఐపీసీ సెక్షన్ 10,13,18,18(b) అసాంఘిక కార్యకలాపాల నిర్మూలన చట్టం-1967 ప్రకారం కేసు నమోదు చేయడం జరిగింది. నాలుగు రాష్ట్రాలకు సంబంధించిన మావోయిస్టులకు వారోత్సవాల్లో పాల్గొంటున్న వారి వివరాలను తెలుసుకునే పనిలో ప్రత్యేక బృందాలు ఉన్నాయని అరెస్ట్ చేసిన మావోయిస్టు దంపతులను కోర్టుకు రిమాండ్ పంపించి కస్టడీ కోరుతామని సిపి మేడం వెల్లడించారు. ఇద్దరు మావోయిస్టులను పట్టుకోవడంలో జైపూర్ ఎసిపి మోహన్, ఎస్ఐ ఉపేందర్ టాస్క్ ఫోర్స్ ప్రత్యేక బృందాలను సిఐ రమేష్ బాబు లను సిపి మేడం అభినందించారు.ఈ విలేకరుల సమావేశంలో మంచిర్యాల డిసిపి ఐపీఎస్ సుధీర్ కేకన్ జైపూర్ ఎసిపి మోహన్ ఎస్సై ఉపేందర్ శ్రీరాంపూర్ సీఐ రమేష్ బాబు తదితరులు ఉన్నారు.

# జాతీయ స్థాయి డాడ్జ్ బాల్ పోటీలకు గాయత్రి విద్యార్థులకు ఎంపిక

**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 02 అక్షరం న్యూస్:** గాయత్రి విద్యనికేతన్ విద్యార్థులకు 8 ఇంక్లైన్ కాలనీ లోని ఎ పి జె అబ్దుల్ కలాం స్టేడియం లో తెలంగాణ డాడ్జ్ బాల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి 2వ జూనియర్ సబ్ జూనియర్ పోటీల్లో సబ్ జూనియర్ విభాగం లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన ఎండి ఇమ్రాన్ 8వ తరగతి జూనియర్ విభాగంలో బండి సాత్విక్ 8వ తరగతి లు అద్భుత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు అంతేకాక పలువురు విద్యార్థులు ప్రశంసా పత్రాలు పొందారని తెలిపారు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను కృషి చేసిన పిఇటి నవీన్ ను అభినందిస్తూ జాతీయ స్థాయిలో కూడా అద్భుతంగా రాణించి పాఠశాల పేరును మన రాష్ట్ర ఖ్యాతిని పెంచాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ ప్రిన్సిపాల్ విజయ్ రజియుద్దీన్ పిఇటి స్రవంతి పాల్గొన్నారు.




# ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా డిసెంబర్ 2 అక్షరం న్యూస్:**

మండలంలోని గంగారం గ్రామపంచాయతీలో గల ఊషన్నపల్లె గ్రామానికి చెందిన ముస్కె మల్లయ్య అనే వ్యక్తి మనోవేదనకు గురై ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల్లోకెళ్తే శనివారం తెల్లవారుజామున సుమారు 4 గంటలకు తన వ్యవసాయ భూమి వద్ద చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం ఉదయం 3:30 గంటల వరకు ఇంట్లోనే ఉన్నాడని నాలుగు గంటలకు చూసేసరికి ఇంట్లో లేడని బయట వెతికిన ఆచూకీ దొరకకపోవడంతో తన వ్యవసాయ భూమి వద్దకు వెళ్లి చూడగా చెట్టుకు ఉరి వేసుకొని చనిపోయిన సంఘటన చూడడం జరిగింది కాగా మృతనికి భార్య స్వరూప, కొడుకు శ్రీకాంత్, కూతుళు కోమల, శ్యామల,ఉన్నారు. సంఘటన స్థలానికి కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై శ్రీనివాస్ వచ్చి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించడం జరిగింది.



## లక్ష్మినరసింహస్వామి జాతరలో గాయత్రి ఎన్.ఎస్.ఎస్ విద్యార్థుల సేవలు



**పెద్దపల్లి రూరల్ డిసెంబర్ 2 అక్షరం న్యూస్:** పెద్దపల్లి జిల్లాలోని స్థానిక గాయత్రి డిగ్రీ & పి.జి.కళాశాలకు చెందిన ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు పెద్దపల్లి మండలం దేవునిపల్లి లక్ష్మి నరసింహ స్వామి జాతరలో సేవలు అందించారు. పోలీసు శాఖ వారికి సహాయకరంగా ఉంటూ భక్తులను అప్రమత్తం చేయడం, క్యూలైన్లు నిర్వహించడం, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, రక్షణ చర్యలతోపాటు పలు రకాల సేవలు అందించారు. నరసింహ స్వామిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులు కూడా విద్యార్థుల సేవలు అభినందించారు, బసంత్ నగర్ ఎస్.ఐ వెంకటేష్ కళాశాల అధినేత అల్లంకి శ్రీనివాస్ ,ప్రిన్సిపాల్ జె.రవిందర్ ,ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.ఏ.సమద్ అధ్యాపకబృందం విద్యార్థుల సేవలు అభినందించారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత...

- అండగా మేమున్నామంటూ భరోసా...



**మహబూబాబాద్/కేసముద్రం/డిసెంబర్ 2/అక్షరం న్యూస్:**-ఊహించని రీతిలో గుండెపోటుతో అకాల మరణం పొందిన చిరకాల స్నేహితుని కుటుంబానికి అండగా మేమున్నామంటూ ముందుకువచ్చి మైత్రి అన్న మాటకు సరైన నిర్వచనాన్ని అందించారు సాటి మిత్రులు.కేసముద్రం మండలం దన్నసరి గ్రామానికి చెందిన మరికంటి సత్యానందం(రిటైర్డ్ కండక్టర్) ఇటీవల కాలంలో గుండెపోటుతో అకాల మరణం చెందారు.విషయం తెలుసుకున్న పదవ తరగతి బ్యాచ్ మిత్రులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి తమవంతుగా మిత్రుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించి రూ..22,500 రుపాయల నగదును సేకరించి శనివారం నాడు కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా స్నేహితులు మాజీ మార్కెట్ చైర్మన్ మర్రి నారాయణరావు మాట్లాడుతూ...ఈ లోకంలో స్నేహానికి మించిన బంధం మరొకటిలేదని అందరితో మమేకమై కలివిడిగా కష్టసుఖాలను పాలుపంచుకునే ఆప్త మిత్రుడు దూరమవ్వడం చాలా బాధాకరమని విచారణ వ్యక్తం చేశారు.భౌతికంగా మా మధ్య లేకపోయినా అతని భావాలు మాపై చూపించిన ఆధారాభిమానాలు ఏనాటికి చెరగని స్మృతులుగా మా మధ్య మెదలాడుతూనే ఉంటాయని జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.మిత్రుడు సత్యానందం కుటుంబానికి ఎల్లవేళలా తమవంతుగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సత్యనందం మిత్రులు ఎస్కే మహ్మద్ అలీ,వోలం ఉపేందర్,లక్కాకుల నర్సయ్య,లెంకలపల్లి చంద్రయ్య,ఇంద్రారెడ్డి,లక్ష్మయ్య,శాస్త్రీ,తాటికొండ సత్యం,రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు...

## ఇందారంలో ఆ ఇద్దరు మావోయిస్టులు అరెస్టు

- ఆయుధాలు స్వాధీనం చేసుకున్నా పోలీసులు..




**మంచిర్యాలబ్యూరో,డిసెంబరు2,(అక్షరం న్యూస్):** మంచిర్యాల జిల్లాలోని జైపూర్ మండలంలో గల ఇందారం గ్రామ సమీపంలోని మాజీ మావోయిస్టు ఇంటిలో తలదాచుకున్నా ఆ ఇద్దరు మావోయిస్టులను పోలీస్ అధికారులు శనివారం ఉదయం ఎట్టకేలకు అదుపులోకి తీసుకున్నారు.ఆ క్రమంలో చూస్తే..గత ఆరునెలల నుంచి మావోయిస్టులు మంచిర్యాల జిల్లాలో సంచరిస్తున్నట్టుగా పోలీసు నిఘా వర్గాలు అనుమానించాయి.దాంతో ఆ రోజు ఇందారం ఓవర్ బ్రిడ్జి సమీపంలోని ఒక మాజీ మావోయిస్టు ఇంటిలో ఆ మావోయిస్టులు ఉన్న విషయాన్ని తెలుసుకున్నా నిఘా వర్గాలు ఆ ఇంటిని చుట్టిముట్టారు.ఆ నేపద్యంలోనే మావోయిస్టుల వద్ద ఆత్మ రక్షణ కోసం ఉంచుకున్నా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.ముఖ్యంగా అదుపులోకి తీసుకున్నా ఆ ఇద్దరు మావోయిస్టులు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని ఆ తరుణంలోనే వైద్య చికిత్స కోసం అక్కడి ప్రాంతానికి వచ్చినట్టు తెలిసింది.

## మండలంలో 144 సెక్షన్ అమలు

- ఎస్సైలు సాయిబాబు, వెంకటేశ్వర్లు

**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 2 (అక్షరం న్యూస్):** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం ఓట్ల లెక్కింపు ఉన్నందున మండలంలో 144 సెక్షన్ అమలు ఉంటుందని, ప్రజలు గుంపులు, గుంపులుగా నలుగురి కంటే ఎక్కువ ఉంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ముల్కనూర్, వంగర పోలీస్ స్టేషన్ ల ఎస్ఐలు సాయిబాబు, వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. మండల వ్యాప్తంగా ధర్నాలు, రాస్తారోకోలు, ఊరేగింపులు, బాణాసంచా కాల్చడం, మైకులు, డీజే లు నిర్వహించడం నేరంగా పరిగణించడంతో పాటు, సదరు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన జెండాలను, కండువాలను ధరించవద్దని, ప్రదర్శించవద్దని సూచించారు.



## ఎన్నికల కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచెల భద్రత

- ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు
- నేడు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు:జిల్లా ఎస్పీ డా.వినిత్ జి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్.02/ అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గ పాల్వంచ మండలంలోని అనుబోస్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ డా.వినీత్.జి ఐపిఎస్ పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మూడంచెల భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఎన్నికల నియమావళి ప్రకారం సభలు, సమావేశాలు, విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదని తెలిపారుప్. నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్ట భద్రత ఉంటుందని ,ఓట్ల లెక్కింపు కేంద్రమైన పాల్వంచ అనుబోస్ కళాశాల పరిసర ప్రాంతాలను డాగ్స్ స్క్వాడ్, బాంబుస్క్వాడ్ తో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. అభ్యర్థులు,ఏజెంట్లు లెక్కింపునకు హాజరు అయ్యే అధికారులు నిషేధిత వస్తువుల అయిన అగ్గిపెట్టెలు,లైటర్,ఇంక్ బాటల్స్,పేలుడుకు కారణమయ్యే ఎలాంటి వస్తువులను లెక్కింపు కేంద్రాల్లోకి తీసుకురాకూడదని తెలిపారు.తనిఖీలు చేసే పోలీసుసిబ్బందికి సహకరించాలని కోరారు.ఎలక్షన్ కమిషన్ ద్వారా జారీ చేయబడిన గుర్తింపు కార్డులు ఉన్న వారిని మాత్రమే లెక్కింపు కేంద్రంలోకి అనుమతి ఉంటుందని అన్నారు.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

## అన్ని వర్గాల ఆశీర్వాదంతో పోచారం శ్రీనివాస్ రెడ్డి భారీ మెజారిటీతో గెలుస్తారు: వాహబ్



**మద్నూర్ /డిసెంబర్ 03(అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** బాన్సువాడ నియోజక వర్గం ఎమ్మెల్యే గా పోచారం శ్రీనివాస్ రెడ్డి మరో సారి భారీ మెజారిటీతో గెలుస్తారని మైనారిటీ ఫంక్షన్ హాల్ చైర్మన్ వాహబ్ తెలిపారు. నేడు (డిసెంబర్ - 3) ఆదివారం రోజున విలువడే ఎన్నికల ఫలితాలలో పోచారం విజయం ఖాయం అని తెలిపారు. బాన్సువాడ నియోజక వర్గాన్ని పోచారం అన్ని రకాలుగా అభివృద్ధి పరుస్తూ అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందేవిధంగా కృషి చేయడం జరిగిందని తెలిపారు. నియోజక వర్గం ప్రజలకు అత్యధిక పోచారం చేసినటువంటి అభివృద్ధి ని ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి మద్దతు పలకడం జరిగిందని తెలిపారు. నియోజక వర్గం లోని మైనారిటీ (ముస్లిం ) లు అధిక సంఖ్యలో ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని పోచారం శ్రీనివాస్ రెడ్డి విజయం లో భాగస్వామ్యం కావడం జరిగిందని తెలిపారు. బాన్సువాడ పట్టణానికి ఒక జిల్లా అభివృద్ధి లాగా ఏర్పార్చి నియోజక వర్గం ప్రజలకు సౌకర్యాలు, సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ ఎన్నికల ఫలితాలలో అత్యధిక మెజారిటీ స్థానాలు బి. ఆర్. ఎస్. పార్టీ అభ్యర్థులు గెలిచి బి. ఆర్. ఎస్. ప్రభుత్వం తో పాటు వరుసగా 3వ సారి ముఖ్యమంత్రి గా కెసిఆర్ బాధ్యతలు స్వీకరించి రాష్ట్ర ప్రజలకు ప్రజలు కోరుకునే పాలన అందించడం జరుగుతుందని తెలిపారు.

## నేడు మండలంలో 144 సెక్షన్ అమలు...

- ఎస్సై కోగిల తిరుపతి...



**మహబూబాబాద్/కేసముద్రం/డిసెంబర్ 2/అక్షరం న్యూస్:** ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఓట్ల కౌంటింగ్ నేపథ్యంలో ఆదివారం నాడు కేసముద్రం మండలంలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని,ప్రజలు గుంపులు గుంపులుగా ఐదుగురు కంటే ఎక్కువ ఉంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ కోగిల తిరుపతి శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపుతో పాటు ఫలితాలు ఉన్నందున ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందన్నారు.ర్యాలీలు,డీజేలు,బాణాసంచా కాల్చడానికి ఎలాంటి అనుమతి లేదని ఎవరైనా చట్టాన్ని అతిక్రమించిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు...

## ఎలాంటి ర్యాలీలు నిర్వహించరాదు.

- ఎస్ఐ జన్ను ఆరోగ్యం.




**కరీంనగర్/సైదాపూర్,డిసెంబర్02 (అక్షరం న్యూస్):** ఆదివారం ఎలాంటి ర్యాలీలు నిర్వహించరాదని ఎస్ఐ జన్ను ఆరోగ్యం తెలిపారు. మండల పరిధిలోని అన్ని రాజకీయ పార్టీ లీడర్లు ప్రజలు 03.12.2023 ఆదివారం తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎలక్షన్ కౌంటింగ్ దృష్ట్యా,ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు144 సెక్షన్ అమలులో ఉన్నందున ఎలక్షన్ కమిషన్ అనుమతి లేకుండా ఎలాంటి ర్యాలీలు,డీజెలు,బాణసంచా కాల్చడం గాని చేయకూడదని,నలుగురి కంటే ఎక్కువ మంది గుమికూడి ఉండరాదని,ఎలాంటి రెచ్చగొట్టే ప్రసంగాలు చేయరాదని,ఫలితాల అనంతరం ఎలక్షన్ కమిషన్ అనుమతి తో మాత్రమే విజయోత్సవం ర్యాలీ నిర్వహించుకోవాలని,నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ జన్ను ఆరోగ్యం తెలిపారు.

# నేడు ఐజా కాలేజీలో ఓట్ల కౌంటింగ్‌కు సర్వం సిద్ధం

- జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ బదావత్ సంతోష్



**మంచిర్యాలబ్యూరో,డిసెంబరు2, (అక్షరం న్యూస్) :**శాసనసభ నియోజకవర్గ సాధారణ ఎన్నికలు-2023లో భాగంగా ఈ నెల 3వ తేదీన మంచిర్యాల జిల్లాలోని హాజీపూర్ మండలంలో గల ముల్కల్లలోని ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన కౌంటింగ్ ప్రక్రియ కొరకు పూర్తిస్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు.ఆ క్రమంలో చూస్తే..కౌంటింగ్ కేంద్రంలో జరుగుతున్న ఏర్పాట్లను శనివారం కౌంటింగ్ పరిశీలకులు మేజర్ సిద్దలింగయ్య ఎస్. హైర్ మత్, బెల్లంపల్లి రిటర్నింగ్ అధికారి, జిల్లా అదనపు పాలనాధికారి(స్థానిక సంస్థలు)బి.రాహుల్,జిల్లా అదనపు పాలనాధికారి (రెవెన్యూ) సబావత్ మోతిలాల్,మంచిర్యాల నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి రాములు,చెన్నూర్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి సిడాం దత్తుతో కలిసి పరిశీలించడంతో పాటు కౌంటింగ్ సూపర్వైజర్లు,సూక్ష్మ పరిశీలకులు,సిబ్బందికి నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.ఆ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ.. సాధారణ ఎన్నికల నేపథ్యంలో నవంబర్ 30వ తేదీన పోలింగ్ జరిగిందని,ఈ నెల 3న జరగనున్న కౌంటింగ్ ప్రక్రియ కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు.స్ట్రాంగ్ రూమ్ వద్ద కేంద్ర బలగాలతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.మంచిర్యాల నియోజకవర్గానికి 21 రౌండ్ల లెక్కింపు ఉంటుందని, ప్రతి టేబుల్ కు ముగ్గురు సిబ్బంది చొప్పున 14 టేబుల్లు ఏర్పాటు చేయడం జరిగిందని,పోస్టల్ బ్యాలెట్ కొరకు అదనంగా 4 టేబుల్లు ఏర్పాటు చేశామని,మంచిర్యాల నియోజకవర్గంలో 64 మంది సిబ్బందిని కౌంటింగ్ కొరకు నియమించడం జరిగిందని తెలిపారు. బెల్లంపల్లి నియోజకవర్గానికి 17 రౌండ్ల లెక్కింపు ఉంటుందని,ప్రతి టేబుల్ కు ముగ్గురు సిబ్బంది చొప్పున14 టేబుల్లు ఏర్పాటు చేయడం జరిగిందని, పోస్టల్ బ్యాలెట్ కొరకు అదనంగా 2 టేబుల్లు ఏర్పాటు చేశామని,100 మంది సిబ్బందిని కౌంటింగ్ కొరకు నియమించడం జరిగిందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గానికి 17 రౌండ్ల లెక్కింపు ఉంటుందని,ప్రతి టేబుల్ కు ముగ్గురు సిబ్బంది చొప్పున14 టేబుల్లు ఏర్పాటు చేయడం జరిగిందని,పోస్టల్ బ్యాలెట్ కొరకు అదనంగా 2 టేబుల్లు ఏర్పాటు చేశామని, 63 మంది సిబ్బందిని కౌంటింగ్ కొరకు నియమించడం జరిగిందని ఆ క్రమంలో కౌంటింగ్ కొరకు సుమారు 300 మంది సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ మొత్తం ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థుల తరపున నియమించబడిన ఏజెంట్ల సమక్షంలో పూర్తి పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఆ కౌంటింగ్ కేంద్రము వద్ద కేంద్ర బలగాలతో బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని, అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాలలో ఈ నెల 3వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 144 సెక్షన్ అమలులో ఉంటుందని,భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు సంబంధిత ఫోటో గుర్తింపు కార్డు ఉన్న వారికి మాత్రమే కౌంటింగ్ కేంద్రం లోనికి అనుమతి ఉంటుందని తెలిపారు.మొబైల్ తో పాటు నిషేధిత వస్తువులు, పరికరాలు కౌంటింగ్ హాల్ లోనికి అనుమతించడం జరగదని తెలిపారు.ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థుల తరపున నియమించబడిన ఏజెంట్లు కౌంటింగ్ సిబ్బందికి సహకరించాలని తెలిపారు.నిబంధనలను ఉల్లంఘించిన వారిపై ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఆ కార్యక్రమంలో నోడల్ అధికారులు,ఎన్నికల విభాగం అధికారులు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# కల్వర్టు నిర్మాణం చేపట్టాలని రైతు ఆందోళన





- మందు డబ్బాతో రోడ్డుపై బైఠాయింపు
- ముస్తఫాపూర్ గ్రామంలో ఘటన

**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 2 (అక్షరం న్యూస్):** రోడ్డు నిర్మాణంలో భాగంగా కల్వర్టు నిర్మించాలని ఓ రైతు మందు డబ్బాతో రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగిన ఘటన మండలంలోని ముస్తఫాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని గట్ల నర్సింగాపూర్ గ్రామం నుండి కొత్తకొండ గ్రామానికి నూతన రహదారి నిర్మాణం గత కొన్ని రోజులుగా జరుగుతుంది. కాగా మండలంలోని ముస్తఫాపూర్ గ్రామానికి చెందిన ఏనుగు సుధాకర్ రెడ్డి తన వ్యవసాయ పొలం వద్ద కల్వర్టు నిర్మాణం చేపట్టాలని గత కొన్ని రోజులుగా కాంట్రాక్టు నిర్వాహకులను చెప్పుకుంటూ వచ్చారు. దీంతో కల్వర్టు నిర్మాణం చేపట్టకపోవడంతో శనివారం పురుగుల మందు డబ్బాతో రోడ్డుపై బైఠాయించి, రోడ్డు పనులను ఆపాలంటూ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఏనుగు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తన వ్యవసాయ పొలం వద్ద గతంలో కల్వర్టు ఉండేదని,రోడ్డు నిర్మాణంలో కల్వర్టు నిర్మాణం చేపట్టకపోతే తన వ్యవసాయ పొలం నీటిలో మునిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డును సుమారు 4 మీటర్ల వరకు ఎత్తు పెంచితే పంట పొలాల్లో నీళ్లు నిలిచే ప్రమాదం ఉందని, కల్వర్టుల నిర్మాణం చేపడితే పంట పొలాలలో ఆగిన నీరు కిందికి వెళ్తాయని తెలిపారు. గత కొన్ని రోజుల నుండి కల్వర్టు నిర్మాణం చేపట్టాలని సంబంధిత కాంట్రాక్ట్ నిర్వాహకులకు చెప్పిన పట్టించుకోవడంలేదని మండిపడ్డాడు. కల్వర్టు నిర్మాణం చేపట్టకుంటే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటానని ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని తన సమస్యను ఆర్ అండ్ బి ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

# ఎన్నికల కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాటు

- కౌంటింగ్ కేంద్రాల వద్ద నేటి ఉదయం 6 గంటల నుండి సోమవారం ఉదయం 6 గంటల వరకు 144 సెక్షన్ అమలు.
- రామగుండం సి పి రెమ రాజేశ్వరి ఐపీఎస్.



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 2/అక్షరం న్యూస్:** రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిది లోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల ప్రజలకు,ఎన్నికల సిబ్బంది,వివిద రాజకీయ పార్టీల అభ్యర్థులు వారి ప్రధాన ఏజంట్లకు, కౌంటింగ్ చేయు సిబ్బంది అందరికీ రామగుండం పోలీస్ కమిషనర్ హేమ రాజేశ్వరి ఐపీఎస్ 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. తేది 3-12-2023 ఆదివారం నాడు తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల ఓట్ల లెక్కింపు పెద్దపల్లి జిల్లాలో రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని జేఎన్టీయూ కాలేజీ, అలాగే మంచిర్యాల జిల్లాలో హైజా ఇంజనీరింగ్ ముల్కల యందు ఉన్నందున ప్రజల%శీ%దరు144 అమల్లో ఉంటుంది సహకరించాలని ఆమె అన్నారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ లలో ముఖ్యంగా కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాలలో నేటి ఆదివారం ఉదయం 6 గంటల నుండి 4వ తేదీ ఉదయం 6 గంటల వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుంది అని రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి ఐపిఎస్.,(డిఐజి) ఉత్తర్వులు జారీ చేసారు.ఈ సమయంలో 5 మంది కంటే ఎక్కువ వ్యక్తులు గుమ్మిగూడడం నిషేదం గలదు కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాలలో 1కిలోమిటర్ రేడియస్ వరకు ప్రజలు గుమిగూడవద్దు. ఎవ్వరూ కూడా టపాసులు కాల్చరాదు.టపాసులు కాల్చడం నిషేధించబడింది.కౌంటింగ్ ప్రాంతం వద్ద "పోలీస్ పికెట్"ఏర్పాటు చేయడం జరిగింది. రిటర్నింగ్ అధికారి జారీ చేసిన ఫోటో గుర్తింపు కార్డు భద్రతా సిబ్బందికి (సెక్యూరిటీ వారికి) చూపిస్తేనే కౌంటింగ్ కేంద్రం లోనికి ప్రవేశం కలదు. మొబైల్ ఫోన్లు,అగ్గిపెట్టెలు,లైటర్ల వంటి నిషేధిత వస్తువులను కౌంటింగ్ హాల్లోకి తీసుకెళ్లడానికి అవకాశం లేదు.గెలుపొందిన అభ్యర్థులు డిసెంబర్ 3న విజయోత్సవ ర్యాలీలు నిషేదం.విజయోత్సవ ర్యాలీలకు నిర్వాహణకు సంబందిత పోలీస్ అధికారుల నుంచి రాత పూర్వకంగా అనుమతి పొందాల్సి ఉంటుంది.ప్రతీ ఒక్కరు పోలీసులకు, రెవెన్యూ సిబ్బందికి,కౌంటింగ్ చేయు సిబ్బంది కి సహకరించగలరు.ఎవరైన ఈ నియమ నిబంధనలు పాటించని యెడల వారిపై ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం చట్ట రిత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలో నేడు జరుగుతున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమం ఉన్నందున ఈ కార్యక్రమానికి హజరయ్యే అధికార / అభ్యర్థులు / ప్రధాన ఏజంట్లు / కౌంటింగ్ ఏజంట్లు / మీడియా ప్రతినిధులు పోలీసు వారు తెలియజేసిన ఈ ఎగువ సూచనల ప్రకారం పాటించాలని రామగుండం కమీషనరేట్ పోలీస్ తరపున విజ్ఞప్తి చేయుచున్నాము అన్నారు.ఈ ఓట్ల లెక్కింపు కార్యక్రమానికి హజరయ్యే అధికారులు /అభ్యర్థులు / ప్రధాన ఏజంట్లు / కౌంటింగ్ ఏజంట్లు కళాశాలల ప్రధాన ద్వారం గుండా కౌంటింగ్ కేంద్రానికి వెళ్లాలి. పైన తెలిపిన సూచనలను ఎవ్వరైన అభ్యర్థులు / ప్రధాన ఏజంట్లు / కౌంటింగ్ ఏజంట్లు దిక్కరించిన / ఇబ్బంది పెట్టిన వారిపై ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం చర్యలు తీసుకోబడును అని హెచ్చరించారు.

# ఆహ్లాదకరమైన పల్లె వాతావరణంలో కేఫ్



**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 2(అక్షరం న్యూస్):** రణగొన శబ్దాలకు దూరంగా అచ్చమైన పల్లె వాతావరణం ఉట్టిపడేలా పలు రకాల సెట్టింగులతో భీమదేవరపల్లి మండలం ములుకనూరు శివారులో నూతన కేఫ్ ఏర్పాటు చేసారు. హనుమకొండ సిద్దిపేట్ హైవే పక్కన భీమదేవరపల్లి క్రాస్ వద్ద మాణిక్యాపూర్ గ్రామానికి చెందిన యువకులు మహేందర్, లక్ష్మీనారాయణ, శివకృష్ణ లు బ్రోవాల కేఫ్ పేరుతో శనివారం ప్రారంభించారు. ఈ కేఫ్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా ములుకనూరు ఎస్ఐ సాయిబాబు హాజరై నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కేఫ్ లో రుచికరమైన టీ, కాఫీ తో పాటు అన్ని రకాల తేనీరు లభిస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు ఊసకోయిల ప్రకాష్, రేణికుంట్ల బిక్షపతి, ఉపసర్పంచ్ పోలు రమేష్, ఎంపీటీసీ గోపి శర్మ, బైరోజు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గెలుపు ధీమాతో కాంగ్రెస్ శ్రేణులు..

- విజయోత్సవాలకు పిలుపునిచ్చిన కాంగ్రెస్..
- హుస్నాబాద్ లో పొన్నం విజయకేతనం..?



**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 2 (అక్షరం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయోత్సవాలకు సిద్ధంగా ఉండాలని, హుస్నాబాద్ నియోజవర్గంలో పొన్నం ప్రభాకర్ విజయకేతనం ఎగురవేస్తున్నారని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పచ్చునూరి కర్ణాకర్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం మండలంలోని ముల్కనూర్ గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ 20 వేల మెజార్టీ తో గెలుపొందనున్నారని జోస్యం చెప్పారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 68 నుండి 76 అసెంబ్లీ సీట్ల తో అధికారంలోకి రాబోతుందని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు, ఉద్యోగస్తులు, నిరుద్యోగులు, యువకులు, మహిళలు మార్పు కోసం కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి ఇందిరమ్మ రాజ్యం రావాలని కోరుకుంటున్నారన్నారు. గత ప్రభుత్వము తొమ్మిది సంవత్సరాలుగా అధికారంలో ఉండి, ప్రజలకు చేసింది ఏమీ లేదని పేర్కొన్నారు .ప్రజలకు విరక్తి చెంది, కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తున్నారని, ప్రజలు కోరుకున్న మార్పు నెరవేరనుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు చాగంటి వెంకటేశ్వర్లు, దండేపల్లి కమలాకర్,జయకృష్ణ, గంగారపు రాజు, ఎలుకపల్లి శ్రీనివాస్,ఆనందం,రామారావు, రాకేష్, సదానందం, పచ్చునూరి సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.